ప్రజా రవాణా పెంపుదలకు సంతకాల సేకరణ

నవతెలంగాణ-ఓయూ

మెట్రో రైలు బోగిలను 3 నుంచి 6కు పెంచాలని, బస్సుల సంఖ్యను రెట్టింపు చేయాలని, ఎంఎంటీఎస్ లోకల్ రైళ్లను రెట్టింపు చేయాలని బుధవారం తార్నాక మెట్టుగూడ మెట్రో రైల్ స్టేషన్స్ వద్ద సీపీఐ(ఎం) సికింద్రాబాద్ నేత యం.అజయ్ బాబు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. పార్టీ జోన్ సెక్రెటరీ అజయ్ బాబు మాట్లా డుతూ గ్రేటర్ హైదరాబాద్ వేగంగా విస్తరిస్తున్న ప్పటికీ అదే స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన ఎకడాలేదన్నారు. పజలు నిత్యం ట్రాఫిక్ రద్దీతో కాలుష్య సమస్యలతో తీవ్రంగా సతమతమవుతున్నారని తెలిపారు.. రోడ్ల వెడల్పు పెంచినప్పటికీ ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. నగరంలో ఎక్కువమంది ప్రయాణించే బస్సులు రైళ్లను పెంచకుండా ఈ సమస్య పరిష్కారం కాదని.. బస్సు లను పెంచకపోగా తగ్గిస్తున్నారని చెప్పారు. సొంత వాహనాలు కొత్తగా ప్రతి ఏటా లక్షల సంఖ్యలో రోడ్లపైకి వస్తున్నాయని.. ఇలాగే కొనసాగితే ట్రాఫిక్



పద్మవ్యూహంలో ఏర్పడుతుందన్నారు.మెట్రో రైలు కూడా కిక్కిరిసి నడుస్తున్నాయని.. దిగడం కూడా కష్టంగా మారిందన్నారు. ఇతర నగరాలలో 6, 8 బోగిలతో నడుస్తుంటే ఇక్కడ మాత్రం ఎందుకు నడపరని ప్రశ్నించారు.ఎల్ అండ్ టీ సంస్థ వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మెట్రో రైలును ఆరు బోగీలకు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ , రాజు ,ఫాతిమా. పాల్గొన్నారు.



బెలూన్ టెక్నాలజీతో భుజం నొప్పికి విముక్తి

- వయసు పై బడిన వారికి వరం లాంటి చికిత్స : డాక్టర్ చంద్రశేఖర్.




నవతెలంగాణ-బేగంపేట్

వయసు పైబడిన వారిలో ఎక్కువ మంది భుజం నొప్పితో బాధపడుతుం టారు. వృద్ధాప్యం కారణంగా భుజం వద్ద కండరాలు దెబ్బతిని నొప్పితో పాటు రోజు వారి కార్యక్రమాలు చేసుకోలేని పరిస్థితుల్లో భుజం మార్పిడి శస్త్రచికిత్స వంటి పెద్ద శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చేది. కానీ అధునాతనంగా వీరికి ఇన్ స్పేస్ బెలూన్ అనే చిన్న ప్రొసీజర్‌తో నొప్పి తగ్గే విధానం కిమ్స్ సన్‌షైన్ హాస్పి టల్‌లో ప్రారంభించారు. ఇండియాలోనే మొట్టమొదటి సారిగా ఈ విధానం బేగంపేటలోని కిమ్స్ సన్షైన్ హాస్పిటల్‌లో షోల్డర్ విభాగం ఆధ్వర్యంలో "ఇన్ స్పేస్" అనే బెలూన్ ప్రక్రియతో రోగికి అరుదైన ప్రొసీజర్ నిర్వహిం చారు. ఈ వినూత్న ప్రక్రియలో దెబ్బతిన్న కండరాల వద్ద ఇన్ స్పేస్ టెక్నాలజీతో బెలూన్ లాంటి ఇంప్లాంట్‌ను ఆర్థోస్కోపీ విధానంలో కేవలం లోకల్ అనస్థీషియా ఇచ్చి ఈ ప్రొసీజర్‌ను నిర్వహించారు. ఈ ప్రొసీజర్ పూర్తయిన అదే రోజు రోగిని డిశ్చార్జి చేయడం జరుగుతుందని.. తిరిగి వారు రెండు 3 వారాల్లో వారి రోజువారి కార్యక్రమాలు చేసుకోవచ్చు అని వైద్యులు తెలిపారు.

విపరీతమైన భుజం నొప్పితో బాధపడుతున్న 77 సంవత్సరాల వ్యక్తికి షోల్డర్ సర్జన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్‌లో ఇన్ స్పేస్ బెలూన్ ప్రొసిజర్‌ను నిర్వహించారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా బెలూన్ టెక్నాలజీని తమ హాస్పిటల్‌లో ఉపయోగిస్తున్నామని ఈ విధానంలో వైద్యానికి వయస్సు అడ్డంకి కాదని 70-80 ఏండ్లు పైబడిన వారు కూడా ఎంతో సురక్షితంగా ఈ ప్రొసీజర్‌ను చేయించుకోవచ్చుని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.







జీపీఎం సేవలు మరువరానివి

- జంపన్న ప్రతాప్

నవతెలంగాణ-కంటోన్మెంట్

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన నేత జీపీఎం స్వామి సేవలు మరువరానివని కాంగ్రెస్ నేత మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ అన్నారు. స్వామి 41 వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం కంటోన్మెంట్ ఒకటో వార్డ్ బోయిన్‌పల్లి చిన్న తోకట సంజీవయ్య నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ప్రతాప్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1972లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దామోదర సంజీవయ్య పేరిట సంజీవయ్య నగర్ ఏర్పడిందని... అప్పట్లో సంజీవయ్య నగర్ బస్తీ ఏర్పడడానికి జీపీఎం స్వామి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన చేసిన కృషి కారణంగానే సంజీవయ్య నగర్ పేదలు నివాసం ఉండగలిగారన్నారు. ఇన్నేండ్ల చరిత్ర కలిగిన సంజీవయ్య నగర్‌లో నివసించే పేద లు రోడ్డు విస్తరణలో భాగంగా తమ నివాసాలను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సమస్యను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జంపన్న ప్రతాప్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో పాటు కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్, డీపీఎం అశోక్, మానవరావు ,హరికృష్ణ ,తీరత్ కుమార్, వరప్రసాద్ ,యాదయ్య ,బిఎల్ వెంకటేష్ ,ఎన్ కుమార్, ధనరాజ్, నగేష్ పాల్గొన్నారు.

400 మీటర్ల తిరంగా జెండా ర్యాలీ

- పాల్గొన్న 1200 మంది
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవరం..

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లిలో బుధవారం కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో తిరంగా జెండా ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొనగా 400 మీటర్స్ జాతీయ పతకంతో 1200 మంది విద్యార్థులు ర్యాలీ తీశారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంతో ర్యాలీలో పాల్గొని ఆనందో త్సవాలతో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు పాదాలు చేశారు. ఓల్డ్ బోయిన్‌పల్లి అస్మత్ పెట్ అంబేద్కర్ చౌరస్తా నుండి ఓల్డ్ బోయిన్‌పల్లి లాస్ట్ బస్ స్టాప్ వరకు ర్యాలీ సాగింది .

మల్లేష్ యాదవ్ (రాజు), మక్తాల ఫౌండేషన్ ఫౌండర్ జలంధర్ గౌడ్... పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మక్కల నర్సింగ్ రావు, కర్రే జంగయ్య, మన్నే ఉదయ్ యాదవ్, సయ్యద్ ఇజాజ్ , డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, హరినాథ్, జీఎస్ లలిత గౌడ్, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, మిరాజ్, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.












మధురనగర్ సీఐగా జి. శ్రీనివాస్ బాధ్యతలు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వెస్ట్ జోన్ పరిధిలోని పంజాగుట్ట డివిజన్, మధురనగర్ పోలీస్ స్టేషన్ కు నూతన ఇన్‌స్పెక్టర్‌గా జి. శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. 2009 బ్యాచ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా చేరి ,హ్యాబిట్స్ ,అఫ్జల్గంజ్, గాంధీ నగర్, కామాటిపుర ,ఉమాయున్ నగర్ , ఐటీ సెల్ లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ ,ఇప్పుడు మధురానగర్ సీఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నవతెలంగాణ విలేకరితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. మధుర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 17 మంది రౌడీషీటర్లు ఉన్నట్టు రికార్డులో తెలిసిందని, వారిని త్వరలో పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేయకుండా హెచ్చరిస్తానన్నారు అదేవిధంగా మధుర నగర్ పీఎస్ పరిధిలో హాస్టల్స్ అనేకం ఉన్నట్టు తెలిసిందని, ప్రతి హాస్టల్‌కూ సిబ్బందితో వెళ్లి పరిశీలిస్తానని, ఎలాంటి తప్పు జరిగినా హాస్టల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తానన్నారు. రహమత్ నగర్ బస్ స్టాప్ లైబ్రరీ పక్కన వైన్స్ దుకాణం నడుస్తున్నదని, దానిని కూడా పరిశీలించి ఉదయం ,సాయంత్రం పోలీసులను అక్కడ ఏర్పాటు చేస్తానని.. వాహనదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు.



మాతృభూమి కోసం తన ధన, మాన, ప్రాణాలను త్యాగం చేసిన భరతమాత ముద్దుబిడ్డలకు వందనం.. అభివందనం.


ఏ దేశమేగినా.. ఎందుకాలిడినా.. ఏ పీఠమెక్కినా.. ఎవ్వరేమనినా..పొగడరా నీ తల్లి భూమి భారతిని.. నిలుపరా నీ జాతి నిండు గౌరవము..



















మూసీ పక్కనున్న బస్తీలను తొలగించబోమని ప్రభుత్వం ప్రకటించాలి

- సీపీఐ(ఎం) గోషామహల్ జోన్ నేత పి.నాగేశ్వర్



నవతెలంగాణ-ధూల్‌పేట్

మూసీ పక్కనున్న బస్తీలను తొలగించబోమని ప్రభుత్వం ప్రకటించాలని సీపీఐ(ఎం) గోషామహల్ జోన్ నేత పి.నాగేశ్వర్ అన్నారు. స్థానిక బస్తీ వాసులతో కలిసి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కరపత్రం విడుదల జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల నివాస హక్కుల రక్షణకు పోరాడటం ద్వారానే ఇండ్లు నిలబెట్టుకోవడం సాధ్యమన్నారు. మూసీకి 50 మీటర్ల వరకు, మూసీ పక్కనున్న బస్తీవాసుల ఇండ్లు తొలగించే కుట్ర లో భాగంగానే ఇటీవ వివిధ శాఖల అధికారులు ఎస్.ఈ.ఎస్.సర్వే చేసారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పేద ప్రజలు అప్రమత్తమై సీపీఐ(ఎం) అధ్వర్యంలో ఈ నెల 17 జీహెచ్ఎంసీ కమిషనర్ ఆఫీస్ వద్ద నిర్వహించే ధర్నాకు బాధిత ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ ధర్నాకు ముఖ్య నాయకులుగా సీపీఐ(ఎం) హైదరబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.డి.అబ్బాస్, కార్వాన్, బహదూర్‌పుర, మలక్‌పేట్, చార్మినార్, గోషామహల్ నియోజవర్గాల నుండి బాధిత ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కానున్నారని చెప్పారు.

నవతెలంగాణ
వార్షికోత్సవం
ప్రత్యేక అనుబంధం
హైదరాబాద్ | గురువారం
15 ఆగస్టు - 2024

జీవో నెం 510తో నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

వైద్య ఆరోగ్య శాఖ లో నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బంది 17514 మంది ప్రజల ఆరోగ్యం కోసం నిత్యం సేవలు అందిస్తున్న వారిని 2018లో వచ్చిన జీఓ నెం510తో ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న 4వేల మంది ఉద్యోగులకు న్యాయం చేయాలని ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ యూనియన్ ఏఐటీయూసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు . ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఎన్‌హెచ్‌ఎం ఉదోగుల సమస్య పరిష్కారం కోసం ఏఐటీయూసీ యూనియన్ నాయకులుతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అధికారులను కోరారు.



వర్షాకాలంలో వ్యాధులు విజృంభించే ప్రమాదం

- అత్యంత జాగ్రత్తగా ఉండాలి
- అపోలో డాక్టర్ కృష్ణ స్వరూప్ రెడ్డి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్



వర్షాకాలంలో వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందని, అత్యంత జాగ్రత్తగా ఉండాలని అపోలో క్రెడిల్ అండ్ చిల్డ్రన్స్ ఆస్పత్రి (జూబ్లీహిల్స్) సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్స్, నియోనాటాలజీ డాక్టర్ కే.కృష్ణ స్వరూప్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జూన్ నుంచి సెప్టెంబరు వరకు వర్షాలు పడతాయని.. ఈ వర్షాలు వేడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని పేర్కొ న్నారు. అయినా ఈ కాలంలో అనారోగ్య సమస్యలు, ఇన్‌ఫెక్షన్లకు ఆస్కారం ఉందన్నారు. తేమ, నీరు, బ్యాక్టీరి యా, ఇతర వ్యాధికారక క్రిములతో ప్రమాదం కలదన్నారు. సరైన సంరక్షణ చర్యలు అవసర మన్నారు. కాని పక్షంలో తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీయవచ్చున్నారు. అనారోగ్యంతో పాటు మరణాలు కూడా పెరుగుతాయ న్నారు. ఈ మేరకు దోమల ద్వారా సంక్రమించే వ్యాధులు.. వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

"దోమల ద్వారా సంక్రమించే వ్యాధులు..

డెంగ్యూ (బ్రేక్ బోన్ ఫీవర్) :

డెంగ్యూ వైరస్ (ఫ్లావి వైరస్ కుటుంబం) ఆడ ఏడిస్ ఈజిప్టి దోమ పగటిపూట కుట్టడం ద్వారా వ్యాపిస్తుంది.

వ్యక్తిగత పరిశుభ్రత:

క్రమం తప్పకుండా స్నానం చేయాలి. గోళ్లను కత్తిరించుకోవాలి. వ్యక్తిగతంగా పరిశుభ్రతంగా ఉండాలి.

ఉపరితలాలను శుభ్రపరచండి:

ఇంట్లోనూ కార్యాలయాలలోనూ ఉపరితలాలను శుభ్రంగా ఉంచుకోవాలి. క్రిమి సంహారక మందులు చల్లాలి.

నిలువ నీటిని తొలగించండి:

కంటైనర్లు, కుండలు, ఏవైనా ఇతర వస్తువులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. వాటిని ఖాళీ చేస్తూ ఉండాలి.

రోగ నిరోధకత:

వర్షాకాలం ముందు ప్రతి సంవత్సరం ఇన్ఫ్లుఎంజా (ఫ్లూ) కోసం టీకాలు వేయించుకోవాలి. గతంలో టైఫాయిడ్, హెపటైటిస్ ఏ, వేసుకోకపోతే వేసుకోవాలి. ముందస్తుగా వైద్యులను సంప్రదించండి లక్షణాలను గుర్తించండి: రుతు పవన సంబంధిత వ్యాధుల సాధారణ లక్షణాల గురించి తెలుసుకోవాలి. ముందుగా వైద్య సలహాలు తీసుకోండి. సకాలంలో రోగనిర్ధారణ.. సకాలంలో కచ్చితమైన రోగ నిర్ధారణ పొందండి. సూచించిన విధంగా చికిత్స తీసుకోవాలి. రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు ఏవైనా సమస్యలను ముందుగానే గుర్తించడానికి వర్షాకాలంలో రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలి.

కమ్యూనిటీ చర్యలు కమ్యూనిటీ పరిశుభ్రత:

బహిరంగ ప్రదేశాల్లో చెత్త, నీరు నిలువ ఉండకుండా చూసేందుకు కమ్యూనిటీ క్లీన్-అప్ డ్రైవ్‌లో పాల్గొనండి. కమ్యూనిటీలో రుతుపవన వ్యాధులు, నివారణ చర్యలపై అవగాహన కల్పించండి. ఈ జాగ్రత్తలు తీసు కోవడం ద్వారా అప్రమత్తంగా ఉండటం ద్వారా సాధారణ వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. వర్షాకాలాన్ని ఆస్వాదించవచ్చు." అని వివరించారు.







'బ్యాంక్ ఆఫ్ బరోడా మొదటి డిజిటల్ బ్యాంక్ ప్రారంభం'

- బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ వినాయక్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) మొదటి డిజిటల్ బ్యాంకును చందానగర్ లో ప్రారంభించినట్టు బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ వినాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా కస్టమర్లు భౌతిక, డిజిటల్ సేవలను ఎల్లవేళలా పొందేందుకు సౌలభ్యంగా ఉంటుందన్నారు.కస్టమర్ల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన డిజిటల్ బ్రాంచీ ద్వారా పూర్తి స్వేచ్ఛ వాతావరణంలో ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలు పొందవచ్చున్నారు.బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని, గత జూలై 20న ముంబైలోని హార్నిమాన్ సర్కిల్‌లో మొదటి డిజిటల్ శాఖను ప్రారంభించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద 7 డిజిటల్ శాఖలను ప్రారంభించాలని బ్యాంకు లక్ష్యంగా పెట్టుకుందన్నారు. డిజిటల్ బ్యాంకులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సమర్థవంతమైన సేవలను అందిస్తాయన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా 63.97 శాతం స్టాక్ ఓవర్ తో 17 దేశాలలో 7 వేల సెంటర్లతో 165 మిలియన్ల కస్టమర్లతో విరాజిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్, జోనల్ హెడ్ రితీష్ కుమార్, సీనియర్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్స్, జోన్ రీజినల్ సిబ్బంది, బ్యాంకు కస్టమర్లు పాల్గొన్నారు.






స్వాతంత్ర్య ఫల వృక్షాలను
1857 నుండి దేశ భక్తులు
నాటుతూ వచ్చారు
నారుగా వారి ఆయుస్సును
నీరుగా పోసి ఎదిగి ఈ వృక్షం
నవభారత భారత జాతికి
దేశ భక్తి నరనరాన ప్రవహించాలని
ఆశించారు

ఒక్కొక్కరు ఒక్కొరీతిదేశ
స్వాతంత్ర్యానికి అడుగు జాడలు వేసి
గమ్యం దేశ దాస్య శృంఖలాలు తెంచే
బాహు బలులు నాటి యువత
ఆఫలాలు తింటూ నేటి యువత
డెబ్బై యేడేళ్లయింది అని ఆపండ్ల
రసాలను మద్యంగా త్రాగుతున్నారు
సమాజమాదేశ భక్తులెవరుమే
మొరుగమని భ్రమలోకి జారుకున్నారు
పాలకులకు జాతీయ గీత
మాలపించరాదు

పాఠశాలలు పంద్రాగష్టుని జెండా ఎగరేసి
మిఠాయిలు పంచి నాటి స్వతంత్ర ధీర
శూర పౌరుష వంతుల వల్లనే మనం
స్వేచ్ఛను భవిస్తున్నామని
ప్రసంగాల ద్వారా తెలపడం
తక్కువైయింది


ఇప్పుడు మళ్ళీ ఉద్యమించాలి భరతజాతి
శక్తి వంచనను కూల్చిదేశ
శక్తిపటిష్టం కోసం
ఈ దినం ప్రతిజ్ఞ చేద్దాం లెండి
పిడికిలి బిగించి జై హిందంటూ
ఈ విధంగా జాతీయ గీతం పాడదాం
వందే మాతరం
జై హింద్ జై భారత్

-మీటీవీ స్వామి





నవతెలంగాణ
వార్షికోత్సవం
ప్రత్యేక అనుబంధం
హైదరాబాద్ | గురువారం
15 ఆగస్టు - 2024
ADVT FEATURE



సాయి కిడ్స్ స్కూల్‌లో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం



నవతెలంగాణ-అల్వాల్


దేశ ప్రధాని మోడీ పిలుపు మేరకు మచ్చబొల్లారం 133 డివిజన్‌లోని సాయి కిడ్స్ పాఠశాలలో బుధవారం 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్భంగా రాష్ట్ర ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని విద్యార్థులకు 350 జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి భారతీయుడి గుండెల్లో జెండా గర్వంగా ఎగరాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు దేశం కోసం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. నాటి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగల ఫలితమే నేడు మనం స్వేచ్ఛా వాయువు పీలుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మల్లేష్, ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, మల్లికార్జున్ గౌడ్, అజయ్ రెడ్డి, మల్లికార్జున్ యాదవ్, అనిల్ రాజ్, ప్రకాష్ చౌదరి, సుజాత, ప్రసన్న, గొల్ల ఆనంద్, అజిత్ సాయి, ప్రదీప్, రమేష్, జస్వంత్ యాదవ్ తదితరులున్నారు.































ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ





నవతెలంగాణ-కూకట్‌పల్లి

తిరంగా ర్యాలీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులకు అందరికీ ముందుగా 78వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్‌లో భాగంగా, ప్రారంభమైన హర్ ఘర్ తిరంగ కార్యక్రమం విస్తృత ఉద్యమం గా పరిణామం చెందిందని, విక్షిత్ భారత్ ఏ2047 కోసం, భారత్ చేస్తున్న ప్రయాణంలో మును పెన్నడూ లేనంతగా నేడు మనం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో, 'హర్ ఘర్ తిరంగా' ప్రచారం ప్రజా ఉద్యమంగా మార్చబడింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున అందరూ ప్రతి ఇంటిపైన 'తిరంగ' వెయ్యాలని కోరారు. విద్యార్థులతో కలిసి భారత్ మాతాకీ జై అని నినాదాలు చేశారు. ర్యాలీలో పాల్గొన్నటువంటి విద్యార్థులకు అరటి పండ్లు, బిస్కెట్లు స్వయంగా రాజేశ్వరరావు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెనడీ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు, మైత్రి నగర్ కాలనీ వాసులు, స్థానిక బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







7
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | ఆగస్టు 15, 2024 | www.navatelangana.com

'ఇస్రో ఏర్పాటులో డా.విక్రమ్ సారాభాయ్ కీలక పాత్ర'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఇస్రో ఏర్పాటులో భారతీయ అంతరిక్ష పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ కీలక పాత్ర పోషించారని రూక్ట్ బాసర్ యూనివర్సిటీ మాజీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎ.అశోక్ గుర్తు చేశారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం పురస్కరించుకుని నగరంలో బుధవారం కేరళ, త్రివేండ్రంకు చెందిన ఇస్రో శాస్త్రవేత్తలకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఐఎస్ఆర్ఓ శాస్త్రవేత్తలు డాక్టర్ బి.ప్రదీప్ కుమార్, డాక్టర్ పి.శ్రీలతతో పాటు ఓయూ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ప్రొఫెసర్ సి.చంద్రశేఖర్, ప్రొఫెసర్ పి.నవీన్ కుమార్ లకు 'డాక్టర్ విక్రమ్ సారాభాయ్ మెమోరియల్-2024' అవార్డును తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ప్రముఖ తెలంగాణ హైకోర్టు న్యాయవాది గద్దిగూటి ఎట్టయ్య అందజేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికతో శాస్త్రవేత్తలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డి.రామకృష్ణ, కాలేజ్ ఆఫ్ కమ్యూనికేషన్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'54 సంఘాలతో ఉద్యోగ జేఏసీ ఏర్పాటుపై ఏఐటీయూసీ హర్షం'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రభుత్వాలు, పాలకులు మారినా ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో అన్ని సంఘాలతో ఉద్యోగ జేఏసీ ఏర్పాటు చేసి ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు 15 మందితో స్టీరింగ్ కమిటీ వేసి భవిష్యత్తులో పోరాటాలు, ఆందోళనలు ప్రభుత్వంతో సామరస్య చర్చల కోసం 54 సంఘాలతో ఉద్యోగ జేఏసీ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ పరిణామమని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధుల వేతనాలు, అలవెన్సులు తీసుకుంటూ లక్షలాది రూపాయలు పొందుతున్నారని, కానీ ఉద్యోగులు, పాలకులు, ప్రభుత్వాలు మారినా ఉద్యోగులు తమ సర్వీసు కాలం పని చేస్తూ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, బాధలు కలుగకుండా ప్రభుత్వాలు ఇచ్చే జీ.ఓలు, ఉత్తర్వులను అమలు చేస్తూ ప్రభుత్వాలకు మంచి పేరు తెస్తున్న ఉద్యోగులకు మాత్రం ఆశించిన మేరకు వేతనాలు పెరగక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కోఠి ఈఎన్‌టీ ప్రభుత్వాస్పత్రిలో

ఓపీ రోగుల ఇబ్బందులు..





నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కోఠిలోని ఈఎన్‌టీ ఆస్పత్రిలో ఉదయం 11.30 గంటలకు ఇతర జిల్లాల నుండి వచ్చిన రోగులకు ఓపీ మూసివేయడంతో ఓపీ గేటుకు తాళం వేసి ఉండటంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. సిద్దిపేట, మేడ్చల్, నల్లగొండ జిల్లాల నుండి వచ్చిన రోగులకు జూడాల సమ్మె ఎఫెక్ట్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి ఆస్పత్రికి విచ్చేస్తున్న రోగులను దృష్టిలో ఉంచుకొని ఓపీ సేవల సమయం పెంచాలని కోరుతున్నారు..

ఓపీ సమయాన్ని పెంచాలి

రాజు చారి,ఘట్ కేసర్

తెలంగాణ నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సుదూర ప్రాంతాల నుండి రోగులు వస్తున్న తరుణంలో కోఠి ఈఎన్‌టీ దవాఖానాలో ఓపీ వైద్య సేవల సమయాన్ని పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కనీసం 3. నుండి నాలుగు గంటలకు పైగా ప్రయాణించి వచ్చే వారు సమయం అయిపోయిందంటూ ఓపి మూసివేయడంతో తీవ్ర నిరాశతో వెనుదిరుగుతున్నారు.

చెవి నొప్పితో ఇక్కడికి వచ్చా..



లాడి లింగమ్మ, శాలిగౌరారం మండలం, నల్లగొండ జిల్లా

చెవి నొప్పి అధికంగా ఉండటంతో వైద్య సేవల కోసం నల్లగొండ జిల్లా నుండి కోఠి ఈఎన్‌టీకి వస్తే 11.15 గంటలకే ఓపీ గేటు మూసి వేయడంతో ఓరి చెవుడా ఇదేమి కష్టం వచ్చిందని బాధపడింది. తీవ్ర అవస్థలు పడుతూ నగరానికి చేరుకుంది తీరా ఇక్కడ చూస్తే ఓపీ మూసి వేశాం. లేపు ఉదయం ఓపీ ఉంటుందని అనడంతో నిరాశతో వెనుదిరిగింది.

నాలుగు గంటలు ప్రయాణించి వచ్చా..

నరసింహా రెడ్డి, సిద్దిపేట

చెవిపోటుతో బాధపడుతుండటంతో కోఠిలోని ఈఎన్‌టీ దవాఖానాలో వైద్య సేవలు పొందేందుకు గాను సిద్దిపేట నుండి నాలుగు గంటలు ప్రయాణించి ఇక్కడికి వచ్చాను. తీరా చూస్తే 11.30 గంటలకే ఓపీ గేటుకు తాళం వేసి ఉంది. అంత దూరం నుండి వచ్చాను తిరిగి వెళ్ళాలన్నా ప్రయాణపు ఖర్చులు వృధా చెవి నొప్పి తగ్గకపోగా ఆర్థిక భారం పడిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్టీకి దూర ప్రాంతాల నుండి వస్తున్న తరుణంలో ఓపీ సమయాన్ని పెంచితే బాగుంటుంది.

ఉద్యోగులు నిర్దేశించిన నిర్ణీత కాల వ్యవధిలో హాజరుకావాలి

- జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆకస్మిక తనిఖీ చేసిన మేయర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉద్యోగులు ఉదయం 10:30 గంటల వరకు విధులలో ఉండాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి స్పష్టం చేశారు. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో గల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మేయర్ ఉద్యోగుల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ స్వయంగా పలు విభాగాల్లోకి వెళ్లి ఉద్యోగులు విధులకు హాజరైనది, లేనిది పరిశీలించారు. ఏ సమయానికి వచ్చారంటూ పలు సెక్షన్లలో పనిచేస్తున్న వారిని ఒక్కొక్కరిని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులు తప్పనిసరిగా ఆఫీస్ పని వేళలు పాటించాలన్నారు. క్రమశిక్షణ రాహిత్యాన్ని సహించబోమన్నారు. ప్రతి రోజు అన్ని విభాగాల హాజరు రిజిష్టర్‌ను పరిశీలిస్తున్నామన్నారు. ప్రతి విభాగం నుండి ఉదయం 10:45 గంటలలోపు ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌లను మేయర్ చాంబర్‌కు తప్పనిసరిగా పంపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్‌లోని కంట్రోల్ రూం, సీ.పీ.ఆర్వో కార్యాలయం, సిటిజన్ సర్వీస్ సెంటర్, ట్రెజరీ విభాగాలను మేయర్ తనిఖీ చేశారు. ఆయా విభాగాలలో పూర్తి స్థాయిలో ఉద్యోగులు నిర్దేశించిన నిర్ణీత సమయంలోగా హాజరై విధులలో ఉండడంతో మేయర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. మేయర్ వెంట ఓ.ఎస్.డి విజయ్ కృష్ణ , సీపీఆర్వో ముర్తుజా అలీ, ఓ.ఎస్.డి అనురాధ తదితరులున్నారు.

కాంగ్రెస్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- జాతీయ కాంగ్రెస్ నిర్ణయంతోనైనా రాష్ట్రంలో కులగణన ప్రారంభించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



నవతెలంగాణ-ముషీరాబాద్

దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో సమగ్ర కులగణన చేపట్టాలని ప్రధాన డిమాండ్‌తో దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల్లో కాంగ్రెస్ తరపున పర్యటించి కులగణన సాధనకై దేశవ్యాప్తంగా జాతీయ స్థాయిలో ఉద్యమిస్తామని నిన్న ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ పీసీసీ, ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయం తీసుకోదాన్ని తాము సంపూర్ణంగా స్వాగతిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బాలరాజు గౌడ్‌తో కలిసి జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు కాంగ్రెస్ ముఖ్యమంత్రులతో జరిగిన అత్యున్నత సమావేశంలో దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన కోసం అన్ని రాష్ట్రాల్లో పర్యటించి దేశవ్యాప్తంగా కులగణన ఉద్యమాన్ని ఉధృతం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడం చాలా హర్షనీయమని బీసీలు చేస్తున్న పోరాటాలకు మద్దతుగా కులగణన కోసం కాంగ్రెస్ కూడా ముందుకు రావడం చాలా హర్షించదగ్గ పరిణామన్నారు. బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్ మాట్లాడుతూ కులగణనపై రాహుల్ గాంధీ మొదటి నుంచి సానుకూలంగా ఉన్నారని కులగణన ఏజెండా తోటే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తానని పేర్కొనడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల తోనైన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కదిలి వచ్చి వెంటనే కులగనణ ప్రారంభించి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మా ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీల అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో అయిలి వెంకన్న గౌడ్, ఏలికట్టే విజయ్ కుమార్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్, బాల గాని వెంకటేష్ ఇంద్రమ్ రచక తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ అభివృద్ధికి ఐక్యతతో పని చేయాలి

- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి ఐక్యతతో కలిసి పనిచేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్ పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎంపీ డాక్టర్ లక్ష్మణులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని సమిష్టిగా అభివృద్ధి చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయిస్తుందని ప్రత్యేక చొరవతో డివిజన్ అభివృద్ధిలో పాల్గొంటామన్నారు. నియోజకవర్గంలో మంచినీటి డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తామని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఇప్పటికే పలు అభివృద్ధి పనులను ప్రారంభించామని త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి ఆకుల అరుణ్ కుమార్, మీడియా ఇన్‌చార్జీ మచ్చుకుర్తి ప్రభాకర్, అధికారులు ఈఈ శ్రీనివాస్, జీహెచ్ఎంసీ డీఎంసీ కాదిర్, డిఈ గీత, మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా నిరసన



నవతెలంగాణ-ముషీరాబాద్

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెంటనే రద్దు చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్ళ పల్లీ రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ మాల అడ్వకేట్‌ల ఆధ్వర్యంలో మంబా అశోక్ కుమార్ అధ్యక్షతన బుధవారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద న్యాయ వాదుల రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షలో మాల సంఘా జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్ళ పల్లీ రవి, హాజరై మాట్లాడుతూ.. వర్గీకరణకు వ్యతిరేకంగా ఏ,బీ,సీ,డీ వర్గీకరించవద్దని సుప్రీం కోర్టులో పిటిషన్ వేశామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మొదట వర్గీకరణ బిల్లు ప్రవేశపెడతా అని చెప్పడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆగస్టు 21 నాడు భారత్ బంద్‌కు మద్దతుగా పాల్గొంటామన్నారు. ఎస్సీల పెరిగిన జనాభా ప్రకారం రిజర్వేషన్లు 30 శాతం పెంచాలన్నారు. ప్రయివేట్ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాలలో కుల గణన చేసిన తర్వాతనే వర్గీకరించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 75 సంవత్సరాలుగా మమ్మల్ని మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. సుప్రీంకోర్టు వెంటనే తీర్పును వెనక్కి తీసుకోపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలు అడ్వకేట్లు పాండు చంద్రశేఖర్, అశోక్ కుమార్ , మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మంచాల వెంకటస్వామి, బాలకిషన్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మాలలు ఐక్యవేదిక, తదితర నాయకులు పాల్గొన్నారు.

మనోహర్ ఠాక్రే.. అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) దిగ్భ్రాంతి

- శ్రద్ధాంజలి ఘటించిన సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-ధూల్‌పేట్

సామాన్య ప్రజలు ఆపదలో ఉన్నపుడు వారికి అండగా ఉండి శక్తిమేరకు సహకరించే మనోహర్ ఠాక్రే అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు పి.నాగేశ్వర్, జియగూడ సీపీఐ(ఎం) నాయకులు అత్తాపూర్ రాజేష్‌లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఠాక్రే గుండెపోటుతో మరణించిన విషయం తెలుకున్న సీపీఐ(ఎం) జియగూడా కమిటీ నాయకులు డి. సాంబ య్య, పి.కురుమూర్తి, జి.రాములు, శ్రీను తదితరులు కలిసి వారి ఇంటికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా జియగూడ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఆయన మరణం పేద ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు.

దోమలగూడ మున్సిపల్ క్వార్టర్స్ కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-ముషీరాబాద్

మున్సిపల్ క్వార్టర్స్ కార్యవర్గం ఎన్నికలు మున్సిపల్ క్వార్టర్స్‌డ లాల్ బహదూర్ శాస్త్రి కమ్యూనిటీహాల్‌లో బస్తీ కమిటీ చైర్మెన్ పి.శాంతికుమార్ పర్యవేక్షణలో బస్తీ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా పానుగంటి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా జె. నరేష్‌కుమార్, యూత్ అధ్యక్షుడిగా జె. శ్రీధర్రావు, ప్రధాన కార్యదర్శిగా జి. మనోజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. మున్సిపల్ క్వార్టర్స్ సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు.

పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు..

- నాంపల్లి ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి ఇన్‌చార్జీ సూపరింటెండెంట్ డాక్టర్ గిరిధర్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఇన్‌చార్జీ సూపరింటెండెంట్ డాక్టర్ గిరిధర్ తెలిపారు. బుధవారం ఆస్పత్రిలో ఆయన చాంబర్‌లో మాట్లాడుతూ.. పేద రోగులకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆస్పత్రిలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, క్యాజువాల్టీ, అత్యవసర వైద్య విభాగం, చిన్న పిల్లల విభాగం, అవుట్ పేషెంట్ విభాగము, ప్రసూతి విభాగం, ఎముకల విభాగం, కంటి విభాగం, అత్యవసర వార్డు,దంత వైద్య విభాగం, ప్రసూతి వార్డు ఈ.ఎన్.టీ విభాగం, ఉన్నాయని తెలిపారు. రోగులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తున్నమన్నారు. ఆస్పత్రిలో మొత్తము పడకల సంఖ్య 100 ఉన్నట్లు తెలిపారు. వ్యాధి నిర్ధారణ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. డిజిటల్ ఎక్స్-రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్.ల్యాబోరేటరి పరీక్షలు రోగులకు అందుబాటులో ఉన్నాయన్నారు. రోగులకు కార్పొరేట్ ధీటుగా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఆర్ఎంఓ డాక్టర్ నజియా తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని

సాఫ్ట్ వేర్ కోర్సుల్లో ఆన్ లైన్ శిక్షణ

- నేషనల్ స్కిల్ అకాడమీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సాయి శ్రీమాన్ రెడ్డి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని కంప్యూటర్ సాఫ్ట్ వేర్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ కోసం 80 శాతం ఫీజు రాయితీతో పాటు ఒక కోర్సు జాయిన్ అయినా అభ్యర్థులకు మూడు కోర్సులు నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ దరఖాస్తులు కోరబడుతున్నాయని నేషనల్ సిల్క్ అకాడమీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సాయి శ్రీమన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రోగ్రామ్ ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ కోర్సులు చదువుతున్న, పూర్తి చేసిన విద్యార్థులకు సరికొత్త కంప్యూటర్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీతో వారి నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుందన్నారు. మెరుగైన ఉద్యోగాల కోసం దేశ విదేశాలలో కంప్యూటర్ సాఫ్ట్ వేర్ రంగంలో రాణించేందుకు ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకోవాల్సిన 100కి పైగా అంతర్జాతీయ సాఫ్ట్ వేర్ కోర్సుల నుండి ఏ కోర్సు అయినా ఎంపిక చేసుకోవచ్చునని, డిప్లొమా ఇన్ సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, పీజీ డిప్లొమా సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, మాస్టర్ ప్రోగ్రాం సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ తో పాటు 100కి పైగా లేటెస్ట్ సాఫ్ట్ వేర్ సర్టిఫికేషన్ కోర్సులు వీటిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పైథాన్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్, బిజినెస్ అనలిటిక్స్, దేవోప్స్ ఇంజనీరింగ్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్ చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్ ఫోర్స్, జావా, ఒరాకిల్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇంజనీరింగ్, సొల్యూషన్ ఆర్కిటెక్ట్, పవర్-బిఐ, గేమ్ డెవలపింగ్, డిజిటల్ మార్కెటింగ్ వంటి తదితర వందకు పైగా అంతర్జాతీయ సాఫ్ట్ వేర్ కోర్సులు ఉన్నాయని, ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించబడుతుందని, తద్వారా పరీక్షలను నిర్వహిస్తారని, ఇందులో విజయవంతమైన అభ్యర్థులు భారత ప్రభుత్వం ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందజేస్తారన్నారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి ఆరు నెలలు వరకు ఉంటుందని, వివిధ సాఫ్ట్ వేర్ సబ్జెక్ట్ లో ఇన్ డెప్త్ నాలెడ్జ్ పొందేందుకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తుందన్నారు. ఈ ప్రోగ్రాం ప్రత్యేకత వెనకబడిన వర్గాల వారికి ఫీజులో రాయితీ లభిస్తుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, ఓబీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన యువతి, యువకులు, వికలాంగులు, మహిళా అభ్యర్థులు, మాజీ సైనికులు, వారి పిల్లలకు స్వర్ణ భారత్ జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ద్వారా 80 శాతం ఫీజు తగ్గింపునకు అర్హులన్నారు.ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ కోర్సులు చదువుతున్న, పూర్తి చేసిన ఆసక్తి గల అభ్యర్థులు www.national-skillacademy.in వెబ్ సైట్, ఆన్ లైన్‌లో అప్లై చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9505800050, 9505800047 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని ఆయన కోరారు.

సుల్తాన్ బజార్ ప్రసూతి ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా డాక్టర్ సుజాత



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

కోఠిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఇన్‌చార్జీ సూపరిం టెండెంట్ డాక్టర్ సుజాత బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి బదిలీ కావడంతో ఇన్‌చార్జీ సూపరింటెండెంట్ గా డాక్టర్ సుజాత బాధ్యతలు చేపట్టారు. బుధవారం వారు మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.

డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

డ్రగ్స్ గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె ఎస్ ప్రదీప్ అన్నారు. ఈ మేరకు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో డ్రగ్స్ నిర్మూలన కు కఠిన చర్యలు తీసుకోవాలని అవగాహన సదస్సు పోస్టల్ ఆవిష్కరణ గావించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ ప్రదీప్ ముషీరాబాద్ పీఎస్ పరిధిలోని నిర్మానుష్య ప్రాంతాలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయని, కొన్ని వీధులలో గంజాయి, డ్రగ్స్‌ను విచ్చలవిడిగా యువత డ్రగ్స్ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ ఏరియాలో ప్రత్యేక దృష్టి సారించి, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేయాలని కోరారు. డ్రగ్స్ సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీఐ రాంబాబు మాట్లాడుతూ నగరంలో గంజాయి తీసుకుంటున్న యువత సంఖ్య పెరిగిందని, వీటి నిర్మూలనకు ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. గంజాయి సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. ఇప్పటికే చాలా మందిని అరెస్టు చేశామని చెప్పారు. అందరం కలిసి డ్రగ్స్, గంజాయి తదితర మత్తుపానియాలని నిర్మూలన చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ గ్రేట్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రవికుమార్, బి.ఎస్ కృష్ణ, ముషీరాబాద్ అధ్యక్షులు కిరణ్, నాయకులు రాజు, దేవరాజ్, మనోహర్, రాము తదితరులు పాల్గొన్నారు.

'విష జ్వరాలను ఎదుర్కోవడానికి హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి'

ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రానికి విష జ్వరాలు పట్టుకున్నాయని, నన్ను కాపాడు నాన్న అని తండ్రితో మొర పెట్టుకున్నా బ్రతికించుకోలేని 16 సంవత్సరాల పూజ మృతికి కారకులెవ్వరు అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాపితంగా విష జ్వరాలు విజృంభిస్తున్నాయని, వర్షా కాలంలో ఇది మామూలు అయినా ప్రభుత్వ యంత్రాంగం సరైన పద్ధతిలో స్పందించడం లేదని విమర్శించారు. డెంగ్యూ మరణాలు పెరిగాయని, ప్రభుత్వం మాన్ సూన్ యాక్షన్ ప్లాన్ మీద శ్రద్ధ చూపకపోవడంతో డెంగ్యూ, చికెన్ గున్యా తదితర విష జ్వరాలు వస్తున్నాయని, మలే రియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్, కలరా, హెపటైటిస్ ఏ అండ్ బి, కంజేన్ టివైటిస్, స్మాల్ పాక్స్ తదితర రోగాలు పొంచి ఉన్నాయని హెచ్చరించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైమరీ హెల్త్ సెంటర్స్, ప్రభుత్వ హాస్పిటల్స్, బస్తీ దవాఖనాలు, అన్నింటా తగు వైద్య సిబ్బందిని నియమించి, రోగ నిర్ధా రణ సెంటర్లు మెరుగుపరచాలని, అన్ని రకాల మందులు ఉచితంగా అందేలా తగు ఏర్పాట్లు చేయాలని, ఢిల్లీ తరహాలో మెరుగైన బస్తీ దవాఖనాలు అన్ని చోట్లా ఏర్పాటు చేయాలని కోరారు. ఆరోగ్య శిబిరాల ఏర్పాటు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకుని ప్రజారోగ్య రక్షణ చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

వృద్ధాప్య వైద్య శిబిరం..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వృద్ధాప్యంలో సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలకు ఆయుష్ వైద్య విదానాల ద్వారా సులువైన వైద్యం అందిస్తున్నారని గన్ ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ అన్నారు. బుధవారం కోఠి ఇసామియా బజార్ ప్రభుత్వ పాలి క్లినిక్ ఆయుర్వేద ఆస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..వృద్ధుల ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ అందించడంపై దృష్టి సాధించాలని వైద్యులకు సూచించారు. ఈ వైద్య శిబిరంలో రక్తపోటు, మధుమేహం, మోకాళ్ళ నొప్పులు బాధపడుతున్న 105 మందికి వృద్ధులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ మయూర, డాక్టర్ శ్రీనివాసరావు ఫార్మసిస్టు సునీత తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల మందులను అందుబాటులో ఉంచాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సీజనల్ వ్యాధుల మందులను అందుబాటులో ఉంచాలని హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటా చారి అన్నారు. కింగ్ కోఠిలోని జిల్లా ఆస్పత్రిని హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటాచారి బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోగుల నమోదు రిజిస్టార్‌ను, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, మందుల వివరాల వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులకు మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు డెంగ్యూ, మలేరియాతో ఇబ్బంది పడే రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి వారికి వైద్యం అందించాలని సూచించారు. రోగులకు వైద్యం అందించేందుకు వైద్యులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు అందుబాటులో ఉండాలని కోరారు. జ్వరంతో వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ సాధన తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన మేయర్ డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

రాజ్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బుధవారం సాయంత్రం మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

ఆటల పోటీలను ప్రారంభించిన కార్పొరేటర్ సతీమణి



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

బొరబండ డివిషన్‌లోని ఎస్ఆర్ఆర్ పురం సైట్- 5 లొగల పీజేఆర్ గ్రౌండ్ లో బుధవారం నిర్వహించిన హై స్కూల్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్, బాబా సతీమణి హబీబా సుల్తానా హాజరై టాస్ వేసి క్రికెట్ పోటీని ప్రారంభించారు. ఈ పోటీలలో స్థానికంగా ఉన్న హై స్కూల్ విద్యార్థులు క్రికెట్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఐజాజ్ బేగ్, నరసింహ, కాసుల మహేష్, హిదాయత్, కవిత, సైయ్యద్ అహ్మద్, ప్రసన్న, వహీదా తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఆర్మీ కల్నల్ భూమి కబ్జా.. ఆరుగురు అరెస్ట్..



నవతెలంగాణ-బేగంపేట్

నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఓ రిటైర్డ్ ఆర్మీ కల్నల్ భూమిని రిజిస్ట్రేషన్ చేసి కబ్జా చేసిన ఆరుగురు భూ కబ్జా దారులను కార్ఖానా పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి భూమికి సంబంధించిన నకిలీ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుని నకిలీ డాకుమెంట్ల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయించారు. బుధవారం నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్, అడిషనల్ డీసీపీ పీ.అశోక్తో కలిసి డీ సీపీ కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ ఈదీ బజారుకు చెందిన ఉబెద్ బిన్ మహమ్మద్, బోయిన్ పల్లికి చెందిన షేక్ రవూఫ్ పాషా , బాన్సువాడకు చెందిన రతాకాంత్ సాయినాథ్, నిజామాబాద్‌కు చెందిన మహమ్మద్ అబీద్, హైదరాబాద్ రసూల్ పురకు చెందిన షేక్ అమీద్, బాన్సువాడకు చెందిన బానోతు భీమ్ సింగ్‌లు ఒక ముఠా ఏర్పడి భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. ముఠా సభ్యులు 1982 కు ముందు బయోమెట్రిక్, ఫోటోలు ఎలాంటి సదుపాయాలు లేకుండా రిజిస్టర్ చేసిన ఖాళీ స్థలాలను గుర్తించి వాటి డాక్యుమెంట్లను సంపాదిస్తారు. డాక్యుమెంట్లలలో ఉన్న పేర్లకు సరిపోయే విధంగా నకిలీ ఆధార్ కార్డులు పాన్ కార్డులు సృష్టించి డాక్యుమెంట్లు తయారు చేస్తారు. తయారుచేసిన డాక్యుమెంట్లతో ముఠాలోని సభ్యులే కొనుగోలు చేస్తున్నట్టుగా రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు వెళ్లి ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేసి తిరిగి వేరే వ్యక్తులకు విక్రయిం చి డబ్బులు గడుస్తున్నారు.

ఇదిలా ఉండగా ఓ రిటైర్డ్ సైనిక ఉద్యోగి అయిన కల్నల్ ఓలేటి కృష్ణారావు కార్ఖానా పరిధిలోలోని గన్ రాక్ ఎంక్లేవ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ వద్ద 450 చదరపు గజాల స్థలాన్ని కొనుగోలు చేసి 1982లో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అయితే అతను రిటైర్ కావడంతో తరచూ చెన్నై వెళ్లి అక్కడే కొద్ది రోజులు తమ కొడుకులతో కలిసి ఉండి తిరిగి సిటీకి వస్తుంటాడు. ఇదిలా ఉండగా నిందితుల్లో ఉబెద్ బిన్ అహ్మద్, షేక్ రావూఫ్ పాషాలు కృష్ణారావు సంబంధించిన ఖాళీ స్థలాన్ని గుర్తించారు. నిందితుల్లో రతాకాంత్ సాయినాథ్ వయసు కృష్ణారావు వయసుతో సరిగ్గా సరిపోడంతో ఆయన ఆధార్ కార్డుపై రతాకాంత్ ఫోటోను మార్చి నకిలీ ఆధార్ కార్డు తయారు చేశారు. తర్వాత నిజామాబాద్‌కు చెందిన మహమ్మద్ హబీబ్‌ను కొనుగోలుదారుడిలాగా సృష్టించి ఈ భూమిని అతనికి విక్రయిస్తున్నట్టుగా డాక్యుమెంట్ తయారు చేశారు. అందుకు షేక్ అమిద్, భానోత్ భీమ్ సింగ్ లు సాక్షులుగా పేర్కొంటూ సేల్ డీడ్ తయారు చేశారు. డాక్యుమెంట్‌లో రత్నకాంత్ సాయినాథ్‌ను కృష్ణారావుగా పేరు మార్చి ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి ఈ ల్యాండ్‌ను మహమ్మద్ హబీబ్‌కు కృష్ణారావు విక్రయించినట్టు ఈ ఏడాది మే నెల 10 రిజిస్టర్ చేయించారు.

వెలుగు చూసిందిలా...

కాగా చెన్నై నుంచి వచ్చిన కృష్ణారావు తన ల్యాండ్ కు సంబంధించిన ఈసీ డాకుమెంట్లు తీసుకోగా, అందులో తన ల్యాండ్ వేరే వ్యక్తికి విక్రయించినట్టు గుర్తించారు. వెంటనే సబ్ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేసి అనంతరం కార్ఖానా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరిపి నిందితులను చాకచక్యంగా పట్టుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు. దీంతో వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఇటీవల కాలంలో భూకబ్జాలు చాలా పెరిగిపోయాయని, భూబకాసురులు ఖాళీ స్థలాలు కనిపిస్తే వాటిని కబ్జా చేసి విక్రయిస్తున్నారని డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. ఓపెన్ ప్లాట్స్ ఉన్న వారు తమ స్థలాల చుట్టూ ప్రహరీ నిర్మించి హద్దులు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే తరచూ వాటిని పర్యవేక్షించాలని సూచించారు. ఈ కేసును ఛేధించడంలో కృషి చేసి పోలీసులను ఆమె అభినందించారు.నార్త్‌జోన్ అడిషనల్ డీసీపీ పీ.అశోక్, తిరుమలగిరి ఏసీపీ రమేష్, కార్ఖానా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ ,ఎస్ఐ రవికుమార్ పాల్గొన్నారు.



హర్‌ఘర్ తిరంగా అభ్యాన్‌లో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని బీజేపీ నాయకులు శుభ్రపరిచి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దీపిక, సీనియర్ నాయకులు రామకృష్ణ , పిల్ల నాగేష్ , చిన్న వీరయ్య వీర వర్ధన్ వాసు రాజేష్ నరేందర్ సురేష్ వెంకట్ మదన్ విశాలిని నర్సింగ్ ప్రశాంత్ పాల్గొన్నారు. అనంతరం వెస్ట్ మారేడ్పల్లి లో నెహ్రూ నగర్ పార్క్‌లో సీనియర్ సిటిజన్స్ కు జాతీయ జెండాలను పంఎవఎఱ. అలాగే వెస్ట్ మారేడ్‌పల్లి బ్లాక్స్‌లో ఇంటింటికి జెండాలు పంచి హర్‌ఘర్ నినాదాలతో ముందుకు కదిలారు.

నవతెలంగాణ-బేగంపేట

ఓయూలో శిథిలావస్థకు మెస్

- వర్షాలతో పైకప్పు నుంచి లీకేజీలు
- వ్యర్థాలతో నిండి ఉన్న రూఫ్
- అధికారులు చోద్యం చూస్తున్నారంటూ విమర్శలు
- భయాందోళనకు గురవుతున్న విద్యార్థులు







నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షంతో పరిశోధన విద్యార్థుల మెస్ శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారింది. రీసర్చ్ స్కాలర్స్ మెస్ పైకప్పు (రూఫ్) నుండి వాన నీరు కురుస్తోంది. అయితే కనీసం ఓయూ అధికారులు స్పందించక పొగ అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. దీన్ని నిరసిస్తూ మంగళవారం పీహెచ్డీ విద్యార్థులు వర్షపు నీరు కురుస్తున్న టేబుల్ మీదే కూర్చొని భోజనం చేస్తూ నిరసన వ్యక్తం చేసిన విషయం తెల్సిందే. గత కొన్ని సంవత్సరాలుగా ఈ మెస్ రూఫ్ లీకేజీలతో ఉండగా మరొక వైపు రూఫ్ పై వర్షపునీరు కూడా నిలిచి పోయి ,వ్యర్థాలతో నిండి ఉంది. కనీసం దానిని తొలగించే నాథుడే కరువైయ్యారు. ఇక మెస్ గోడలు కూడా తడిసిపోయి, బీటలు వారి పట్టుత్వం కోల్పోయి ప్రమాదకరంగా ఉన్నాయి.

విద్యార్థుల మొర అలకించే నాథుడెవరు..?

పలువురు పరిశోధక విద్యార్థులు మాట్లాడుతూ మెస్‌లో వాటర్ లీకేజీ అంశంపై జరుగుతున్నా యూనివర్సిటీ అధికారులు ఇప్పటికీ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం జూలై నెలలో కూడా ఇదే తరహాలో కురిసిన వర్షాల నేపథ్యంలో అప్పుడు కూడా రీసర్చ్ స్కాలర్స్ మెస్ లో ఇదే పరిస్థితి నెలకొని ఉన్నదని.. దానిపైన విద్యార్థులు 26 జులై 2023 రోజు ఆందోళన చేశారని తెలిపారు. అయితే సంవత్సరం గడుస్తున్న సమస్యను పరిష్కరించలేదని మండిపడ్డారు. తక్షణమే రీసెర్చ్ స్కాలర్స్ మెస్ లోకి వచ్చి వర్షపు నీటిలో తమతో పాటుగా భోజనం చేయాలని పరిశోధక విద్యార్థులు డిమాండ్ చేశారు. మీ పిల్లలకి ఇలాంటి వసతులతో విద్యను అందిస్తున్నారా ? అంటు ఘాటుగా అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ విశ్వవిద్యాల యాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని యూనివర్సిటీలపై చిన్న చూపు తగదని వారాన్నరు. రీసర్చ్ స్కాలర్స్ మెస్ భవనం శిథిలావస్థకు చేరుకున్నదని.. దానిని మార్చాలని మాజీ వీసీ ప్రొ. దండబోయిన రవీందర్ యాదవ్ ఇతర అధికారులకు విద్యార్థులు పలుసార్లు విన్నవించుకున్న సమయంలో అదే వాటర్‌లో కూర్చొని తింటే సమస్య ఏంటని విద్యార్థులని ప్రశ్నించి సమస్య పరిష్కరించకుండా పెడచెవిన పెట్టారని ఆరోపించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు సరైన సమయంలో వీసీలను నియమించకుండా, అవసరమైన నిధులు కేటాయించకుండా, టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా నూతన హాస్టల్, మెస్ భవనాలు నిర్మించకుండా మౌలిక వసతులు కల్పించకుండా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అది గుర్తించిన విద్యార్థులు గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించారన్నారు.





కాంగ్రెస్ ప్రభుత్వంతోనైనా మార్పు వస్తుందా ?

మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ ఉన్నత విద్యను అభివద్ధి చేస్తామని హామీ ఇచ్చారు కానీ దానికి భిన్నంగా బడ్జెట్‌లో విద్య రంగానికి కేవలం 7.3 శాతం మాత్రమే కేటాయించారని విద్యార్థులు అంటున్నారు. ఎనిమిది నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించలేదని.. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు పూర్తిస్థాయి రెగ్యులర్ విధులను నియమించకుండా గత ప్రభుత్వం అవలంబించిన విద్యార్థి వ్యతి రేక విధానాలను అవలంబిస్తున్నదని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు రెగ్యులర్ వీసీలను నియమించి అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల సమస్యలను పరిష్కరించాలని పరిశోధక విద్యార్థులు నెల్లి సత్య, చేవెళ్ల యాదగిరి, క్రాంతి, తిరుపతి, ప్రశాంత్ , నాగరాజు కోరుతున్నారు.

మరమ్మతులు మరిచి పోయి..కమీషన్స్ పనులపై దృష్టి..!

ఇక పీహెచ్డీ విద్యార్థుల మెస్ ఇలా ఉంటే పీజీ, యూజీ ,విద్యార్థుల మెస్‌లు సహితం ఇదే దుస్థితి నెలకొంది. ఓయూ అధికారులు నూతన వీసీలు వచ్చినప్పుడు వీసీ లార్జ్, వీసీ ఛాంబర్ లు వారి అభిరుచులకు అనుగుణంగా మరమ్మతుల పేరుతో లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తు న్నారు. ఏకంగా ఇంటీరియల్స్, నిద్రించే బెడ్స్, దానిపై బెడ్ షీట్స్ ,సోఫాసెట్‌ల కోసం లక్షలు వెచ్చిస్తున్నారు. తప్ప వసతి గహాల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరయితే నూతన భవనాల నిర్మాణం పేరుతో కమీషన్స్ కోసం ,తాటి కాయ అంత సైజ్‌లో శిలాఫలకం పై పేర్ల కోసం తప్ప నిజాం కాలం నాటి వసతి గహాల్లో కనీస సౌకర్యాలు కల్పనపై దృష్టి సారించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.

ప్రభుత్వ హాస్టళ్లలో వారానికోసారి ఎమ్మెల్యేలు, అధికారులు బసచేయాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని సాంఘీక సంక్షేమ, గిరిజన,వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖల వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు మెరుగుపరచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం నియమించిన ప్రత్యేక అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు సంక్షేమ వసతి గృహాలను తరచుగా సందర్శించి వారానికి ఒకసారి అక్కడ బస చేసి అక్కడి ఇబ్బందులను,అవసరమైన వసతుల గురించి తెలుసుకోవాలని కోరారు. వసతి గృహాల నిర్వహణను మెరుగుపరచడంతోపాటు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. వసతి గృహాల విద్యార్థుల చదువులు మరింతగా మెరుగుపరచేందుకు అవసరమైన చోట ట్యూటర్లను ఏర్పాటు చేయాలని, చదువుల పట్ల విద్యార్థులకు శ్రద్ధ పెరిగేలా చూడాలని ఆయన కోరారు.



'హుష్‌పూర్' ఉమెన్ సీక్రెట్ వెల్నెస్ ఉత్పత్తులు ప్రారంభం

నవతెలంగాణ-కంటోన్మెంట్

హీరావి పింక్ స్టోర్ ప్రయివేటు లిమిటెడ్ చెన్నై ఆధ్వర్యంలో 'హుష్‌పూర్' బ్రాండ్ పేరుతో ప్రత్యేక మహిళల సీక్రెట్ వెల్నెస్ ఉత్పత్తులను మొట్టమొదటిసారిగా ప్రారంభించారు. కంటోన్మెంట్ టి వోలీ గార్డెన్స్ మోక్ష బాంక్వెట్స్‌లో బుధవార హెరావి పింక్ స్టోర్ ప్రయివేటు లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎండీ, సీఈవో రాధాకష్ణన్, డైరెక్టర్ వెంకటేశన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధాకష్ణన్ మాట్లాడుతూ మొట్టమొదటి వారు ప్రత్యేక మహిళల రహస్య సంరక్షణ ఉత్పత్తులను దక్షిణ భారతదేశం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రారంభించిన సిరీస్‌లో ఇది రెండోదన్నారు. మొదటి లాంచ్ చెన్నైలో 6 జూలై 2024న జరిగిందన్నారు. దక్షిణ భారతదేశంలో 125 ఫ్రాంచైజీ స్టోర్‌లను ప్రారంభించే యోచనలో ఉన్నామని తెలిపారు. 2025-26 నాటికి భారతదేశం మొత్తం కవర్ చేయనున్నామని వివరించారు. వెయ్యి మంది మహిళా పారిశ్రామికవేత్తల ఫ్రాంచైజీ భాగస్వామిగా ప్రపంచ బ్రాండ్‌గా మార్చడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ అవుట్‌లెట్‌లలో తమ ఉత్పత్తుల లభ్యతను సులభతరం చేయడానికి, వివిధ ప్లాట్‌ఫారమ్‌లలో ఆన్‌లైన్ లభ్యత కోసం సూపర్ స్టాకిస్ట్ కు వెళ్లామన్నారు.

సీఈవో రాధాకష్ణన్ 25 సంవత్సరాల కార్పొరేట్ అనుభవంతో మహిళల సాధికారత కోసం ప్రత్యేకంగా ఏదైనా చేయాలనే దక్పథం, నమ్మకం గల వ్యక్తి. పరిశ్రమపై అవగాహనతో భారతదేశ రహస్య వెల్‌నెస్ ఉత్పత్తులను ప్రారంభించేందుకు దానిని విప్లవాత్మకంగా మార్చడానికి తన నైపుణ్యాన్ని ఉపయోగిస్తున్నారు. మరొక వ్యవస్థాపకుడు వెంకటేష్ ప్రసిద్ధ వ్యాపారవేత్త. మహిళా సాధికారత వైపు అడుగులు వేశారు. 25 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది.

యూజీసీ నెట్ తప్పనిసరనే నిర్ణయాన్ని విరమించుకోవాలి



- ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్.

నవతెలంగాణ-ఓయూ

యూజీసీ నెట్ స్కోర్‌ల ద్వారా మాత్రమే పీహెచ్‌డీ విద్యార్థులను చేర్చుకోవాలనే ఓయూ ఇటీవలి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ కు వినతి పత్రం అందజేశారు. కేటగిరి 2 పీహెచ్డీ అడ్మిషన్ నోటిఫికేషన్ ఇచ్చి ఎంట్రన్స్ టెస్ట్ అడ్మిషన్ ప్రక్రియ త్వరతగతిన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్ ఓయూ అధ్యక్షులు లెనిన్ కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ. ఇటీవలే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన యూజీసీ నెట్ పేపర్ లీకేజీ అయ్యి ఎగ్జామ్‌ను రద్దు చేశాన్నారు. అంతేకాకుండా కరోనా సంక్షోభం తర్వాత నిర్వహించిన యూజీసీ నెట్ ఎగ్జామ్ లో అనేకమైన సాంకేతిక పరమైన సమస్యలు తలెత్తాయని చెప్పారు. యూజీసీ నెట్ ఎగ్జామ్ కేవలం ఇంగ్లీష్, హిందీ భాషలలో నిర్వహించడం కారణంగా ఉత్తర భారతదేశం విద్యార్థులు ఎక్కువగా లాభం పొందడం.. మిగతా భాషలకు చెందిన విద్యార్థులకు అర్హత సాధించడానికి నష్టం చేకూరుస్తుందన్నారు. ఈ నిర్ణయం వలన యూనివర్సిటీలో స్వయంప్రతిపత్తి దెబ్బతినే అవకాశం కూడా ఉందన్నారు. ఓయూ సహాయ కార్యదర్శి ఆరెకంటి భగత్, నాయకులు రాధాకృష్ణ పాల్గొన్నారు.



ఓయూలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

- పాల్గొన్న ఇస్రో శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-ఓయూ

ఓయూలో బుధవారం ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇస్రో శాస్త్రవేత్తలు హాజరై శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి తీరుతెన్నులు వివరించారు. ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ పి. శ్రీలత మాట్లాడుతూ ఇస్రో పరిశోధనల్లో భాగస్వామ్యం అయ్యేందుకు విద్యార్థులకున్న అవకాశాలను వివరించారు. మరో ఇస్రో శాస్త్రవేత్త పి. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ భారత అంతరిక్ష సాంకేతికర అభివృద్ధిలో డాక్టర్ విక్రమ్ సారాభాయ్ పాత్రను హైలైట్ చేశారు. చంద్రునిపై నీటిని కనుగొనటం, చంద్రుని దక్షిణ ధృవంపై మొదటి ల్యాండింగ్, మార్స్ మిషన్లు వంటి విజయాలను ప్రస్తావించారు. అంతరిక్ష పరిశోధనలో ఇస్రో ప్రపంచానికి నాయకత్వం వహిస్తోందని అన్నారు. విద్యార్థులు విమర్శనాత్మకంగా ఆలోచించేలా ప్రోత్సహించాలన్న ఆయన ఇస్రో గత, వర్తమాన, భవిష్యత్తు ప్రయత్నాల సమగ్ర అవలోకనాన్ని వివరించారు. కార్యక్రమానికి ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పైడిమర్రి. చంద్రశేఖర్ అధ్యక్షత వహిస్తూ విశ్వవిద్యాలయంలోని అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అంతరిక్ష పరిశోధనలో విద్యార్థులకు మద్దతు ఇచ్చే సౌకర్యాలను హైలైట్ చేశారు. విజయవంతమైన చంద్రయాన్-3 మిషన్‌కు గుర్తుగా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రొఫెసర్ పెరుమల్ల.నవీన్ కుమార్‌ను ప్రొ. పి.చంద్రశేఖర్ అభినందించారు. కన్వీనర్ ఆచార్య పి. నవీన్ కుమార్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఇస్రోతో ఓయూతో కలిసి పనిచేసి సందర్భాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రొ. పి.నవీన్ కుమార్, ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్,పి. ప్రదీప్ కుమార్, డాక్టర్ పి. శ్రీలత లకు భారతదేశం లో అంతరిక్ష పరిశోధనకు అందించిన కృషికి గుర్తింపుగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ తరపున 2024కి గాను డాక్టర్ విక్రమ్ సారాభాయ్ స్మారక అవార్డును అందించారు. తెలంగాణ స్టేట్ అకాడమీ ఆఫ్ స్కిల్స్ అండ్ ట్రైనింగ్ , డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ , తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్, ఐఈటీఈ ఓయూ స్టూడెంట్స్ ఫోరం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అశోక్, సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడి ఈ. గట్టియ్య పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి



- లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల చైర్మెన్ డా.కె.సదానంద్
- ఘనంగా ఇన్వెస్టీచర్ సెర్మనీ వేడుకలు..

నవతెలంగాణ-ఓయూ

విద్యార్థులు బాల్యం నుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని అప్పుడే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలరని లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల చైర్మన్ డా.కె.సదానంద్ అన్నారు. లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థ ఓల్డ్ అల్వాల్‌లో బుధవారం పాఠశాల ప్రాంగణంలో 'ఇన్వెస్టీచర్ సెర్మనీ వేడుకను' ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ వేడుకలో డైరెక్టర్ కె .శరత్ చంద్ర భార్గవ్, వైస్ ప్రిన్సిపాల్ శివిలీ రాయ్‌తో కలిసి చైర్మెన్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ

ఉత్తమ నాయకత్వ లక్షణాలు కలిగిన నాయకుడు ఆత్మవిశ్వాసంతో, ఆత్మగౌరవానికి ప్రాధాన్యతనిస్తూ, తన సమూహానికి, దేశానికి ఎనలేని సేవ చేస్తాడనడంలో అతిశయోక్తి లేదన్నారు. మార్గం తెలిసిన మనిషి చక్కటి బాటని చూపి, దిశా నిర్దేశం చేస్తాడని, అతడే ఉత్తమ నాయకుడు కాగలడని ఇటువంటి ఉత్తమ లక్షణాలు కలిగిన విద్యార్థి నాయకులను విచక్షణతో ఎంచుకున్న విద్యార్థులైన మీరందరూ అభినందనీయులు అన్నారు. విద్యార్థి నాయకులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు . పాఠశాల ప్రారంభ దశ నుండి ఈ వేడుకను ఎంతో సమర్థవంతంగా, ఆహ్లాదకర వాతావరణంలో తాము నిర్వర్తిస్తున్నామన్నారు. తమ విద్యా సంస్థ నాణ్యమైన విద్యతో పాటు సాహిత్య, సామాజిక, సాంస్కృతిక అంశాలలో ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థుల నైపుణ్యానికి మెరుగులు దిద్దుతున్నామని, తమ విద్యాసంస్థలోని ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరునిగా ఎదగటానికి తమ వంతు కృషి చేస్తూ, వారి వెన్నంటే ఉంటున్నామన్నారు. డైరెక్టర్ కె. శరత్ చంద్ర భార్గవ్ విద్యార్థి నాయకులకు శుభాకాంక్షలు అందజేస్తూ పాఠశాలలో వారు చేపట్టవలసిన నిర్వర్తించవలసిన బాధ్యతలను తెలుపుతూ వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మార్చ్ ఫాస్ట్, డ్రిల్, పిరమిడ్, ఒలింపిక్ క్రీడోత్సవాల ప్రాముఖ్యత కలిగిన అంశాలను ప్రదర్శించి, ఆహుతుల మన్ననలను అందుకున్నారు. ఈ కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది.

ఓయూ ఖగోళ శాస్త్ర విభాగంలో అంతరిక్ష దినోత్సవం



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ప్రభుత్వం టీజీసీఓఎస్టీ ఆర్థిక సహకారంతో ఖగోళ శాస్త్ర విభాగంలో బుధవారం జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహించారు. అంతరిక్ష పరిశోధనలో భారతదేశం సాధించిన అద్భుతమైన విజయాన్ని జరుపుకోవడానికి అంకితం చేశారని ఇది ఆవిష్కరణ, శాస్త్రీయ పరిశోధన, జాతీయ గర్వం స్ఫూర్తిని సూచిస్తుందన్నారు. గత ఏడాది ఆగస్టు 23న చంద్రయాన్-3 మిషన్ విజయవంతంగా ప్రయోగించిన సందర్భంగా గౌరవప్రదమైన ప్రధాని ఆగస్టు 23ని జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించారని వక్తలు గుర్తు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో సైన్స్ డీన్ ఫ్యాకల్టీ సీనియర్ ప్రొ. డి. కరుణ సాగర్, మెంబర్ సెక్రటరీ, టీజీసీఓఎస్టీ, ఐఎస్ ఎస్ శ్రీలక్ష్మి , ప్రిన్సిపాల్, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ ప్రొ.బోయిళ్ళ వీరయ్య ,కన్వీనర్ డాక్టర్. కె. చెన్నా రెడ్డి, విభాగం హెడ్ డాక్టర్. డి. శాంతి ప్రియ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల్లో సైన్స్ అండ్ టెక్నాలజీని ప్రోత్సహించడానికి టీజీసీఓఎస్టీ ఎల్లప్పుడూ ఆర్థిక సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉంటుందని శ్రీలక్ష్మి చెప్పారు. ఎన్ఆర్ఎస్‌సీ నుండి డాక్టర్ ఈశ్వర్ దాస్ స్పేస్ డేటా విశ్లేషణ , జియోసైన్స్‌లో అప్లికేషన్‌లు, భూమి విపత్తులు అర్థం చేసుకోవడం గురించి మాట్లాడారు. అంతరిక్ష డేటా ప్రాముఖ్యత, సాధారణ ప్రజలకు దాని అప్లికేషన్ గురించి వివరించారు.బిట్స్ - పిలానీ హైదరాబాద్ క్యాంపస్ డాక్టర్ రుచి జైన్ దే మైక్రోగ్రావిటీ, రేడియేషన్ హైపర్ గ్రావిటీకి సూక్ష్మజీవుల స్వీకరణను అర్థం చేసుకోవడానికి అంతరిక్షంలోకి మైక్రోబయాలజిస్ట్ చేసిన ప్రయాణం గురించి మాట్లాడారు. ఈ వర్క్‌షాప్‌కు వివిధ పాఠశాలలు మరియు కళాశాలల నుండి 120 మందికి పైగా పాల్గొన్నారు.

నవతెలంగాణ

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

గురువారం | ఆగస్టు 15, 2024 | www.navatelangana.com

కేరళ సీఎం సహాయ నిధికి డాక్టర్ బొండాడ గ్రూప్ రూ. 25 లక్షల విరాళం



నవతెలంగాణ-కాప్రా

వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన సర్వం కోల్పోయిన బాధితుల పునరావాసం కోసం కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి కాప్రా డాక్టర్ బొండాడ గ్రూప్ సీఎండీ బొండాడ రాఘవేంద్రరావు బుధవారం కేరళ సీఎం పినరయి విజయన్‌ను సీఎం కార్యాలయంలో కలిసి రూ. 25లక్షలు అందజేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పారిశ్రామిక వేత్తలు కేరళ ప్రభుత్వానికి సహకరించినందుకు సీఎం విజయన్ కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా సీఎం నేతృత్వంలో అమెరికాలో పర్యటించి తిరిగి రాష్ట్రానికి చేరుకున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ ఆధర్యంలో ఘన స్వాగతం పలికారు. బుధవారం శంషాబాద్ విమానాశ్రయంలో బోడుప్పల్ కార్పొరేటర్లు, పార్టీ నాయకులతో కలిసి వెళ్ళిన మేయర్ అజయ్ మంత్రి శ్రీధర్ బాబుకు స్వాగతం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాలో పర్యటించి రాష్ట్రానికి తిరిగి వచ్చారని మేయర్ తెలిపారు. స్వాగతం పలికిన వారిలో కార్పొరేటర్లు పద్మారెడ్డి, సుమన్ నాయక్, కితణ్ కుమార్ రెడ్డి, నరసింహ, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, జె.రాములు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా మట్టి అక్రమ తవ్వకాలు

- బండ మాధారంలో యథేచ్ఛగా వ్యాపారం
- పట్టింపులేని రెవెన్యూ అధికారులంటూ విమర్శలు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధి లోని బండ మాధారం గ్రామ ంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా పదుల సంఖ్యలో టిప్పర్లల్లో మట్టిని తరలిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మార్కెట్ లో ఒక ట్రిప్పర్ మట్టికి రూ.5వేల నుండి రూ. 6వేల వరకు డిమాండ్ ఉంది. కాగా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతోనే యథేచ్ఛగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కిందిస్థాయి రెవెన్యూ అధికారుల అండదండలతోనే బండ మాధారంలో మట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నట్టుగా పలువురు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ సెలవు దినాలల్లో రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో మట్టి వ్యాపారులు రాత్రిళ్ళు టిప్పర్ల ద్వారా సమీపంలో ఉన్న వెంచర్లు, గోడౌన్ లు, ఇటుక బట్టీ లు, కంపెనీలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ స్థలము సర్వే నంబర్ 248లో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్న జక్కుల కుమార్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తుడు మేకల వెంకట్ రెడ్డి ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వ భూముల్లో నుండి మట్టిని తరలించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రాసెసింగ్‌పై ఓరియంటేషన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రాసెసింగ్‌పై బుధవారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. అన్ని పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్‌బీలు), గ్రామ పంచాయతీల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రాసెసింగ్‌పై దృష్టి సారించిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా.. కచ్చితమైన ప్రణాళికతో పక్కాగా సర్వే చేయడానికి, సులభంగా సంబంధిత విషయాలు సకాలంలో పరిష్కరించడానికి గాను శిక్షణతో కూడిన సూచలు అందించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రాసెసింగ్ కోసం రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, పంచాయతీ అధికారులతో బృందాలుగా ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందుపర్చడానికి కావాల్సిన ఏర్పాట్లు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, అసిస్టెంట్ ఇంజినీర్లు (నీటిపారుదల శాఖ), ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

మల్లాపూర్‌లో ఫలహారం బండి ఊరేగింపు



- పాల్గొన్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లాపూర్ శ్రీనందీశ్వరాలయం నుంచి గడ్డమీది శ్రీహరి గౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ శివకుమార్, పీజీ సుదర్శన్, నాగరాజు, శ్రీనివాస్, వాసు గౌడ్, ప్రవీణ్, నవీన్ గౌడ్, శ్యామసుందర్ రెడ్డి, కోయలకొండ రాజేష్, జగన్ గౌడ్, సాయి గౌడ్, మల్లేష్, తదితరులున్నారు.

బంగ్లాదేశ్‌లో హిందూవులకు రక్షణ కల్పించాలి



నవతెలంగాణ-కాప్రా

బంగ్లాదేశ్‌లో హిందూవులపై జరుగుతున్న దాడులను బంగ్లాదేశ్ ప్రభుత్వం అరికట్టి వారికి రక్షణ కల్పించాలని కాప్రా ఈద్గా కమిటీ అధ్యక్షుడు మహ్మద్ బద్రుద్దీన్ అన్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ, మైనార్టీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ కాప్రా ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో కాప్రా మండల ఆఫీస్ ఎదురుగా నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ జై జవాన్ కాలనీ మస్జిద్ ఉపాధ్యక్షుడు ఎస్‌ఏ రహీమ్, వంపుగూడ మస్జిద్ అధ్యక్షుడు షేక్ సలీం, ముత్తవల్లి చాంద్ భాయ్, గౌస్, మహమ్మద్ రెహమాన్ షరీఫ్, నూరుద్దీన్, జీలానీ, పర్వేజ్, అహ్మద్, మస్కత్, రాజు గౌడ్, సోమయ్య పాల్గొన్నారు.

పాఠశాలలో అభివృద్ధి పనుల పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం పాఠశాలలో బీఈఎల్ కంపెనీ వారి సహకారంతో ఏర్పాటు చేస్తున్న మూత్రశాలల నిర్మాణ పనులను, బోర్ పనులను ఇతర మౌలిక వసతుల కల్పన పనులను బీఈఎల్ కంపెనీ అధికారులు ఏజీఎం కందుకూరి రవి, డీజీఎం పట్వా జగదీష్, వెంకటాచారితో కలిసి స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ బుధవారం పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్నారు.

ప్రభాకర్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



నవతెలంగాణ-కాప్రా

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తా నుంచి కుషాయిగూడ స్వామి వివేకానంద విగ్రహం వరకు తీరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నాథం, చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ కాసుల సురేందర్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి కార్యదర్శి వెంకటాచలం, ఉప్పల్ అసెంబ్లీ అధికార ప్రతినిధి లక్ష్మణ్ గౌడ్, ఉప్పల్ అసెంబ్లీ మీడియా సెల్ కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్, యువమోర్చా రాష్ట్ర నాయకులు సందీప్ యాదవ్, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ పవన్ కుమార్, జిల్లా మహిళా మోర్చా అధికార ప్రతినిధి నాగమణి, చర్లపల్లి డివిజన్ యువమోర్చా అధ్యక్షులు రాంబాబు ,గంగపుత్ర వివేక్ , బండారి అనిల్, వివిధ కళాశాలల విద్యార్థులు ఉన్నారు.

25న మహనీయుల జాతర



నవతెలంగాణ-కాప్రా

బీపీ మండల్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 25న రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్న మహనీయుల జాతరను విజయవంతం చేయాలని సామాజిక న్యాయ జేఏసీ చైర్మెన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం కాప్రా మున్సిపల్ పరిధి జమ్మిగడ్డలో మహనీయుల జాతర కరపత్రా న్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఈ నెల 25న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమంలో ఆట - పాట - మాట బహుజన సాంస్కృతిక ఉద్యమం జరుగుతుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యఅతిథులుగా బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు-ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు ఉద్యమకారులు, కవులు కళాకారులు రచయితలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో 'తెలంగాణ ధూంధాం' లాగా మహనీయుల జాతరను జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలకు, పల్లెలకు విస్తరింప చేస్తామన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో అనేకమంది త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సహకారం అయిందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు సమానంగా అందాలంటే ప్రజలు మేల్కోవాలన్నారు. 'ఇకనైనా మేల్కుందాం.. మనలను మనమే ఏలుకుందాం' అన్న నినాదంతో ఈ మహనీయుల జాతర సాగుతుందని ప్రభంజన్ వివరించారు. ప్రజలు తమ ఓట్లే తామే వేసుకొని రాజ్యాధికారంలోకి రావాలని మహనీయుల జాతర బహుజన సాంస్కృతిక ఉద్యమాన్ని చేపట్టినట్లు ఆయన చెప్పారు. బానిస సంకెళ్లు తెంచుకొని హక్కులకోసం పోరాటం చేయండి అని ఎందరో మహనుభావులు పోరాటలు చేసిన చరిత్రను తెలపడానికి మహనీయుల జాతర నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాడూరి గగన్ కుమార్, కుంపటి కృష్ణ ప్రసాద్ బాబు, జగన్మోహన్ రావ్, కర్రె మల్లేశం, బెంగుళూరు ప్రసాద్, ఎస్ ఎ రహీం, మరోజు రమేష్ చారి, కొండల్, నర్సింహా చారి, శ్రీనివాస్ , సందీప్ గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రయినేజీ పనుల పరిశీలన



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని నరసింహారెడ్డి నగర్‌లో రూ. కోటి తొంభై ఏడు లక్షల (1.97) వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రయినేజీ పనులను మాల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ దీపక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, రావుల అంజయ్య, మురుగేష్, కాలనీ అధ్యక్షుడు ప్రదీప్, ఉపేందర్, సతీష్, శ్రీకాంత్, జనార్ధన్ తదితరులున్నారు.

మూసీని తలపిస్తున్న సాయిరాం నగర్

- డ్రయినేజీ పొంగి రోడ్లపై పారుతున్న నీరు
- రోగాల బారిన పడుతున్న ప్రజలు..పట్టింపులేని అధికారులు

నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌లోని సాయిరాం నగర్ కాలనీలో రెండు రోజుల క్రితం కురిసిన వర్షంతో కాలనీ మూసీ నదిని తలపిస్తోంది. సాయిరాం నగర్ కాలనీలోని 40 ఫీట్ రోడ్డు పైన డ్రయినేజీ పొంగి మూసీలా ప్రవహిస్తోంది. దీంతో కాలనీలోని ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నామని, అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు. సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని సాయిరాం నగర్ కాలనీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తేలికపాటి వర్షానికి డ్రయినేజీ హెవీలోడ్ కావడంతో




మురుగునీరు రోడ్లపై పారుతుందని తెలిపారు. దీనివల్ల ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సీసీ రోడ్లను నాణ్యతతో వేసేందుకు కృషి

- ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపాలిటీలో సీసీ రోడ్లను నాణ్యతతో వేసేందుకు కృషి చేయనున్నట్టు ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. బుధవారం ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో 18వ వార్డు ద్వారక నగర్‌లో రూ.10లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నాణ్యతతో కూడిన సీసీ రోడ్డు వేయించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రోడ్డుకు క్యూరింగ్ చేయాలని ఆదేశించారు. స్థానిక ప్రజల



ఇబ్బందులు పడుతున్నారని స్థానిక కౌన్సిలర్ పలుమార్లు కోరడంతో సీసీ రోడ్డు పనులు చేపట్టామని చైర్పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుతాడి రవీందర్, మున్సిపల్ ఏఈ రాజశేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మారుతి, సన్నీ, రాకేష్, రోడ్డు కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిలో జాతీయత భావం, ఐక్యత పెంపొందాలి



- సాయి సిద్ధార్థ హై స్కూల్ డైరెక్టర్ సత్య కల్లూరి
- విద్యార్థులతో కలిసి జాతీయ జెండాతో ర్యాలీ

నవతెలంగాణ - జవహర్ నగర్

ప్రతి ఒక్కరిలో జాతీయత భావం, ఐక్యత పెంపొందాలని సాయి సిద్ధార్థ హై స్కూల్ డైరెక్టర్ సత్య కల్లూరి అన్నారు. బుధవారం 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దమ్మాయిగూడ లోని సాయి సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థులు సిద్ధార్థ నగర్ నుండి దమ్మాయిగూడ చౌరస్తా మీదుగా పద్మశాలి టౌన్ షిప్ వరకు భారీ జాతీయ జెండా ర్యాలీ నిర్వహించారు. మనమంతా భారతీయులమని, జై జవాన్ జై కిసాన్, భారత్ మాతాకీ జై అన్న నినాదాలతో స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సత్య మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల కష్ట ఫలితమే స్వాతంత్రమని, దేశ నిర్మాణం పట్ల మన నిబద్ధతను చాటుకుంటూ అందరి హృదయాలలో దేశభక్తి భావాన్ని ప్రేరేపించాలన్నారు. స్వతంత్ర భారతదేశంలో జాతీయ జెండాతో మన సంబంధం ఎల్లప్పుడూ వ్యక్తిగతం కంటే అధికారికంగా మరియు సంస్థాగతంగా ఉండాలని, దేశవ్యాప్తంగా ప్రజలందరూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్, సంహిత, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించేలా 'హర్ ఘర్ తిరంగా' అభియాన్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

దేశభక్తిని పెంపొందించే విధంగా హర్ ఘర్ తిరంగా అభయాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. వినాయక్ నగర్ డివిజన్ వాజ్‌పేయ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా నాగార్జున, సంతోష్ ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థులు, స్కూల్ విద్యార్థులు, జాతీయ వాదులు, యువకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ లు పాల్గొన్నారు. ఎందరో మహానుభావులు, ప్రాణ త్యాగం



చేశారని, వారిని తలచుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, జగన్, ఏబీవీపీ అఖిల్ సింగ్, బీజేపీ నాయకులు ఉడుత నవీన్, సురాజ్ సింగ్, సాయి సురేష్, మహేష్, మధు, సాయి, వివేక్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా భవన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పటేల్ నగర్‌లో రూ.38లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా భవన్‌ను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు చేయూతనిచ్చి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తానన్నారు. మహిళలు సమిష్టిగా ముందుకు వచ్చి ఏదైనా వ్యాపారం చేస్తామంటే తనవంతుగా ఆర్థిక సహాయం చేస్తానని పేర్కొన్నారు. అందరూ కలిసి మార్కెట్‌లో డిమాండ్ గల వస్తువుల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేస్తే తొందరగా అభివృద్ధిలోకి వచ్చే అవకాశం ఉంటుందని సూచించారు. దానికి తన



సహకారం కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సీనియర్ నాయకులు రావుల అంజయ్య, మురుగేశ్,ఉపేందర్, సతీష్ ముదిరాజ్, శ్రీకాంత్ , తుపాకుల జనార్ధన్, ప్రేమలత, చంద్రకళ తదితరులున్నారు.

జలమండలి మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసిన కార్పొరేటర్

నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డిని బుధవారం కలిశారు. కాప్రా డివిజన్‌లో తాగునీరు, భూగర్భ డ్రయినేజీ వ్యవస్థ (యూజీడీ) నిర్మాణం, నూతన రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్ర్ రెడ్డి సూచన మేరకు కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ సాయి ఎన్‌క్లేవ్‌లో రూ.30 లక్షల వ్యయంతో నూతన యూజీడీ పైపులైన్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని



హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఎండీని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు.

విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని లింగాపూర్‌లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్, అంగన్‌వాడీ విద్యార్థులకు సుచిత్ర లోయోలా అకాడమీ బీఎస్సీ విద్యార్థులు పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులకు హైజెనిక్ ఫుడ్‌తో పాటు స్కూల్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ భేరి లక్ష్మీ సంజీవయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ కవిత, ప్రిన్సిపాల్ జోజీ రెడ్డి, హెచ్‌వోడీ జ్ఞాన షిబా, ప్రొఫెసర్ ఓనిక్స్, స్టీఫెన్ ఆశీర్వాదం ఉన్నారు.

కామ్రేడ్ నారాయణమ్మకు విప్లవ జోహార్లు

- నివాళులర్పించిన ఐఎఫ్‌టీయూ, ఐపీఓడబ్ల్యూ సంఘాల నేతలు

నవతెలంగాణ-జవహర్ నగర్

కమ్యూనిస్టు ఉద్యమంలో ఎంతోమంది విప్లవ కారులతో అమ్మగా, అక్కగా ప్రేమతో పిలుచుకునే నారాయణమ్మ మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఐఎఫ్‌టీయూ(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, హైదరాబాద్ జంటనగరాల కన్వీనర్ బడిగే వెంకటేశ్వర్లు, భారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐపీఓడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బుధవారం ఉదయం ఆమె తీవ్ర అస్వస్థతకు గురై మరణించారని వెల్లడించారు. అమరుడు, సీపీఐ(ఎం.ఎల్) నాయకులు రామన్నగౌడ్ సతీమణిగా ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొన్నదని, భర్తతో పాటు తనవంతుగా విప్లవోద్యమానికి చేదోడు వాదోడుగా కొనసాగిందని కొనియాడారు.



ఇంటికి వచ్చిన ఎందరో ఉద్యమకారులను తల్లిలా ఆదరించి, ఎందరికో ఆత్మీయురాలైన నారాయణమ్మ మృతి విప్లవ అభిమానులకు, వారి బంధు మిత్రులు తీరని లోటన్నారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడుతూ తీవ్ర సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతకుముందు ఆమె చిత్రపటానికి పూల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నరేందర్, శ్రీధర్, సురేందర్, బిట్టు పాల్గొన్నారు.

అనుమతుందా అని అడిగినందుకు బూతులు..!

- బోడుప్పల్ టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై బూతులతో విరుచుకుపడిన నిర్మాణదారుడు
- చర్యలు తీసుకుంటాం : కమిషనర్

నవతెలంగాణ-బోడుప్పల్

నిర్మాణం చేపట్టిన స్థలం దగ్గరకు వెళ్ళి నిర్మాణపు అనుమతి కాపీ అడిగినందుకు కార్పొరేషన్ సిబ్బందిని బూతులు తిట్టిన సంఘటన బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి 1వ డివిజన్ ఫ్రీ విలేజ్ రోడ్డు నెంబరు 5లో నూతనంగా చేపట్టిన నిర్మాణంపై ఫిర్యాదులు రావడంతో బోడుప్పల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ సిబ్బందిని సదరు నిర్మాణం దగ్గరకు వెళ్లి అనుమతి వివరాలను తెలుసుకోవాలని చెప్పడంతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది శ్రీకాంత్ సదరు నిర్మాణం వద్దకు వెళ్లి అనుమతి కాపీ ఇవ్వాలని కోరాడు. దీంతో సదరు నిర్మాణదారుడు పత్రికలో రాయ లేని భాషను ఉపయోగించాడు. దీంతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది జరిగిన విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళాడు. కాగా తాను



నిర్మాణం చేపట్టిన ఇంటిని కాలుతో తన్నడం వలనే తనకు కోపం వచ్చిందని నిర్మాణదారుడు చెప్పడం కొస మెరుపు..

టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై ఇంటి నిర్మాణదారుడు పరుషపదజాలంతో దూషించిన అంశంపై కమిషనర్ రామలింగంను వివరణ కోరగా విధుల్లో భాగంగానే సిబ్బందిని నిర్మాణం జరుగుతున్న స్థలం వద్దకు వెళ్ళి అనుమతులు పరిశీలించాలని ఆదేశించామని తెలిపారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది అనుమతి కాపీ అడగ్గా సదరు నిర్మాణందారుడు కార్పొరేషన్ సిబ్బందిని బూతులు తిట్టిన విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణంపై చర్యలు తప్పకుండా ఉంటాయని తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు, సుమారుగా 30 మందికి, రూ.10 లక్షల19,500 లు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యం

- ఎస్సై మురళీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి వివేకానంద నగర్, భాష్యం విద్యార్థులకు ఇంట్రా స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా.. కబడ్డీ, కోకో, క్రికెట్ మొదలైన ఆటల ప్రదర్శనలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎస్.ఐ మురళి హాజరై, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని తెలియజేశారు. గెలిచిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి జెడ్.ఇ.డి.శిరీషా, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు హాజరై విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహించారు.

రాంకీ ప్రతినిధులతో ఎమ్మెల్యే సమీక్ష



- రాంకీ సిబ్బంది, జీహెచ్‌ఎంసీ అధికారుల సమన్వయ లోపంతో పనులు కుంటుపడటంపై ఎమ్మెల్యే అసంతృప్తి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పారిశుధ్య పనుల నిర్వహణ సమస్యలపై, భవన నిర్మణాల వ్యర్థాల తరలింపుపై వివేకానంద నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో రాంకీ సంస్థ ప్రతినిధులతో, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుధ్య పనుల నిర్వహణ నిర్లక్ష్యంపై, రాంకీ సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించామని తెలిపారు. పారిశుధ్య పనుల నిర్వహణపై అలసత్వం ప్రదర్శించకూడదని, అలసత్వం ప్రదర్శిస్తే సహించే ప్రసక్తే లేదని, కాలనీలలో పేరుకపోయిన చెత్త, కుప్పలు తొలగించుటలో రాంకీ సిబ్బంది, జీహెచ్‌ఎంసీ అధికారుల మధ్య సమన్వయ లోపంతో, పారిశుధ్యం పనులు కుంటు పడటంపై ఎమ్మెల్యే గాంధీ తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చారు. రాంకీ సంస్థ ఉద్యోగులకు అనుభవము లేకపోవడం.. సరైన రవాణా వ్యవస్థను ఏర్పాటు చేసుకోలేకపోవడంపై, జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి, త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవన నిర్మణాల వ్యర్థాల తరలింపు ట్రాక్టర్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని, వారికి తగిన న్యాయం చేయాలని తెలిపారు. చెత్త కుప్పలు పేరుకపోకుండా చూడాలని, జీహెచ్‌ఎంసీ శానిటేషన్ సిబ్బంది, రాంకీ సంస్థ ఉద్యోగులు సమన్వయంతో, పని చేసి పారిశుధ్య పనులు నిర్వహణలో అంతరాయం కలగకుండా, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూదాలని, ప్రతి కాలనీని స్వచ్ఛ కాలనీగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే తెలియచేశారు. కాలనీలలో, బస్తీలలో, ప్రధాన రహదారులపై చెత్త కుప్పలు పెరుకపోవడంతో వర్షాల వలన డ్రయినేజీలో చెత్త నుంచి నీటి ప్రవాహం సాఫీగా సాగకుండా వరదలకు కారణం అవుతుందని తెలిపారు. అదేవిధంగా అంటురోగాలు ప్రభలే ప్రమాదం పొంచి ఉందని తెలియచేశారు. పారిశుధ్య పనుల నిర్వహణ ఇక నుంచి సక్రమంగా జరిగేలా చూడాలని, ఏఎంఓహెచ్ పర్యవేక్షణ ఎల్లపుడు ఉండాలని ఎమ్మెల్యే తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్‌చ, రాంకీ సంస్థ ప్రతినిధులు వైస్ ప్రెసిడెంట్ హరికృష్ణ, వైస్ ప్రెసిడెంట్ సత్య, భూపాల్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ 'ఎల్‌ఎంవీ, హెచ్‌ఎంవీ కోర్సుల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం..

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాలు సేవా సహకార సంఘం ద్వారా నిరుద్యోగ షెడ్యూల్డ్ కులాల యువతీ, యువకులు, ట్రాన్స్ జెండర్ కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, హకీంపేట్ నుంచి ఉచిత డ్రైవింగ్ "లైట్ మోటార్ వెహికిల్ (ఎల్‌ఎంవీ), "హెవీ మోటార్ వెహికిల్ (హెచ్‌ఎంవీ)" కోర్సులతో శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ శిక్షణ 38 రోజులు (304 గంటలు), "లైట్ మోటార్ వెహికిల్ (ఎల్‌ఎంవీ), "హెవీ మోటార్ వెహికిల్ (హెచ్‌ఎంవీ)" కోర్సులతో శిక్షణ కాలం పూర్తయిన తర్వాత సంబంధిత రవాణాశాఖ ద్వారా అర్హులకు పర్మినెంట్ లైసెన్స్ ఉచితంగా అందజేయనున్నట్టు తెలిపారు. ఈ శిక్షణా సమయంలో ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పించనున్నట్టు తెలిపారు. ఈ శిక్షణ డ్రైవరు ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, టీఎ అండ్ జెడ్‌ఎస్‌టీసీ, హకీంపేట్‌లో ఇవ్వనున్నారు. "లైట్ మోటార్ వెహికిల్ లైసెన్స్" పొందడానికి 18-35 ఏండ్ల లోపు ఉండాలనీ, కనీస విద్యార్హత 8వ తరగతి ఉత్తీర్ణులు, లెర్నింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ (ఎల్‌ఎల్‌ఆర్)తో పాటు కులం సర్టిఫికెట్,, ఆదాయం సర్టిఫికెట్ (ఏడాది లోపు), ఆధార్ కార్డ్, విద్యార్హతల సర్టిఫికెట్లు, 03 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేయాలని సూచించారు. "హెవీ మోటార్ వెహికిల్" లైసెన్స్ పొందడానికి 20-35 ఏండ్ల లోపు కలిగి ఉండి, కనీస విద్యార్హత పదో తరగతి ఉత్తీర్ణులు, లైట్ మోటార్ వెహికిల్ లైసెన్స్ పొంది ఏడాది పూర్తయి ఉండాలని తెలిపారు. బ్యాడ్జి నెంబర్, లెర్నింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ (ఎల్‌ఎల్‌ఆర్)తో పాటు కులం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్ (ఏడాది కాలం లోపు), ఆధార్ కార్డ్, విద్యార్హతల సర్టిఫికెట్లు, 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేయాలని సూచించారు. ఆసక్తి గల నిరుద్యోగ షెడ్యూల్డ్ కులాల యువతీ, యువకులు, ట్రాన్స్‌జెండర్లు కార్యనిర్వహణ సంచాలకులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం, కలెక్టరేట్‌లో ఈ నెల 20వ తేదీ వరకు కార్యాలయ పని వేళల్లో పూర్తి సర్టిఫికెట్లు సమర్పించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యావంతులైన, నిరుద్యోగులైన షెడ్యూల్డ్ కులాల యువతీ, యువకులు, ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

షార్ట్ సర్క్యూట్‌కు గురైన నిర్వాహకులకు ఆర్థిక సహాయం అందజేత..



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీ నగర్ లో షాట్ సర్క్యూట్ వల్ల ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగింది. కిరాణ షాపు కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కలసి సంఘటనా స్థలానికి చేరుకుని, అగ్ని ప్రమాదానికి గురైన కిరాణా షాప్ ప్రాంతాన్ని సందర్శి ంచారు. ప్రమాద వివరాలను షాపు నిర్వాహకులను అడిగి తెలుసుకని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ బాలానగర్ డివిజన్ పరిధిలో కుటుంబ పోషణ కోసం, జీవనోపాధి కోసం, ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈమేరకు ప్రమా దానికి గురైన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబానికి తమ వంతుగా రూ. 10,000 లను ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఉపాధి అవకాశాలు కల్పించాలి

- మల్కాజిగిరి ఎంపీ.ఈటల రాజేందర్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రయివేటు సంస్థలు అండగా నిలబడాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నిర్వాహకులకు సూచించారు. ఈ మేరకు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లోని మెట్టుకానీగూడ గ్రామ సమీపంలో ప్రొప్రైటర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. టి.ఆర్.హెచ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఇండియా.. నూతన కంపెనీని ఆయనతో పాటు బీజేపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జేకే.శేఖర్ యాదవ్ స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డిలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కంపెనీలు పెట్టి నిరుద్యోగ ప్రజలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాధ్ నేత, చింతల్ డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్ ,జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, మాణిక్ బంధుమిత్రులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన



- ట్రాఫిక్ సీఐ ముత్తు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఏర్పరచుకోవాలని కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ ముత్తు యాదవ్ తెలిపారు. మంగళవారం కూకట్‌పల్లి వివేకానంద నగర్ భాష్యం హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు ,పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ముత్తు యాదవ్ మాట్లాడుతూ.. మైనర్ బాలికలు, బాలురు వాహనాలు నడుపవద్దని తెలిపారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపకూడదని, అతివేగం ప్రమాదకరమని తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనల గురించి, ట్రాఫిక్ సింబల్స్ చిహ్నాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు చదువు పై శ్రద్ధ చూపించాలని, లక్ష్యాన్ని చేరుకోవాలంటే సమయున్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో ఎన్నికల సందడి ...!



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఉత్సాహంగా హెడ్ బాయ్, గర్ల్ ఎన్నిక...క్యూలో నిలబడి ఓటు వేసిన స్కూల్ విద్యార్థులు వజ్రాయుధమైన ఓటు ప్రాముఖ్యతను విద్యార్థి దశ నుంచే తెలుసుకోవాలని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మండ వ శ్రీనివాస గౌడ్ పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో ఎన్నికల సందడి నెలకొంది. బుధవారం స్కూల్‌లో హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌లకు ఎన్నికలు నిర్వహించారు. 2024-2025 సంవత్సరానికి గాను ఈ ఎన్నికలు నిర్వహించారు. ఉదయం నుంచి స్కూల్లో ఎన్నికల సందడి ఏర్పడింది.

అసెంబ్లీ ఎన్నికల తరహాలో స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఓటు వేశారు. ముఖ్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ..విద్యార్థులకు ప్రజాస్వామ్యం పట్ల అవగాహన కల్పించడానికి ఓటు హక్కు దుర్వినియోగం కాకుండా సరైనటువంటి వ్యక్తులకు ఓటు ఎలా వేయాలో ఓటును అమ్ముకుంటే ఎంత నష్టపోతామో వారికి తెలియ పరచే విధంగా వారికి వివరించారు. అలాగే విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎం సునీత, వైస్ ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జీ బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం అని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన నాగరాజు తనయుడు రాజుకు ముఖ్యమంత్రి సహాయనిధి రూ. 60 వేల చెక్కును బుధవారం బాలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ చెక్కును బాధ్యత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన నిరుపేదలు ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకునే ఆర్థిక సోమత లేని పేదలు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం కింద రూ. 60 వేలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు బండి రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలైన అనారోగ్యంతో బాధపడుతున్న వారికి భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నారని బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, రామారావు, మగ్దూం, అరుణ్, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నుంచి చీఫ్ సెక్రెటరీ శాంత కుమారి జిల్లా కలెక్టర్లతోపాటు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలకుండా వాటికి కారణమయ్యే దోమలను నివారించడానికి తరచుగా ఫాగింగ్ చేస్తూ మురికి నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలనీ, ఆహార పరిశుభ్రత లాంటి జాగ్రత్తలు తీసుకోవాలనీ, ప్రజల్లో చైతన్యం కల్పించాలనీ, విషయాలను ఇంటింటికీ తెలియజేయాలని, ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ వైద్య అధికారులు, మున్సిపల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ అధికారులు రోజువారీగా సర్వే నిర్వహించి పల్లెలు, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ అత్యవసర పరిస్థితులను అనుగుణంగా అంబులెన్సులను, మందులను రాపిడ్ టెస్ట్ కిట్లను సిద్ధంగా ఉంచుకోవాలనీ, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికైనా అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించి పరిశుభ్రత, ఆహార ఆరోగ్య విషయాలపై ప్రత్యేక మండల అధికారులను నియమించి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. దీనికి సంబంధించి అత్యవసరమైన ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి రోజువారీ సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికా గుప్తా, డీఎంఅండ్‌హెచ్‌ఓ రఘునాథ స్వామి, సంబంధిత జిల్లా అధికారులు తదితరలు పాల్గొన్నారు.

స్వతంత్ర్య సమరయోధులను మరవద్దు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

త్యాగమూర్తులు స్వతంత్ర సమరయోధులను ఎన్నటికీ మరవద్దు అని కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మూసాపేట్ డివిజన్ మహిళా మోర్చ ఆధ్వర్యంలో.. మోతీ నగర్ నుంచి కబీర్ నగర్, పీఆర్‌నగర్ హమాలి బస్తీ మోతి నగర్ చౌరస్తా వరకు, పెద్ద ఎత్తున నిర్వహించిన తిరంగా యాత్రలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది త్యాగఫలం కారణంగా, నేటి మన దేశ ప్రజలంతా స్వతంత్రంగా జీవిస్తున్నారని, ఆ త్యాగమూర్తులైన స్వాతంత్ర సమరయోధులను మనం ఎన్నటికీ మరువద్దని విద్యార్థులకు సూచించారు. ఈ దేశ స్వతంత్రం కోసం పాటుపడిన నేతాజీ సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్, సుకుదేవ్, రాజ్ గురు, గాంధీ ఇంకా ఎంతోమంది జీవితాలను స్ఫూర్తి ప్రాయంగా తీసుకొని దేశభక్తులుగా ఎదగాలి. ఈ ప్రపంచంలోనే మన దేశం ఉన్నతంగా, అగ్రగామిగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని పేర్కొన్నారు. మన దేశం అగ్రస్థానంలో తీర్చిదిద్దేది మనమేనని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో నలంద పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిత, ఉపాధ్యాయులు కరెస్పాండెంట్ ఫణిధర్, బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు సద్గుణ రెడ్డి, రాష్ట్ర డేటా సెల్ నాయకులు విజయ భవాని, డివిజన్ ఉపాధ్యక్షులు శోభ రాజన్, జానకి, వాసవి, హేమలత, పాల్గొన్నారు.

30న హెచ్‌ఎల్ పరిశ్రమలో యూనియన్ ఎన్నికలు



నవతెలంగాణ-బాలానగర్

ఐఎన్‌టీయూసీ యూనియన్ మద్దతిస్తూ... ఈ నెల 30వ తేదీన హెచ్‌ఎల్ పరిశ్రమలో జరబోయే యూనియన్ ఎన్నికల్లో హిందుస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్‌ఏడబ్ల్యూ) యూనియన్‌కు ఐఎన్‌టీయూసీ యూనియన్ మద్దత్తు ప్రకటించింది. నిన్న రీజినల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ వేసిన ఐఎన్‌టీయూసీ నాయకులతో సమావేశమై తమ మహాకూటమి యూనియన్‌కు మద్దత్తు ఇవ్వాల్సిందిగా కోరారు. ఐఎన్‌టీయూసీ నాయకులు తమ అధిష్టానంతో మాట్లాడి తమ కార్యవర్గ సభ్యులతో చర్చించిన అనంతరం యూనియన్ ఎన్నికల పోటీ నుంచి తప్పుకొని మహాకూటమి అయినా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ కు బేషరతుగా మద్దత్తు ప్రకటించారు. వన్ ఇండస్ట్రీ వన్ యూనియన్‌లో భాగంగా తాము కూడా మహాకూటమి యూనియన్స్ అయినా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్, ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్, ఇండిపెండెంట్ ఎంప్లాయిస్ యూనియన్‌కి సపోర్ట్ చేస్తున్నామని నాలుగు యూనియన్స్ కలిసి హెచ్‌ఏడబ్ల్యూ యూనియన్ బ్యానర్ పై మషాల్ గుర్తు పై ఎన్నికల్లో పోటీచేస్తున్నాము అని హెచ్‌ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ప్రధానకార్యదర్శి కర్కనాగరాజు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం..




నవతెలంగాణ-ధూల్ పేట్

ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్ హాట్ ఇంద్ర నగర్ ప్రాంతానికి చెందిన కప్పరి ఆంజనేయులు(24). ఈ నెల 8వ తేదీ ఉదయం ఇంట్లో నుండి బయటికి వెళ్లి ఎంతకీ తిరిగి రాలేదు. దీంతో కుటుంబీకులు స్థానికంగా రక్త సంభందులతో వాకాబు చేశారు. ఫలితం లేక పోవడం తో స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ముస్తాబు

- నేడు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించనున్న
- ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ముస్తాబైంది. ఉదయం 9 గంటలకు ముఖ్య అతిథి ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరేయనున్నారు. అనంతరం ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్ గౌతమ్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చిన్నారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించనున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు అవార్డులను ప్రధానం చేయనున్నారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శిస్తారు.



స్వాతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని పాతబస్తీ మదీనా చౌరస్తాలోని మహమ్మద్ క్యాప్ మార్ట్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ మదీనా చౌరస్తా నుంచి చార్మినార్ వరకు ఐదు వేల నాలుగు వందల స్క్వేర్ మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించిన క్యాప్ మార్ట్.. నవతెలంగాణ-ధూల్ పేట్

జీహెచ్ఎంసీ పరిధిలోని హర్‌ఘర్ తిరంగా ర్యాలీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, సంగీత్, నాటక అకాడమీ న్యూఢిల్లీ ప్రజా పరిషత్ సంయుక్తంగా కార్యక్రమం హర్ ఘర్ తిరంగాలో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలోని హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఇందులో దాదాపుగా 200 మంది కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రయివేటు కాలేజీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రెడ్డి , రాజేశ్వర్ రెడ్డి, ప్రజా పరిషత్ ఎడిటర్ లక్ష్మీ నివాస్ గద్దె తదితరులు పాల్గొన్నారు. వక్తల ప్రసంగం అనంతరం బుల్లి తెర నటులు మల్లాది భాస్కర్ టీమ్ వివిధ స్కిట్ లు చేశారు.

'డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం - సమాజాన్ని మేలుకొలుపుదాం'

- **సీడీని ఆవిష్కరించిన జీహెచ్ఎంసీ కమిషనర్**



నవతెలంగాణ-సిటీబ్యూరో

'డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం - సమాజాన్ని మేలుకొలుపుదాం' కళా యాత్ర ఆడియో సాంగ్స్ సీడీని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా వారిని చైతన్యపర్చే విధంగా పాటలను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో ఈనెల 21 నుండి సెప్టెంబర్ 21 వరకు (నెలరోజుల పాటు) 'డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం - సమాజాన్ని మేలుకొలుపుదాం' అనే శీర్షికతో గ్రేటర్ హైదరాబాద్‌లో కళాయాత్రను నిర్వహిస్తున్నారు. యాత్రకు సంబంధించిన ఆడియో సీడీని బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆవిష్కరించారు. డ్రగ్స్ ప్రమాదాన్ని వివరిస్తూ, మనల్ని మనం కాపాడుకుంటూ ఈ సమాజాన్ని కాపాడవలసిన కర్తవ్యాన్ని గుర్తుచేస్తూ రచయితలు రాసిన గీతాలను సీడీ రూపంలో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ పాటలను విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్లి డ్రగ్స్ వల్లా కలిగే అనార్థాలను వివరిస్తారు. ఈ యాత్ర హైస్కూల్, కాలేజీల్లో, కాలనీ, బస్తీలల్లో రోజుకు మూడు ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ఈ కళాయాత్రలో 20 మంది కళాకారులు ఉంటారు. ఒక 1 గంట 30 నిమిషాలపాటు నృత్యాలు, నాటికలు, పాటలతో పాటు తదితర కళా రూపాలతో ప్రజలను చైతన్య పరుస్తారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం సలహాదారులు డీ.జీ నరసింహారావు, ప్రజానాట్య మండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి పీ. కళ్యాణ్ ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. మారన్నతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టుకు 4వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు

- **పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు**
- **వేడులకు హాజరయ్యేవారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు**



నవతెలంగాణ-సిటీబ్యూరో

పంద్రాగస్టును పురస్కరించుకుని పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 4వేల మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అదనపు పోలీస్ బలగాలను మోహరించారు. వేడుకలు గోల్కొండకోటలో జరగనున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. పలు ప్రాంతాల్లో అదనంగా సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు. అనుమానిత ప్రాంతాలల్లో సిబ్బందిని అప్రమత్తం చేశారు. 15న ఉదయం 8గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌కు వెళ్లనున్నారు. అక్కడి నుంచి గోల్కొండ కోటాలో జరిగే కార్యక్రమాలల్లో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అన్ని చర్యలు చేపట్టారు. అదనంగా గ్రేహౌండ్స్, అక్టోపస్ బృందాలను రంగంలోకి దించారు. వేడుకలకు హాజరయ్యేవారు ఎలాంటి ప్లాస్టిక్ వస్తువులు, బ్యాగ్‌లను వెంట తీసుకుని రావద్దని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎలాంటి వదంతులను నమ్మొద్దని సూచించారు. పలు ప్రాంతాలల్లో ట్రాఫిక్ ఆంక్షలను విధించామని, వేడుకల్లో పాల్గొనే వారు పోలీసులు సూచించిన మార్గాల్లో వెళ్లాలని, ప్రత్యేకంగా కేటాయించిన పార్కింగ్ స్థలాలల్లో వాహనాలను నిలుపాలని కోరారు.

డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్ అరెస్టు



- **256 గ్రాముల, కొకైన్, ఎండీఎంఎ, ఎల్ఎస్‌డీ, చెరాస్ డ్రగ్స్ స్వాధీనం**

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్‌తోపాటు మరో ఇద్దరిని నార్కొటెక్, బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 36 గ్రాముల కొకైన్, 140గ్రాముల ఎండీఎంఎ,ఆరు ఎల్ఎస్‌డీ పిల్స్, 32గ్రాముల చెరాస్, 41గ్రాముల మియావ్-మియావ్ డ్రగ్‌తోపాటు ఎక్స్‌సి మాత్రలు, కారు, రూ. 2,260నగదుతోపాటు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

బుధవారం బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు నైజీరియాకు చెందిన ఓఫోజర్ స్పోర్ట్ కోటాపైబ 2016లో న్యూఢిల్లీకి వచ్చాడు. అక్కడి నుంచి 2018లో బెంగుళూర్‌కు వచ్చిన నిందితుడు కొన్ని ఫుట్‌బాల్ మ్యాచెస్ ఆడాడు. కానీ అందులో సక్సెస్ కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. సులువుగా డబ్బులు సంపాదించాలని డ్రగ్స్‌పై దృష్టి సారించాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన అన్సాకిషన్, ఆసీఫ్ ఖాన్‌తో చేతులు కలిపిన నిందితుడు బెంగుళూర్ నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ముగ్గురుని అరెస్టు చేశారు. ఈ సమావేశంలో డీసీపీ వైవీఎస్ సుధీరా,ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు



- **స్థలం విషయంలో వివాదమే కారణం..**
- **సుపారీ తీసుకున్న ముఠాలోని 8 మంది అరెస్ట్**

నవతెలంగాణ-హయత్‌నగర్

ఓ స్థలంలో జరిగిన గొడవ వల్లే రౌడీ షీటర్ హత్యకు గురైనట్టు పోలీసుల విచారణలో తేలింది. కేసును ఎస్‌వోటీ, బాలాపూర్ పోలీసులు ఛేదించారు. ఈ ఘటన రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్, బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. 11 మంది నిందితుల్లో 8 మందిని పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వివరాలు వెల్లడించారు. కంచన్‌బాగ్‌లో నివాసముం టున్న ఖాజా రియాజొద్దీన్ (రౌడీ షీటర్)కు మీర్‌పేటలోని షరీఫ్‌నగర్‌కు చెందిన షేక్ మహ్మద్ హమీద్ మధ్య ఆరు నెలలుగా వివాదం నడుస్తోంది. బాలాపూర్‌లోని ఓ స్థలంలో వాటర్ ట్యాంక్ విషయంలో గొడవ తలెత్తింది. ఈ క్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇరువురు కేసులు పెట్టుకున్నారు. ఆ స్థలం దక్కించుకోవాలంటే ఖాజా రియాజొద్దీన్‌ను అడ్డు తొలగించుకోవాలని హమీద్ పథకం వేశాడు. ఇందులో భాగంగా గోల్కొండ, చార్మినార్, షరీఫ్‌నగర్‌కు చెందిన 10 మంది పాత నేరస్థులతో కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డాడు. రియాజొద్దీన్‌ను హత్య చేస్తే రూ.13 లక్షలిసానని వారితో హమీద్ ఒప్పందం చేసుకు న్నాడు. అడ్వాన్స్‌గా రూ.2.50లక్షలు ఇచ్చాడు. ఆ తర్వాత వారు ఉత్తంప్రదేశ్‌లో పిస్టల్ కొనుగోలు చేశారు. నగరంలో కొబ్బరి కాయలు కొట్టే కత్తిని కొనుగోలు చేసిన నిందితులు అదును కోసం ఎదురు చూడసాగారు. ఈ నెల 8న ద్విచక్ర వాహనంపై కంచన్‌బాగ్‌కు వచ్చిన రియాజొద్దీన్‌ను ఫాలో అయ్యారు. బాలాపూర్ స్టేషన్ పరిధిలోకి రాగానే దాడి చేశారు. రియాజొద్దీన్ కండ్లల్లో కారం కొట్టి కత్తితో పొడిచి పిస్టల్‌తో కాల్చారు. దాంతో రియాజొద్దీన్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదుతో బాలాపూర్ పోలీసులతో పాటు మహేశ్వరం జోన్ పోలీసులు, ఐటీ సెల్, ఎస్ఓటీ బృందాలు రంగంలోకి దిగాయి. 8 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి కత్తి, కారు, ఆరు సెల్ ఫోన్స్, రూ.4,,02,500 స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు షేక్ మహ్మద్ హమీద్ ప్రస్తుతం దుబాయ్‌లో ఉన్నాడని, యూపీకి చెందిన మరో ఇద్దరు పరారీలో ఉన్నట్టు సీపీ తెలిపారు. ఈ సమావేశంలో మహేశ్వరం జోన్ డీసీపీ సునీతా రెడ్డి, ఎస్ఓటీ డీసీపీ మురళీధర్, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

జేబీఎస్,ఎంజీబీఎస్ మార్గంలో రైళ్ల రాకపోకల మధ్య సమయం తగ్గించాలి





నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రో రైలు భోగిల సంఖ్యను 3 నుండి 6 పెంచాలని నేడు సీపీఐ (ఎం) ముషీరాబాద్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో చిక్కడపల్లి మెట్రోస్టేషన్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నగర కమిటీ సభ్యులు ఆర్.వెంకటేష్ మాట్లాడుతూ ప్రయాణికులు జేబీఎస్ ఎంజీబీఎస్ లైన్ మార్గంలో గతంలో ట్రైన్‌కు ట్రైన్‌కు మధ్యలో 10 నుంచి 12 నిమిషాల సమయంలో వచ్చేవని ప్రస్తుతం 15 నిమిషాల కంటే ఎక్కువ సమయం పడుతుందని, దీని ద్వారా విద్యార్థులు ఉద్యోగస్తులు సమయానికి గమ్యస్థానం చేరుకోలేకపోతున్నారు. మెట్రో రైలు రాకపోకల మధ్య సమయం పెరగడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. జేబీఎస్ ఎంజీబీఎస్ మార్గంలో రైళ్ల రాకపోకల మధ్య సమయాన్ని తగ్గించి ట్రిప్పుల సంఖ్యను పెంచాల్సిన సీపీఐ (ఎం) కోరుతున్నది. ఈ కార్యక్రమంలో పార్టీ ముషీరాబాద్ జోన్ కార్యదర్శివర్గ సభ్యులు కే.రమేష్, టి.మహేందర్ జోన్ నాయకులు వెంకటయ్య, మల్లయ్య , వీరయ్య, శ్రీరాములు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IX ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABD
I.A.NOs. 626 AND 627 OF 2024
IN
O.S.NO. 37 OF 2015

Between:
1. Guvvala Shivaraj (died as per L.R)
2. Guvvala Priyanika
.... Petitioners/ Plaintiffs
And
G. Pushpalatha W/o. Late G. Shiva Raj and others
....Respondents/Defendants

To,
1. G. Pushpalatha W/o. Late G. Shiva Raj, aged about 41 years, Occ: Household,
2. G. Sudhir Kumar, S/o. Late G. Shiva Raj, aged about 26 years, Occ: employee, Both are R/o. H.No. 11-1-888/A, Front Side Portion in ground floor, Afzal Sagar, Mallepally, Hyderabad, Telangana State.

Please take notice,
That the above Petitioners/Plaintiffs have filed the above suit against the Respondents/ Defendants 1 and 2 for Partion of the suit schedule property into 3 equal shares and to allot one such share to the Plaintiff No.1 here in. And the same is decreed on 27-12-2023 inspite of the same the respondents/ defendants 1 and 2 are not cooperating with the Petitioner/Plaintiff No.2 as such the Petitioner/Plaintiff No.2 have filed IAs No.626 and 627 of 2024 Under order 20 Rule 18 CPC to pass final decree in terms of the decree and also appoint an Advocate Commissioner to CPC to pass final decree in terms of the decree and also appoint an Advocate Commissioner to deviod the suit schedule property by metes and boundaries and submit the plan to the Honourable court to enable Honourable Court to allot one such share to the Petitioner/ Plaintiff No.2 herein in the interest of Justice.

The above both the Petitions i.e., IA No. 626 and 627 of 2024 in OS No.37 of 2015 are posted to 30-8-2024 for the apperance of respondents/defendants 1 and 2 and submit any of their objections, failing which the court will proceed further and pass appropriate orders on merits in the interest of Justice

SUIT SCHEDULE PROPERTY

All that Portion of house premises bearing MCH No.11-1-888/A, admeasuring about 372 square yards or 310.99 sq.meters, situated at Afzal Sagar, Mallepally, Hyderabad, Telangana State and bounded by,
North : Portion of Property MCH No.11-1-888/A (Sold)
South : Road
East : Road
West : Portion of Property.

Counsel for the Petitioner/Plaintiff No.2
N.BHASKARA RAO
G. KRISHNA MURTHY
Advocates
Flat No.G-4, CSR Estates
Plot No.42, Huda Complex,
Saroornagar, Hyderabad-035
Cell : 9848257456, 9849117426

IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE SIDDIPET AT: SIDDIPET
I.A.NO.535 OF 2023
IN
O.S.NO.58 OF 2019

BETWEEN:
GATTU NAGARANI
...PETITIONER/PLAINTIFF
AND
IRUKULA ANJAMMA & Others
...RESPONDENTS/ DEFENDANTS

TO
R-2.SMT PADMAVATHI, W/o. Venkateshwarlu, Aged about 55yrs, Occ:House wife R/o H.No. 18-1-337/20, Arundathi colony, Uppuguda, Hyderabad.

NOTICE

Please take notice that the Petitioner herein had filed the above petition against the Respondent No.2 and the same is posted to 03.09.2024 and you hereby called upon to appear in the court **on 03.09.2024 at 10:30 a.m.** either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this NOTICE.

[BY ORDER OF THE COURT]
CHERUKU RAMESH
ADVOCATE
Plot No.13 & 35, Beside Polytechnic College for woman, Badangpet, Balapur, R.R.District
Mobile No: 9440760282.

IN THE COURT OF THE HONOURABLE DISTRICT JUDGE AT NIRMAL
I.A. No. 59 of 2023
in
O.O.P. No. 1 of 2023

Between:-
The Wisdom Resorts Private Limited.
... Petitioner/petitioner
And
Grampanchayath Basar and others
.. Respondents/respondents

To,
3. Ms. Harika w/o not known, aged about 33 years, occ: not known, residing at Flat No. 401, 4th floor, Asafjahi towers, opposite to ICCI Bank, VTC, Khairatabad, Banjara Hills, Hyderabad.
4. Mr. Tilak Sahani s/o Kuldeep Sahani, aged about 27 years, occ: nil, residing at Flat No.401, 4th floor, Asafjahi towers, opposite to ICCI Bank, VTC, Khairatabad, Banjara Hills, Hyderabad

Take notice that the above petition has been coming for your appearance. The notices sent to you on this address several times were returned. The case stands posted to **30-08-2024 at 10.30.** a.m. for your appearance. On that day you may appear in person or through an advocate. If you do not appear the Court will go ahead with the case as per law.

Sd/
S. Sudarshan and
S. Govardhan
Advocates
Priyadarshini Nagar, Nirmal

IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE SIDDIPET DISTRICT, AT: SIDDIPET
I.A.NO.536 OF 2023
IN
O.S.NO.58 OF 2019

BETWEEN:
GATTU NAGARANI
...PETITIONER/PLAINTIFF
AND
IRUKULA ANJAMMA & Others
...RESPONDENTS/ DEFENDANTS

TO
R-2.SMT PADMAVATHI, W/o. Venkateshwarlu, Aged about 55yrs, Occ:House wife R/o H.No. 18-1-337/20, Arundathi colony, Uppuguda, Hyderabad.

NOTICE

Please take notice that the Petitioner herein had filed the above petition against the Respondent No.2 and the same is posted to 03.09.2024 and you hereby called upon to appear in the court **on 03.09.2024 at 10:30 a.m.** either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this NOTICE.

[BY ORDER OF THE COURT]
CHERUKU RAMESH
ADVOCATE
Plot No.13 & 35, Beside Polytechnic College for woman, Badangpet, Balapur, R.R.District
Mobile No: 9440760282.

IN THE COURT OF THE HONOURABLE DISTRICT JUDGE AT NIRMAL
I.A. No. 58 of 2023
in
O.O.P. No. 1 of 2023

Between:-
The Wisdom Resorts Private Limited.
...Petitioner/petitioner
And
Grampanchayath Basar and others.
.Respondents/respondents

To,
1. Ms. Harika w/o not known, aged about 33 years, occ: not known, residing at Flat No.401, 4th floor, Asafjahi towers, opposite to ICCI Bank, VTC, Khairatabad, Banjara Hills, Hyderabad.
2. Mr. Tilak Sahani s/o Kuldeep Sahani, aged about 27 years, occ: nil, residing at Flat No. 401, 4th floor, Asafjahi towers, opposite to ICCI Bank, VTC, Khairatabad, Banjara Hills, Hyderabad

Take notice that the above petition has been coming for your appearance. The notices sent to you on this address several times. were returned. The case stands posted to **30-08-2024 at 10.30 a.m.** for your appearance. On that day you may appear in person or through an advocate. If you do not appear the Court will go ahead with the case as per law.

Sd/
S. Sudarshan and
S. Govardhan
Advocates
Priyadarshini Nagar, Nirmal

IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT: AT: HYDERABAD
E.P.No.135 of 2023
IN
O.S.No.2149 OF 2009

BETWEEN:
P.Laxman Rao
...Decree-Holder
AND
Y.Chandrasekhar and another
...Judgment-Debtor

To the Public at large.
Notice is hereby given to the general public that the attached immovable property the portion of House No.17-1-30/1/D, Edi Bazaar, Hyderabad will be sold in public auction by the Court Bailiff of the above said Honorable court **on 01-10-2024 at 2.30PM** in the court hall of the Hon'ble XVII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD.

SCHEDULE OF PROPERTY

All that the portion of House No. 17-1-30/1/D, Edi Bazaar, Hyderabad admeasuring 43.47 Sq.Yards or 36.34 Sq.Mts bounded by: North:Portion of House South: House of Somaiah, East:60' wide Road, West: Portion of House The terms and conditions with regard to the above said public auction may be ascertained from the Bailiff of the Court.

//BY ORDER OF THE COURT//
S.AMARENDER REDDY
ADVOCATE
H. No. 4-9-776/AR/P9 Plot No.9, Road 1, Anjali Residency, Bagh HayathNagar, Near Veeranna Gutta, Hayath Nagar, R.R.Dist. 501 505 Mob No.98494 18837.

IN THE COURT OF THE HON'BLE IInd SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
I.A.No.46 of 2024
In
O.S.No.1117 of 2015

Between:
M/s.Hussain Constructions Farms & Resorts Ltd
...Petitioner/Defendant
And
K.Ramakrishna & others
...Respondents/Plaintiffs

NOTICE

To,
1.K.Ramakrishna, S/o.Late K.Narasimulu, aged about 71yrs, Occ:Retd.Govt Servant, R/o.Flat No.101 & 102, Ist Floor of H.No. 11-8-000, Red Hills, Nampally,Hyd
2.K.Sreeramulu, S/o.Late K.Narasimulu, aged about 67 yrs, Occ:Retd. Govt Employee, R/o. Flat No. 202, 2nd Floor of H.No. 11-5-600, Red Hills, Nampally,Hyd
3.K.Venugopal, S/o.Late K.Narasimulu, aged about 60yrs, Occ: Govt Employce, R/o.Flat No. 303, 3rd Floor of H.No.11-3-600, Red Hills, Nampally, Hyd
4.K.Gurumurthy, S/o.Late K.Narasimulu, aged about 54 yrs, Occ: Govt Employee, R/o.Flat No. 201, 2nd Floor of H.No.11-5-600, Red Hills, Nampally, Hyd
5.K.Ganesh, S/o.Late K.Narasimulu, aged about 62 yrs, Occ: Carpenter, R/o.Flat No.502, 5th Floor of H.No.11-6-600, Red Hills, Nampally, Hyd.
6.K.Seshagiri, S/o.Late K.Narasimulu, aged about 50 yrs, Occ: Petty Business, R/o.Flat No. 401, 4th Floor of H.No.11-5-600, Red Hills, Nampally, Hyderabad.

Please take notice that the above named petitioner filed petition under section 33 of Indian Stamp Act and the case is posted **to 04-09-2024.** You are hereby directed to appear in the above Court on the said date **at 10-30 A.M.** in person or through pleader to answer by filing counter. If you fail to appear, the matter will be heard and determined in your absence.

// ORDER OF THE COURT//
SYED ALTAF MEHDI,
Advocate,
18-14-149/B/1/2, G.M.Nagar, Kanchan Bagh, Hyd-500 058, T.S. Cell No: 98490 98562

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI.M.SANTHOSH., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE/RA.NO:398 OF 2023

BETWEEN:
M/S.CHANDANA DURGA CHITS PVT LTD., Rep by its Foreman/ Legal Manager Sri. Nethi Ram Murthy.
...DISPUTANT
VERSUS
1.Mohamed Imam, S/o.Mohamad Omersab, R/o.H.No.19-1, Giri Nagar, IDPL Colony, Qutbullapur, Hyderabad.
2.Shaganti Sahadev, S/o.Anjaiah, R/o.H.No.6-1-129/1, Shobana Colony, Balanagar, Hyderabad., and H.No.1-5-315/34, Surya Nagar Colony, Old Alwal, Secunderabad-500010.
3.Shaganti Yadagiri, S/o.Anjaiah, R/o.H.No.11-1-2/9, Samatha Nagar, Zinkalawada, Balanagar, Hyd
4.Shaganti Dasharatha, S/o. Anjaiah, R/o.H.No.11-1-2/14-1, Samatha Nagar, Zinkalawada, Balanagar, Hyderabad
...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.10,30,735-00 the same is posted to **Date: 03-09-2024** for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, **at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYD-59. 98488 72146 COUNSEL FOR THE DISPUTANT

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGAREDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.NO.644 OF 2024

Between:
1.A Bhanumathi Chellayamma W/o Late A Krishnama Charyulu aged 63 yrs, Occ: House hold R/o Plot No 2 H No 4-12-495 High Court Colony Vanasthali puram Hyderabad
2.A Sesha Padmalaya D/o Late A.Krishnama Charyulu W/o Satuluri Gowra Chandra aged 31 yrs, Occ: House hold R/o Plot No 2 HNo 4-12-495 High Court Colony Vanasthalipuram Hyd
...Plaintiffs
AND
1.All Concerned
2.The Thasildar Abdullahpurmet Mandal Hyderabad District
...Defendants

To
1.All Concerned
2.The Thasildar Abdullahpurmet Mandal Hyderabad District
...Defendants

Please take Notice that the Plaintiffs have filed above Suit to declare them as legal heirs and successors to the estate of deceased late A Krishnama Charyulu declare the Plaintiffs as legal heirs and successors to the estate of deceased late A Krishnama Charyulu inrespect of schedule property. The said OS is posted to 12-9-2024 for your appearance. Therefore, both of you are here by directed to appear before the Hon'ble Court either in person or through duly authorized Pleader **on 12-9-2024 at 10-30 a.m.** without fail as otherwise the case will be heard and decided on merits.

SCHEDULE OF THE PROPERTY

All that the piece and parcel of land bearing Plot No 89 admeasuring 200.sq yards equivalent to 167.23 sq meters in Sy Nos 644,645 and 646 situated at Turkayamjal Village and Gram panchayat Hayathnagar Revenue Mandal Ranga Reddy District bounded by North: Plot No 90, South: Plot No 88, East : 30' Wide Road ,West : Plot No 56

"BY ORDER OF THE COURT"
CH SRINIVAS
Advocate
H.No. 23-75, SBI Colony, Netaji Nagar, Gaddiannaram, Hyderabad-60. Cell:7842446155.
Counsel for the Plaintiffs

BEFORE THE HON'BLE MOTOR VEHCILE ACCIDENT CLAIMS TRIBUNAL CUM XI ADDL DISTRICT JUDGE: RANGAREDDY DISTRICT: AT: L.B.NAGAR
O.P.NO.143 OF 2021

Between:
Sri Madnani Shyam and another
...Petitioners
And
Alli Venkatesh and others
...Respondents

To
Kalappa, S/o Ramappa
(Respondent No.3)
Aged about 59 yrs, Occ: Driver
R/o H.No. 97/B/1, Bahadurpura, Hyderabad

NOTICE

Whereas the above named Petitioners have filed the above OP No.143 of 2021 against you and others for compensation and the same is posted to 19-08-2024 for your appearance. You are hereby directed to appear before the Hon'ble court either in person or through an Advocate duly instructed **on 19-08-2024 at 10-30 A.M.,** failing which the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
P.MADHUSUDHAN REDDY
Advocate
Flat No.G-6, Om Chaitanya Samrudhi Apartments, beside New Horizon High School, Langer House, Hyderabad.
Cell No. 9849564092

BEFORE THE HON'BLE MOTOR VEHCILE ACCIDENT CLAIMS TRIBUNAL CUM XI ADDL DISTRICT JUDGE: RANGAREDDY DISTRICT: AT: L.B.NAGAR
O.P.NO.142 OF 2021

Between:
Sri Madnani Shyam and another
...Petitioners
And
Alli Venkatesh and others
...Respondents

To
Kalappa, S/o Ramappa
(Respondent No.3)
Aged about 59 yrs, Occ: Driver
R/o H.No. 97/B/1, Bahadurpura, Hyderabad

NOTICE

Whereas the above named Petitioners have filed the above OP No.142 of 2021 against you and others for compensation and the same is posted to 19-08-2024 for your appearance. You are hereby directed to appear before the Hon'ble court either in person or through an Advocate duly instructed **on 19-08-2024 at 10-30 A.M.,** failing which the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
P.MADHUSUDHAN REDDY
Advocate
Flat No. G-6, Om Chaitanya Samrudhi Apartments, beside New Horizon High School, Langer House, Hyderabad.
Cell No. 9849564092

IN THE COURT OF HON'BLE III ADDITIONAL SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: SECUNDERABAD
O.S.NO.42 of 2019

1)Mrs.Jane Stephenson(Since died per Lrs)
2)Jude Stephenson & Others
...Plaintiffs
AND
Mrs.Suma Hessing and anthoer
...Defendants

TO
1)Mrs.Suma Hessing alias Mrs Sumalath Hessing W/O. Clive Hessing
2)Mr Clive Hessing S/o.Mr.Leo Hessing, Both R/o.401, Sai Krishna Residencey, Kapra, Secunderabad-500062 And Also Residing at Flat No.503, 5thFloor, Crescent Jyotika Apartment, Behind Raghavendra Tiffins, Defense Colony, Secunderabad-500094.
(DEFENDANT NO.1 &2)

Please take notice that the above named Plaintiffs have filed the above case against the Defendants herein for Recovery of money and same is coming up for marking of documents through PW-1 and same is posted **to 19-08-2024** for your appearance either in person or through your counsel **at 10-30 AM** in the above Hon'ble court and raise any objections for marking of the said documents, if you fail to appear either in person or through your counsel on the above said date and time, the court will pass orders against you in your absence.

"By the court order"
Sd/-
SRI.G.BALESH
Advocate,
Office at: Flat No.201, H.NO.10-3-40/C, Maruthi Apartment, East Marredpally, Secunderabad-500 026. Ph: 98489 92415
Counsel for Plaintiffs



చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి ఆయన నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని నియోజక వర్గాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీని కలసిన వారిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12
ఎల్బీనగర్ - మహేశ్వరం
గురువారం | ఆగస్టు 15, 2024 | www.navatelangana.com

రెడ్ హాట్ కిచెన్ రెస్టారెంట్ ప్రారంభం

నవతెలంగాణ - వనస్థలిపురం



బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సామ నగర్‌లో ఏర్పాటు చేసిన నూతన 'రెడ్ హాట్ కిచెన్' రెస్టారెంట్‌ను బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యజమాని శ్రీనివాస్, వినీష్ రెడ్డి, పార్టీ నాయకులు రఘురాం నేత, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస కాలనీ ప్రతినిధి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఎంతో మేలు



• ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

సమాజంలోని పేద కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయ నిధి పథకతంతో ఎంతో మేలు చేకూరుతుందని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గ్రామానికి చెందిన ఎలకొండ మల్లారెడ్డి, చిర్ర శ్రీనివాస్, మోత్కాని అశోక్, సునందలకు సీఎంఆర్ఎఫ్ నుండి రూ.1లక్ష విలువైన ఎల్‌వోసి చెక్కులు మంజూరయ్యారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబలకు ఆ చెక్కులను అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న పేద ప్రజలను ఆదుకున్నప్పుడే ఆ ప్రభుత్వానికి విలువ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేష్ చారి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడద, కుక్క కాటు

నివారణకు ముమ్మర అవగాహన కార్యక్రమాలు

• జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో కుక్కల బెడద, కుక్కకాటు నివారణకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట సంబంధిత అధికారులను ఆదేశించారు. అడిషనల్, జోనల్ కమిషనర్‌లతో బుధవారం కమిషనర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కుక్కల బెడద, కుక్క కాటు నివారణ చర్యలు తీసుకోవడం కోసం ముందుగా విద్యా సంస్థలు, మహిళా సంఘాలు, రెసిడెన్షియల్ అసోసియేషన్ ప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు షెడ్యూల్ తయారు చేసి స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. స్టెరిలైజేషన్ అయిన కుక్కల మానసిక పరిస్థితి ఏ విధంగా ఉంటుందో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. కుక్కల బెడద ఉన్న వారు జీహెచ్ఎంసీ హెల్ప్ లైన్/ కాల్ సెంటర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అట్టి సమాచారం మేరకు క్షేత్ర స్థాయి అధికారులను అప్రమత్తం చేసి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కుక్కల ఫీడింగ్ ఇచ్చే ఏజెన్సీలను గుర్తించాలన్నారు. అర్బన్ లూ సంస్థకు పీపీపీ పద్ధతిలో టాయిలెట్స్ నిర్మాణానికి 23 ప్రదేశాల్లో అనుమతి ఇవ్వడం జరిగిందని, ఇప్పటి వరకు వాటి నిర్మాణాలు చేపట్టక పోవడానికి గల కారణాలు తెలుసుకొని వెంటనే అట్టి పనులు చేపట్టేందుకు జోనల్ కమిషనర్లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. సేకరించిన స్థలం అనుకూలంగా లేని పక్షంలో ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించేందుకు ఏజెన్సీ, జోనల్ కమిషనర్లు సంయుక్తంగా పరిశీలించాలన్నారు. స్థలం గుర్తించిన వెంటనే పనులు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.

అనాథాశ్రమాలకు

నాగార్జున స్కూల్ విద్యార్థుల వితరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

వనస్థలిపురంలోని నాగార్జున మాంటిస్సోరి ఐఐటీ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు బుధవారం సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలోనే సేఫ్ అనాథ బాలికల ఆశ్రమానికి నాలుగు క్వింటాల బియ్యం, 30 కేజీల కందిపప్పును విరాళంగా అందజేశారు. నాగార్జున విద్యాసంస్థల చైర్మెన్ గుమ్మకొండ విట్టల్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఇటీవల పాఠశాలలో చారిటీ డే నిర్వహించారు. విద్యార్థులు సేకరించిన సరుకులకు తోడుగా యాజమాన్యం మరికొంత కలిపి ఈ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున విద్యాసంస్థల చైర్మెన్ గుమ్మకొండ విట్టల్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు సమాజం పట్ల అవగాహన కల్పించినప్పుడు పిల్లలు బాధ్యతగల పౌరులుగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. సమాజంలో అభాగ్యుల పట్ల ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని సూచించారు. చిన్నారుల మానసిక వ్యక్తిత్వ వికాసానికి తమ పాఠశాలలో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల సిఏఓ ఏ.శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్, ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్, పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలోని అనాథలకు నాగార్జున స్కూల్ విద్యార్థులు నిత్యావసర వస్తువులను అందజేసినట్లు మీర్‌పేట్ నాగార్జున స్కూల్ విద్యా సంస్థల చైర్మెన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి తెలిపారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్‌లో ఉన్న మాంటిసోరి ఐఐటీ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు బడంగ్‌పేట్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలో ఉన్న అనాథలకు నాగార్జున స్కూల్ విద్యార్తులు 10 క్వింటాళ్ల బియ్యం, 60కిలోల కంది పప్పు, 30కేజీల వంట నూనెను విరాళంగా అందజేశారు. నాగార్జున స్కూల్ విద్యా సంస్థల చైర్మెన్ విఠల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఇటీవల పాఠశాలలో చారిటీ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు,పెద్దలు తమ జన్మదిన వేడుకలను అనాథ ఆశ్రమంలో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల సీ.ఏ.ఓ, ఏ.శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్.రాజ శేఖర్,ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు గిరి, పాఠశాల ప్రిన్సిపల్ డి.మహేష్, ఇంచార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నూతన శఖానికి నాంది స్వాతంత్ర్య దినోత్సవం

• ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ- నాగోల్

స్వాతంత్ర దినోత్సవం ప్రతి భారతీయ పౌరునికి నూతన శఖానికి నాంది పలుకుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసగుప్త అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ.. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యం కింద సంవత్సరాల తరబడి అనుభవించిన బానిసత్వంతో 15 ఆగస్టు 1947 న విముక్తి పొంది కొత్త జీవితాన్ని ఆరంభించిందన్నారు. స్వాతంత్రం పొందడం అంత తేలికైన పని కాదని.. మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, లాలా లజపతిరాయ్, లాల్ బహుదూర్ శాస్త్రి, రాణీ లక్ష్మీబాయి, బాలగంగాధర్ తిలక్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లాంటి వారి నిస్వార్థ కృషితో వచ్చిందన్నారు. దేశ ప్రజలు తమ సొంత భూమిలో బానిసలుగా పని చేస్తూ, అణిచివేత, హింసకు గురికావడం తట్టుకోలేక స్వాతంత్ర సమరానికి దారి తీసిందని వివరించారు.

స్వాతంత్ర ప్రయాణంలో కీలక భాగమైన భారతీయ స్వాతంత్ర బిల్లును బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదించి భారతదేశానికి స్వాతంత్రం ప్రకటించడం, జవహర్లాల్ నెహ్రూ భారతదేశానికి మొదటి ప్రధానమంత్రిగా ప్రమాణం స్వీకారం చేశారని గుర్తుచేశారు. స్వాతంత్ర సమరయోధుల నిరంతరం, నిశ్చయాత్మకమైన సంవత్సరాల పాటు అహింసాత్మక ప్రయత్నాలతో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. అప్పటినుండి జాతీయ జెండాను ఎగరవేయడం, సమరయోధులను స్మరించుకోవడం సాంప్రదాయకమైన నృత్యాలు, కసరత్తులు, పోరాటం, జాతీయ గీతాలను ఆలపించడం మొదలైన వాటితో భారతదేశం అంతటా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటారని అన్నారు.

గుర్రంగూడ చౌరస్తాలో

నో సిగ్నల్





- జన సంచారం ఉన్న ప్రాంతం కావడంతో నిత్యం ప్రమాదాలు
- తీవ్ర గాయాలు, మృత్యువాత పడుతున్న ప్రజలు, విద్యార్థులు
- త్వరగా ట్రాఫిక్ పోలీస్, సిగ్నల్ లైట్ ఏర్పాటు చేయాలని కోరుతున్న స్థానికులు



నవతెలంగాణ- నాగోల్

నాగార్జున సాగర్ హైవే మీద ఉన్న గుర్రంగూడ చౌరస్తాలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో పేరున్న ఇంజినీరింగ్, కాలేజీ, స్కూల్స్, వ్యవసాయ కూలీ రైతులు ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలతో రాకపోకలు జరుపుతుండడంతో ట్రాఫిక్ రద్దీ నెలకొంటుంది. ట్రాఫిక్ పోలీస్, సిగ్నల్స్ లేకపోవడంతో పాటు అనువైన చోట కాకుండా కొంత దూరంలో ఎగువ, దిగువ ప్రాంతంలో యూటర్న్ ఏర్పాటు చేయడం పట్ల గుర్రంగూడ నుండి ఇబ్రహీంపట్నం వైపు వెళ్లేవారు.. గుర్రంగూడ నుండి బీఎన్‌రెడ్డి వైపు వెళ్లే వారు యూటర్న్ తిరిగి రావడానికి సమయం పడుతుంది. దీంతో వాహనదారులు రాంగ్ రూట్లో వెళ్లడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఎంతోమంది ప్రాణాలు కోల్పోగా, మరి కొంతమంది తీవ్ర గాయాలకు గురై ఆస్పత్రుల్లో చేరుతున్నారు.

ప్రతి వారంలో 3, 4 ప్రమాదాలు..

ప్రధానంగా యూటర్న్ ఎగుడు దిగుడు మార్గంలో ఉండడం పట్ల ప్రతి వారంలో కనీసం 3, 4 ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. సాయంకాల సమయంలో చీకటి పడిందంటే చాలు ఆ దారి గుండా వెళ్లాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని తీవ్ర భయాందోళనకు గురవుతూ వెళ్లాల్సి వస్తుందంటూ గుర్రంగూడ కూడలి పరిసర ప్రాంతాల కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గడిచిన రెండు రోజుల కిందట యాక్సిడెంట్‌లో ఒక వ్యక్తి మృతి చెందగా, మృతుని తల్లి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో ఓ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నట్లు తెలిసింది. అదేవిధంగా బుధవారం ఉదయం ఓ స్కూల్ పిల్లాడు తీవ్రంగా గాయాలపాలయ్యాడు. బాలాపూర్ మండలం గుర్రంగూడ చౌరస్తా మీర్‌పేట్ పోలీస్ పరిధిలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా కేవలం యూ టర్న్ మాత్రమే ఉండటంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. యూటర్న్ మార్చి గుర్రంగూడ చౌరస్తాలో సిగ్నల్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్న లాభం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సబ్ పోలీస్ స్టేషన్ లేదు..

ఇక్కడ సబ్ పోలీస్ స్టేషన్ కూడా లేదు. రోజు ఒక యాక్సిడెంట్ తో ప్రజలు మృత్యువాత పడుతున్నారు. మరికొందరు తీవ్ర, స్వల్ప గాయాలతో బయట పడుతున్నారు. ఇక్కడ ఎంవీఎస్ఆర్, స్ఫూర్తి, సీవీఆర్, శ్రీ హిందూ వంటి పేరున్న ఇంజనీరింగ్ కాలేజీలు ఉండటంతో వాహనాల సంచారం ఎక్కువ ఉంది. ఇసుక టిప్పర్ లారీలు కూడా విపరీతంగా తిరుగుతూ ఉంటాయి. వీధి దీపాలు వెలగడం కూడా వెలగడం లేదు. దీనికి తోడు రాత్రి వేళల్లో ట్రాన్స్‌జెండర్ల సమస్య కూడా ఉందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు స్పందించి గుర్రంగూడ ప్రధాన కూడలిలో సిగ్నల్ ఏర్పాటు చేసి, ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని నియమించాలని పలువురు కోరుతున్నారు.

సిగ్నల్ ఏర్పాటు కోసం గతంలో ఏసీబీని కలిశాం..

ఇప్పుడే కాదు గతంలో కూడా సిగ్నల్ ఏర్పాటు చేయాలని అప్పటి ఏసీబీ ని కలిశాం. కానీ రాజకీయ నాయకుల స్వలాభం కోసం సిగ్నల్ వ్యవస్థను ఆపడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు గమనించి.. ఇక్కడ సిగ్నల్ ఏర్పాటు చేస్తే ఎంతోమంది ప్రాణాలను కాపాడిన వారు అవుతారు.



- ఎం. రాఘవేంద్రరావు, టీచర్స్ కాలనీ గుర్రంగూడ

యూటర్న్‌లు అనువుగా లేక రాంగ్ రూట్‌లో వెళ్తున్నారు..

గుర్రంగూడ నుంచి బీఎన్‌రెడ్డి నగర్ వైపు వెళ్లడానికి మరియు గుర్రంగూడ నుండి ఇబ్రహీంపట్నం వైపు వెళ్లాలంటే సంబంధిత అధికారులు ఏర్పాటు చేసిన యూటర్న్ లు వాహనదారులకు అనువుగా లేవు. దీంతో రాంగ్ రూట్లో వెళ్లడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోగా.. కొంతమంది తీవ్ర గాయాలపాలై లక్షల రూపాయలు ఖర్చులు పెట్టి ప్రాణాలను కాపాడుకున్నారు. గతంలో ఈ ప్రమాదాలపై సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్న ఏ మాత్రం ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి గుర్రంగూడ ప్రధాన కూడలిలో సిగ్నల్, ట్రాఫిక్ పోలీసులును ఏర్పాటు చేయాలి.



- కె. సుధాకర్ రెడ్డి, టీచర్స్ కాలనీ గుర్రంగూడ

నిత్యం ప్రమాదాలే జరుగుతున్నాయి..

ప్రతినిత్యం సాగర్ కాంప్లెక్స్ నుండి ఇంజాపూర్ వరకు ఏదో ఒక రకంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో ఎంతో మంది ప్రాణాలను కోల్పోగా మరి కొంతమంది స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడుతున్నారు. దీనికి ప్రధాన కారణం కూడా ప్రధాన కూడలిలో సిగ్నల్ వ్యవస్థ లేకపోవడం. సంబంధించిన అధికారులు ఏర్పాటు చేసిన యూటర్న్ వాహనదారులకు సులువుగా లేకపోవడం. యూటర్న్ వరకు తిరిగి వచ్చేందుకు సమయం పడుతుందని చాలా మంది రాంగ్ రూట్లో వెళుతున్నారు. ఇలా ఎన్నో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.



- వెంకట్ రెడ్డి, గుర్రంగూడ

ప్రభుత్వ

పాఠశాలలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి



చెన్నోజు శ్రీనివాసులు

నవతెలంగాణ - హస్తినాపురం


ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మెన్ చెన్నోజు శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ నిలయాలు అయినటువంటి గురుకుల పాఠశాలలో నాసిరకం, నాణ్యతలేని ఆహారం, దుర్గంధపూరితమైన పరిసరాలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీంతో వేలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చికిత్స అందక పాము, తేలు, దోమ కాట, విష జ్వరాలు, ఫుడ్ పాయిజనింగ్ అని తెలియక భయాందోళనలతో విద్యార్థుల ప్రాణాలు పోతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని మండిపడ్డారు. విద్యారంగంలో నాణ్యతా ప్రమాణాలు పాటించి.. పేద విద్యార్థులకు సరియైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. వసతి గృహాలను మొదలు కొని ప్రతి ప్రభుత్వరంగ పాఠశాలలో జరుగుతున్న పలు పరిణామాల దృష్ట్యా ప్రభుత్వం కలుగజేసుకొని వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా గురుకుల పాఠశాలలో ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని శ్రీనివాసులు కోరారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వినతి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా బాలాపూర్ నుండి చాంద్రాయణగుట్ట మీదుగా బాలాపూర్ గణేషుడు కొలువుదీరనున్న నేపథ్యంలో రోడ్డు అస్తవ్యస్తంగా, గుంతల మయంగా ఉన్న రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ హైదరాబాద్ ఇంచార్జి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, అదే విధంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి వినతి పత్రం అంద జేసినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం మేయర్ మాట్లాడుతూ గతంలో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టినా వర్షాలు రావడం వలన రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందన్నారు.అందుకు బీటీ రోడ్డుకు బదులుగా సీసీ రోడ్డు వేసి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, కమిషనర్ ఆమ్రపాలిలు సానుకూలంగా స్పందించారని మేయర్ తెలిపారు.





సురభి పార్క్‌లో మొక్కలు నాటిన కార్పొరేటర్



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కేడి నగర్ సురభి పార్క్‌లో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి బుధవారం మొక్కలు నాటారు. పార్కులోకి వచ్చే కాలనీవాసులు విశ్రాంతిగా కూర్చునేందుకు కార్పొరేటర్ సొంత నిధులతో పార్కులో సిట్టింగ్ బెంచీలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ సృష్టిలో మనుషులే కాదు సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛమైన గాలి, నీరు కావాలన్నారు. గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలంటే కచ్చితంగా మొక్కలను నాటాలని సూచించారు.

తర్వలోనే పార్క్ అభివృద్ధికి, కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రఘురాం నేత, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కాలనీ ప్రతినిధులు సుధాకర్ రెడ్డి, శ్రీధర్ రావు, అమరేందర్ రెడ్డి, కృష్ణారావు, కాంతారావు, వెంకట్ రమణ, సోమిరెడ్డి, నారాయణ, అమర్నాథ్, నారాయణరెడ్డి, శ్రీనివాసరావు, పవన్ కుమార్, రామచంద్రమూర్తి, శేషప్ప తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిల పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

• ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ - నాగోల్

నిరుపేద అమ్మాయిల పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత ఇస్తున్నట్టు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త తెలిపారు.హైదరాబాద్‌లోని నాగోల్‌లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో రామంతపూర్ డివిజన్‌కు చెందిన నాను ప్రకాశ్, సుజాతల కుమార్తె సోనీ వివాహం కోసం సహాయం చేయాలని కోరుతూ బుధవారం ఉప్పల శ్రీనివాస్ గుప్తను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పందించిన ఉప్పల శ్రీనివాస గుప్త వారి ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకుని.. వెంటనే అమ్మాయి తల్లీదండ్రులకు మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులను అందజేశారు.

అదేవిధంగా కామారెడ్డి జిల్లా పల్వంచ మండలం సింగాయి పల్లి గ్రామానికి చెందిన జోడీ రామాగౌడ్ నర్సవ్వ దంపతుల కుమార్తె వెంకట లక్ష్మీ వివాహానికి పూస్తే, మట్టెలు, చీర, గాజులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక పేద కుటుంబాలకు చెందిన వారికి పూస్తే, మట్టెలు ,చీర, గాజులను అందజేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు కుమార్, నగేష్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



13

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

గురువారం | ఆగస్టు 15, 2024 | www.navatelangana.com

ధర్నాల ఫలితమే డివిజన్ అభివృద్ధికి అధికారుల సహకారం

నవతెలంగాణ-నేరేడ్ మెట్

పది నెలలుగా ఎన్నో మెమోరాండంలు ఇచ్చి, ధర్నాలు చేసి, పదేపదే జోనల్ కమిషనర్ ఆఫీస్ చుట్టూ తిరగగా, మేయర్ ని కూడా కలిసి డివిజన్ పరిస్థితిని వివరించి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ని కూడా కలిసి మౌలాలి సమస్యలు వివరించగా, వారంలో రెండుసార్లు జోనల్ కమిషనర్ రవికుమార్‌ను ఒకసారి మౌలాలి కార్పొరేటర్ గా తాను, మరొకసారి గున్నాల చంద్రశేఖర్ యాదవ్ పట్టు వదలని విక్రమార్కుడిలా అధికారులను చుట్టూ పదేపదే తిరిగి కలవగా వచ్చిన కృషి ఫలితమే మౌలాలి డివిజన్ అభివృద్ధికి అధికారుల సహకారమని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ అన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ జోనల్ కమిషనర్ రవికుమార్ ని కలవడంతో 30 ప్రతిపాదనలకు, 11 ప్రతిపాదనలు ప్రాధాన్యత క్రమంలో ఆ రోడ్ల పరిస్థితిని వివరించగా, చివరకు బుధవారం ఐదు శాంక్షన్ లు ఇవ్వడం జరిగిందని, సుమారు రూ. 2 కోట్ల 20 లక్షలతో మారుతీ నగర్ మెయిన్ రోడ్డు సుమారు రూ. 1 కోటి 20 లక్షలు, గాయత్రి నగర్ లక్షలు సాయిబాబా టెంపుల్ రోడ్డు రూ. 27 లక్షలు, ద్వారకామయి కాలనీ రోడ్డు, విఘ్నేశ్వర కాలనీ రోడ్డు, సుధా నగర్ కాలనీ రోడ్డు శాంక్షన్ లు ఇవ్వడం జరిగిందన్నారు. మిగతా 6 రోడ్లు కూడా ఈ నెల చివర్లో ఇస్తామని చెప్పారున్నారు. కమిషనర్‌కు, ఎంపీకి మేయర్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు.

విద్య వైద్య సేవలు మెరుగుపర్చడమే లక్ష్యంగా కృషి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

నవతెలంగాణ-సిటీబ్యూరో



విద్య ,వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం నల్లకుంట హైదరాబాద్ ఫీవర్ ఆస్పత్రిని, బండ్లగూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో డెంగ్యూ కిట్ లు, ఎలిజా, ఆర్ డి ఎస్ తగినంత ఉన్నాయా, రోజుకు ఎన్ని టెస్ట్ లు నిర్వహిస్తున్నారు అని ఫార్మసి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఫీవర్ ఆస్పత్రి లో ఐస్ సియు వార్డ్,ఫార్మసీ, హాజరు రిజిస్టర్, ఫార్మసీ లో మందుల నిల్వలను పరిశీలించారు. వార్డులను సందర్శించి రోగులను పరామర్శించారు. ఆరాంఘడ్ శివరాంపల్లి కి చెందిన ఎస్ హర్షిత్ రెడ్డి వైరల్ ఫీవర్ తో ఆసుపత్రిలో బాధపడుతున్న ఎస్.హర్షిత్ రెడ్డి ఆరోగ్యం గురించి కలెక్టర్ అడుగగా ఆమె అమ్మమ్మ బాబు జ్వరంతో బాధపడుతున్నాడని ప్రయవేటు ఆస్పత్రిలో చూపించగా జ్వరం తగ్గనందున ఫీవర్ ఆస్పత్రిలో చేర్పించడం జరిగిందని బాబు తండ్రి లేడని కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ ఆమెను ఓదారుస్తూ అధైర్య పడవద్దని త్వరలో బాబు కోలుకుంటాడని, ఆస్పత్రిలో అతనికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బండ్లగూడ పట్టణ ప్రాథమిక ఆస్పత్రిని సందర్శించి ఆపరేషన్ థియేటర్, డ్రెస్సింగ్ రూమ్, ఫార్మసిని సందర్శించారు. ఆన్‌లైన్‌లో మందుల వివరాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రజల కుండా ఆస్పత్రి సిబ్బంది వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య సేవలను మెరుగు పర్చడమే లక్ష్యంగా కృషి చేస్తుందని అన్నారు. వైద్య, విద్య రంగాలలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్, ఫీవర్ ఆస్పత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ జయ శ్యామ్, వైద్యులు తదితరులు పాల్గొన్నా

ముగిసిన ఏఐఎస్‌జీఈఎఫ్ కౌన్సిల్ సమావేశాలు



- **తెలంగాణ ఉద్యోగుల సమస్యలపై పలు తీర్మానాలు..ఆమోదం**

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(ఎఐఎస్‌జీఈఎఫ్) నేషనల్ కాన్ఫరెన్స్ సుభాష్ లంబాజీ, ప్రధాన కార్యదర్శి కుమార్ అధ్యక్షతన జరిగిన నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశాలు బుధవారం టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) సమక్షంలో ముగిశాయి.

పలు అంశాలపై తీర్మానం

- కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి.. పాత పెన్షన్ విధానం అమలు చేయాలి
- పెండింగ్‌లోని నాలుగు డీఏలనును వెంటనే విడుదల చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ, ఉద్యోగుల నిధులతో హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, తద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రయివేట్ ఆస్పత్రుల్లో నగదు రహిత చికిత్స పొందడానికి ఉద్యోగులకు హెల్త్ కార్డుల జారీ చేయాలి
- పీఆర్సీ-2024 వెంటనే అమలు చేయాలి
- అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ, లైబ్రరీ, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు 010 ద్వారా జీతభత్యాలు అమలు చేయాలనీ,
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలి.
- ఉద్యోగుల ప్రత్యేకమైన పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలి.
- గత ప్రభుత్వం ఉత్తర్వులను సవరించి..టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ ఉద్యోగులకు ఇండ్ల స్థలాల కేటాయించాలి
- ఈ కుబేక్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లు క్లియరెన్స్ చిరునామా, పాత చెల్లింపు పద్ధతిని పరిగణించాలి
- ఉద్యోగుల ఫిర్యాదులను పరిష్కరించడానికి రాష్ట్ర, జిల్లా స్థాయిలలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్స్ ఏర్పాటు చేయాలి
- పింఛనుదారుల ఫిర్యాదులు, అవసరాలను నిర్వహించడానికి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు
- ఉద్యోగులకు ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని 10 లక్షల వరకు పెంచాలని తీర్మానం
- భారతీయ నాగరిక్ సురక్ష్ సంహిత, భారతీయ సాక్ష్యా అధినియంలో కొత్తగా చేర్చబడిన ఉద్యోగులు, కార్మికులు, రైతుల చట్టబద్ధమైన హక్కులకు విరుద్ధమైన సెక్షన్లను రద్దు చేయాలని టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) జాతీయ కార్యవర్గం ముందు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా..ఆమోదించింది.

కోర్టువాయిదాలకు వెళ్లని నలుగురిపై అరెస్టు వారెంట్లు..

- **ఇద్దరు అరెస్టు... ఒకరు మృతి మరొకరు జైలులో .**
- **అరెస్టయిన వ్యక్తిని విచారించగా ఆసక్తికర విషయాలు వెలుగులోకి..**

నవతెలంగాణ-బేగంపేట్..



చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చి కోర్టులో వాయిదాలకు హాజరు కాని నలుగురు నేరస్తులపై పోలీసులు నాల్బెయిలబుల్ వారంట్లు జారీ చేశారు. వారిలో జార్ఖాండ్‌కుచెందిన ఆరమ్ ఆలమ్, బిహార్‌కు చెందిన దీపక్ యాదవ్, నిజామాబాద్‌కు చెందిన బొమ్మకంటి ప్రదీప్ గౌడ్, అక్షయ్ చంద్రశేఖర్‌లపై అరెస్టు వారెంట్లుజారీ అయ్యాయి. వీరిలో ఆరమ్ ఆలం, దీపక్ యాదవ్‌లను పోలీసులు అరెస్టు చేశారు.

కాగా కాచిగూడలో జరిగిన ఓ చోరీకేసులో పట్టుబడిన బొమ్మకంటి ప్రదీప్ గౌడ్ చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తుండగా, అక్షయ్ చంద్రశేఖర్ అనారోగ్యంతో మరణించినట్టు పోలీసులు ధృవీకరించారు.

24 ఏండ్లకు ఆరమ్ ఆలవమ్‌ను కుటుంబ సభ్యులకు కార్ఖానా పోలీసులు అప్పగించారు. ఎన్బీ డబ్ల్యూ కేసులో అరెస్టు అయిన ఆరమ్ ఆలమ్ కార్ఖానా పోలీసుస్టేషన్ పరిధిలో 2019లో జరిగిన ఓ చోరీ కేసులో అరెస్టు అయి జైలుకు వెళ్లాడు. తరువాత మూడేండ్ల జైలు శిక్ష అనుభవించిన ఆలమ్ కరోనా తరువాత బెయిల్‌పై బయటకు వచ్చి క్లాక్ టవర్ ఫుట్‌పాత్‌పై ఉంటూ తిరిగి చోరీలకు పాల్పడుతున్నాడు. కాగా బెయిల్‌పై బయటకు వచ్చిన అతడు తిరిగి కోర్టు వాయిదాలకు హాజరు కాకపోవడంతో అతనికి పోలీసులు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. ఆలమ్ కోసం సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద వెదికినా అతని ఆచూకీ లభించలేదు. దీంతో అనేక కోణాల్లో ప్రయత్నించిన పోలీసులు చివరకు ఆలమ్కు బెయిల్ కోసం స్యూరిటీ ఇచ్చిన వ్యక్తి గురించి వాకబు చేయగా, చిలకల గూడకు చెందిన రౌడీషీటర్ భాగ్య రాజ్ అనే వ్యక్తి ష్యూరిటీ ఇచ్చినట్లు గుర్తించారు. అతడు ఇచ్చిన సమాచారంతో కుత్బుల్లాపూర్ ద్వారకాపురి కాలనీలో ఉన్న ఆరమ్ ఆలవమ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా అతడు పలు ఆసక్తికర విషయాలు వెల్లడించాడు.

12 ఏండ్ల వయస్సులో ఇంటినుంచి పారిపోయి సిటీ కి చేరిన ఆరమ్ ఆలమ్...

నిందితుడు ఆరమ్ ఆలమ్ (24) అసలు పేరు సుందర్ ఆలమ్. ఇతని తండ్రి చిమన్‌రావు లచ్చయ్య ఆలం ఆర్మీలో రిటైర్డ్ లాన్స్ నాయక్ కాగా తల్లి రీనా ఆలమ్ మహారాష్ట్ర పోలీసు డిపార్టుమెంట్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందారు. వీరి సొంతూరు మహారాష్ట్ర గడ్చిరోలీ జిల్లాలోని ఆహెరి(ఐరీ) గ్రామం. ఉద్యోగ రిత్యా వీరి కుటుంబం జార్ఖాండ్ రాష్ట్రం రాంచి కివెళ్లాడు. రాంచిలో ఆర్మీ స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న ఆరమ్ ఆలమ్ చెడు వ్యసనాలకు అలవాటు పడి సిగరేట్ కాల్చాడు.ఇంటికి వెళ్లాక ఆరవమ్‌ను వాళ్ల నాన్న తీవ్రంగా మందలించడమే కాకుండా కొట్టాడు. దీంతో భయపడిపోయిన ఆరమ్ ఇంటినుంచి రాంచిలో రైలెక్కి సికింద్రాబాద్‌లో దిగాడు. .ఓ హోటల్లో పనిచేయడం ప్రారంభించాడు. తరువాత పని కోసం ఎక్కడ తిరిగినా ఎవ్వరూ పని ఇవ్వకపోవడంతో చిన్ని చిన్న హోటళ్లలో పనిచేసి రాత్రి సమయాల్లో క్లాక్ టవర్ వద్ద ఫుట్‌పాత్‌పై పడుకునే వాడు. ఆ సమయంలో ఇతని లాగే ఇంటి నుంచి పారిపోయి వచ్చిన వారుఅక్కడే ఉండటంతో వారితో పరిచయం ఏర్పడింది. అందులో కొందరు డబ్బుల కోసం చోరీలకు పాల్పడుతుండటం చూసిన ఆలమ్ తాను కూడా వారితో కలిసి చోరీలు చేయడం మొదలు పెట్టాడు. తన తల్లి దండ్రులు పోలీసు డిపార్టుమెంట్‌లో ఉన్నందున కుటుంబ పరువు తీయకూడదని తన పేరును ఆరమ్ ఆల వమ్‌గా మార్చుకున్నట్లువెల్లడించాడు. తుకారాంగేట్, మార్కెట్ పీఎస్, గోపాలపురం ,కార్ఖానా, బేగంపేట పోలీసుస్టేషన్ల పరిధిలో దొంతనాలు చేసి జైలుకు వెళ్లాడు. కార్ఖానా పోలీసుస్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడి 2 ఏండ్ల 5 నెలల పాటు జైలు శిక్ష అనుభవించి జైలులో పరిచయమైన చిలకలగూడకు చెందిన రౌడీషీటర్ బాగ్యరాజ్ ష్యూరిటీతో బెయిల్‌పై బయటకు వచ్చాడు. ఆలమ్ తన పూర్తి సమాచారాన్ని పోలీసుల ముందు వెల్లడించడంతో దీనిపై కార్ఖానా పోలీసులు ఆరా తీశారు. 12 ఏళ్ల క్రితం ఆరమ్ ఇంటి నుంచి పారిపోయిన సమయంలో ఆహెరి పోలీసుస్టేసన్లో అతని తండ్రి ఫిర్యాదుచేయగా మిస్సింగ్ కేసు నమోదు అయింది. దీంతో పోలీసులు ఆహెరీ పోలీసులు ఇచ్చినసమాచారంతో ఆరమ్ కుటుంబ సభ్యులకు ఆరమ్ ఆచూకీ కోసం సమాచారం అందించారు. పోలీసులు వీడియో కాల్ చేయగా, చిమన్రావు ఆలమ్ ఆరవమ్‌నుగుర్తించి తన కొడుకు అని నిర్ధారించాడు. దీంతో ఆరమ్ తల్లిని కార్ఖానా పోలీసులు సికింద్రాబాద్‌కు రప్పించి ఆరమ్ను ఆమెకు చూపించారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది

నవతెలంగాణ - బంజారాహిల్స్

హైదరాబాద్‌లో చౌకైన,పర్యావరణానికి అనుకూలమైన, విలాసవంతమైన ప్రయాణాలను అందించేందుకు వోల్టా ఓహెచ్‌ఎమ్ ఆటోమోటివ్ భాగస్వామ్యనికి సిద్ధమైనట్టు వోల్టా,రైడ్ బుకింగ్ యాప్ వ్యవస్థాపకుడు షషికాంత్ కనపర్తి,ఓహెచ్‌ఎమ్ ఆటోమోటివ్ నిర్మల్ రెడ్డి లు ప్రకటించారు. భాగస్వామ్యం అనంతరం ఇరు సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ... వినూత్న రైడ్-హైలింగ్ యాప్,ఓహెచ్‌ఎమ్ ఆటోమోటివ్‌తో కలిసి కొత్త వ్యూహాత్మక భాగస్వామ్యం కావడం ఈ భాగస్వామ్యం ద్వారా అందరికీ విలాసవంతమైన,సౌకర్యవంతమైన,పర్యావరణ అనుకూల రవాణా సేవలను అందించడం లక్ష్యం అన్నారు. ముఖ్యంగా,ఎయిర్‌పోర్ట్‌కి కేవలం రూ. 799 నుండి ప్రారంభం అయ్యే రైడ్‌లు అందుబాటులో ఉన్నాయనీ అదనంగా,వోల్టా ఓహెచ్‌ఎమ్ నగరంలో సులభమైన స్థానిక రైడ్‌లను జీఎమ్ఆర్ అనుమతించిన ఎయిర్‌పోర్ట్ సిటీ సేవల కోసం,అంతర్గత నగర రవాణా కోసం ఓహెచ్‌ఎమ్ ఎలక్ట్రిక్ క్యాబ్‌లను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కరుణాకర్ రెడ్డి తెలిపారు. 600 కంటే ఎక్కువ వాహనాలతో,ఓహెచ్‌ఎమ్ పర్యావరణ హిత రవాణా పరిష్కారాలను అందించడంతో ఈ ఎలక్ట్రిక్ క్యాబ్‌లు సౌకర్యవంతమైన సీట్లు, శుభ్రమైన వాతావరణంతో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, ప్రయాణికులకు సేవలను అందిస్తు హైదరాబాద్‌లో రవాణా విధానంలో మార్పు తీసుకురవడంతో పాటు వోల్టా,ఓహెచ్‌ఎమ్ కలిసి అందించే ప్రయాణాలు సౌకర్యవంతంగా విలాసంగా మాత్రమే కాకుండా,పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయనీ అందుబాటు ధరల్లో రవాణా రంగంలో కొత్త మార్పుని తీసుకురావడమే తమ లక్ష్యమనీ సంస్థ సీఈవో రాజా విక్రమ్ తెలిపారు.



భారత ప్రధాని నరేంద్ర మోడీ హర్ ఘర్ తిరంగ పిలుపు మేరకు ఐ ఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి బుధవారం త్రివర్ణ పతాకాన్ని డివిజన్‌లోని పలు కాలనీలలో పంచారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ. తమ ఇంటి పై జాతీయ జెండా ఎగురువేయాలని కోరారు. కార్యక్రమంలో గవర్నమెంట్ ప్రెస్ కాలనీ దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు శంకర చారి, ఐ ఎస్ సదన్ డివిజన్ ప్రెసిడెంట్ గిరిధర్ రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ–చంపాపేట్

జంధ్యాల పాపయ్య శాస్త్రి ప్రతి కవితా కరుణ రస ప్రధానమే



నవతెలంగాణ-కల్చరల్


జంధ్యాల పాపయ్య శాస్త్రి ప్రతి కవితా కరుణ రస ప్రధానమే నని కరుణశ్రీ గా అయన సార్థక నామధేయుడు అని రాష్ట్ర శాసన సభ తొలి సభాపతి ఏస్. మధుసూదనా చారి అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా మారుతీ కళా వేదిక పై ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా జంధ్యాల పాపయ్య శాస్త్రి యాది లో సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా మధుసూదనాచారి పాల్గొని మాట్లాడుతూ పాపయ్య శాస్త్రి రచించిన పుష్ప విలాపం మధుర గాయకుడు ఘంటసాల గానంతో జగద్విఖ్యాతి పొందిందన్నారు. అయన రాసిన పలు కావ్యాలు కుంతీ కుమారి అరుణశ్రీ తెలుగు సాహితీ సంపద అని వివ రించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై గాయకుడు త్రినాథ రావు పుష్ప విలాపం లోని పద్యాలు ఆలపించారు కళా పోషకుడు వెంకట రెడ్డి పాల్గొన్నారు

గాయని సాయి పావని భర్తకు టీసీడబ్ల్యూ సొసైటీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ గాయని సాయి పావని భర్త ఎర్రోళ్ల సురేష్ గత కొన్ని నెలలుగా మెదడు పోటు వ్యాధి తో కోమా లో వున్నారు. అయన వైద్య పరంగా చికిత్స కోసం తెలంగాణ కల్చరల్ వెల్ఫేర్ సొసైటీ (టి సి డ బ్లు ఏస్) ముందుకు వచ్చి త్యాగరాయ గాన సభ లో సంగీత కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంలో పలువురు సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు గాయనీ గాయకులు తో పాటు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ సామాజిక కార్యకర్త గణేష్ పటేల్ విరాళాలు ప్రకటించగా గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి హల్ ఉచితం గా అందజేశారు. ఈ మేర కు వచ్చిన విరాళాలో కొందరు నేరుగా సాయి పావని కి అందజేయగా మొత్తం ఆమెకు లక్షా నలభై వెలు అందినట్లు సొసైటీ నిర్వాహకురాలు ప్రముఖ గాయని ఆమని వొక ప్రకటనలో తెలిపారు అదే సమయం లో కిడ్నీ వ్యాధి తో బాధ పడుతున్న నల్గొండ కు చెందిన కళా కారుడు వెంకటేష్ కు వసూలు ఇన విరాలాలలో మానవత దృకథం తో ఇరవై వెలు రూపాయలు అందజేశామని ఆమె వివరించారు

కలం ఆయుధంగా బ్రిటిష్ పాలనను ధిక్కరించిన గరిమెళ్ళ



నవతెలంగాణ-కల్చరల్

కలాన్ని ఆయుధం గా తన రచనలు తో బ్రిటిష్ పాలనను ధిక్కరించిన గరిమెళ్ళ సత్యనారాయణ సాహితీ యోధుడు అని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై ఎందరో మహానుభావులు కార్యక్రమంలో భాగంగాజాతీయ కవి గరిమెళ్ళ సత్యనారాయణ యాదిలో సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా దామోదర్ పాల్గొని నాడు దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ పిలుపు అందుకొని తమ సాహిత్యంతోను నిరసన లతో నాటి దొరల పాలన పై పోరాటం చేశారని గుర్తు చేశారు వారి త్యాగాలు వృధా కాకూడదని దేశ ప్రజలు సమ భావం తో మెలగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రధాన ప్రసంగం చేసిన ప్రముఖ కవి పెద్దూరి వెంకట దాసు మా కొద్దీ తెల్ల దొరతనము అనే గీతం తో ప్రసిద్ధి కెక్కిన గరిమెళ్ళ జీవితాంతం దేశ స్వాతంత్ర్య కోసమే తపించారని వివ రించారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై సాహితీ కిరణం పత్రిక సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు గాయని రమణ కుమారి పాల్గొన్నారు



జీపీఎం స్వామి సేవలు మరువరానివి

- కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు ప్రతాప్

నవతెలంగాణ-కంటోన్మెంట్

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన నేత జీపీఎం స్వామి సేవలు మరువరానివని కాంగ్రెస్ నేత మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ అన్నారు. స్వామి 41 వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం కంటోన్మెంట్ ఒకటో వార్డ్ బోయిన్‌పల్లి చిన్న తోకట సంజీవయ్య నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ప్రతాప్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1972లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దామోదర సంజీవయ్య పేరిట సంజీవయ్య నగర్ ఏర్పడిందని... అప్పట్లో సంజీవయ్య నగర్ బస్తీ ఏర్పడడానికి జీపీఎం స్వామి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన చేసిన కృషి కారణంగానే సంజీవయ్య నగర్ పేద ప్రజలు నివాసం ఉండగలిగారన్నారు. ఇన్నేండ్ల చరిత్ర కలిగిన సంజీవయ్య నగర్‌లో నివసించే పేద లు రోడ్డు విస్తరణలో భాగంగా తమ నివాసాలను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సమస్యను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జంపన్న ప్రతాప్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో పాటు కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్, డీపీఎం అశోక్, మానవరావు ,హరికృష్ణ ,తీరత్ కుమార్, వరప్రసాద్ ,యాదయ్య ,బిఎల్ వెంకటేష్ ,ఎన్ కుమార్, ధనరాజ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వర గోవిందం పాటలు మధురానందం



నవతెలంగాణ-కల్చరల్

వయస్సు తో సంబంధం లేదు పాటలు పాడాలనే ఆసక్తి వుంటే చాలు స్వర గాయకుడు గోవింద రావు వారికి శిక్షణ ఇచ్చి వేదిక పై పాదించగలరు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై స్వర గోవిందం సంస్థ నిర్వహణ లో అరవై ఏళ్ళ జలజ ఘంటసాల గానం చేసిన గీతా శ్లోకాలు రాగ బద్ధం గా గోవింద రావు సంగీత సారథ్యం లో ఆలపించారు. లక్ష్మీ దేవి,సరోజ స్వరాజ్య లక్ష్మి పద్మావతి శైలజ వాణీ లతో పాటు సుందర రావు లు ఘంటసాల సహా గాయనులు తో పాడిన పాటలను పాడి శ్రోతలను అలరించారు. ప్రముఖ గాయకులు త్రినాథ రావు చంద్ర తేజ లు ముఖ్య అతిధులుగా పాల్గొని గాయనీ గాయకులు ను అభినందించి గోవింద రావు ఉత్తమ శిక్షణ ఇస్తూ కళాకారులుగా రూపొందిస్తున్నారు అని ప్రశంసించారు

అయోధ్య నగరంలో వాగ్దేవి వాయిద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్ట నిర్వహణలో జరిగిన జాతీయ స్థాయి నృత్య ప్రదర్శన లో హైదరాబాద్ నగరం నుంచి ప్రముఖ నాట్య గురువు తులసి శిష్య బృందం కూచిపూడి నాట్య అంశాలు తో అక్కడి ప్రేక్షకులను ముగ్ధులను చేశారు.



గృహిణి అదృశ్యం..



నవతెలంగాణ - ధూల్ పేట్

ఓ గృహిణి అదృశ్యమైన సంఘటన మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్ హాట్ ఇంద్ర నగర్ ప్రాంతానికి చెందిన జి అంకిత(37) గృహిణి. బుధవారం తెల్లవారు జామున ఇంట్లో నుండి బయటికి వెళ్లి ఎంతకీ తిరిగి రాలేదు. దీంతో కుటుంబీకులు స్థానికంగా రక్త సంభండులతో వాకాబు చేశారు. ఫలితం లేక పోవడం తో స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సేవలో సున్నం రాజమోహన్..



నవతెలంగాణ-ధూల్ పేట్

ప్రజా సేవలో సున్నం రాజమోహన్ చేస్తున్న సేవలు సుపరిచితమని చార్మినార్ నియోజకవర్గ ఎమ్మెల్యే మీరు జుల్ఫికర్ అలీ అన్నారు. పురానాపూల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజమోహన్ జన్మదిన సందర్భంగా డివిజన్లోని గొల్లకిడికి చిన్న బజార్ సన్నంగల్లి తదితర వార్డుల్లో మజిలీస్ నాయకులు పాల్గొని ఆయనకు పూలమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కబూతర్ ఖానా లో అభిషేక్ రాజ్ సెక్స్ అయినా ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో చార్మినార్ నియోజకవర్గ ఎమ్మెల్యే మీరు జుల్ఫికర్ అలీ, పత్తర్ గట్టి డివిజన్ డివిజన్ కార్పొరేటర్ సోహెల్ ఖాద్రి, మల్ల యోధుడు బోటిరాజు తదితరులు పాల్గొని రాజమోహన్ చే కేక్ కట్ చేయించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా పురానాపుల్ డివిజన్లో కార్పొరేటర్ సున్నం రాజమోహన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నాడని ఆయన కొనియాడారు. రాజమోహన్ కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు దగ్గరై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మజిలీ నాయకులు కార్యకర్తలు బస్తీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వర్గీకరణ అమలుకు ఎమ్మార్పీఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేయాలి..



● డా. పిడమర్తి రవి

నవతెలంగాణ-బంజరా హిల్స్

ఎస్సీ వర్గీకరనే లక్ష్యంగా ఏర్పడిన ఎంఆర్పిఎస్, ఉద్యమ సంస్థను మంద కృష్ణ మాదిగ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపక చైర్మెన్ అన్నారు. ఈ మేరకు పిడమర్తి రవి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వివిధ మాదిగ సంఘాలతో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరనే లక్ష్యంగా చేసుకొని ఆవిర్భవించిన ఎంఆర్పిఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని మందకృష్ణ మాదిగను కోరారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల ద్వారానే సుప్రీమ్ కోర్టు తీర్పు వచ్చింది కానీ మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాయని చెబుతూనే మరోపక్క బీజేపీ వల్లనే వర్గీకరణ సాధ్యమైందని ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్సా, కిషన్ రెడ్డి వల్లనే సాధ్యమైందని చెప్పడం వెనుక యావత్తు మాదిగ జాతిని మతవాద బీజేపీపార్టీ వైపు మళ్లించాలని ప్రయత్నిస్తున్నారు.

సుప్రీమ్ కోర్టు తీర్పును గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రంలో %ాాదీజణ% వర్గీకరణ ను అమలు చేస్తామని అవసరమైతే ఆర్డినెన్సు తీసుకొని వస్తామని నిండు అసెంబ్లీలో చెప్పడం జరిగింది. సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం ఇప్పుడు వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలంటే అది కాంగ్రెస్ గౌర్ణమెంట్ తోనే సాధ్యమని అది మరచిపోయి మంద కృష్ణ మాదిగ బిజేపి చుట్టూ తిరుగుతూ ఉంటే కాంగ్రెస్ పార్టీ ఎలా సహకరిస్తుందని పిడమర్తి రవి మంద కృష్ణను ప్రశ్నించారు. వర్గీకరణ అంశాన్ని నాన్చా కుండ వెంటనే తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ జరిగి దాని ఫలితాలు మాదిగలకు అందాలంటే మందకృష్ణ మాదిగ భేషజాలకు పోకుండా వెంటనే ఎంఆర్పిఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని డిమాండు చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మైసా ఉపేందర్,గడ్డ యాదయ్య మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ మాదిగ,బచ్చలకురా బాలరాజు, నాన్ ద్రు నర్సింగ్ రావు,చిలుక సంతోష్,రగమల్ల సుందర్,నక్క మహేష్ ,దేవరకొండ నరేష్,జోగు గణేష్,గుర్రం కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘ నాయకులు ప్యాకెల్టీపై దాడి చేయడం సరికాదు..

● (టీఈసీటీఏ)అధ్యక్షులు కేతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్

విద్యార్థులకు సమస్యలు తలెత్తితే పరిష్కరించడంలో మేమున్నాం మంటూ.. ముందు వరుసలో ముందుకు వచ్చే విద్యార్థి సంఘ నాయకులు ఎన్నో కళాశాలలో పరిష్కరించి, కృషిచేసిన వారు దుండిగల్ పరిధిలోని కళాశాలలో ఇటీవల సీట్ల విషయంలో చోటు చేసుకున్న పరిణామాలు వారు వ్యవహరించిన తీరు సరికాదని, అవగాహన కలిగిన వ్యక్తులు సమస్య పరిస్కారం దిశగా కృషి చేయవలిసిన విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లి తండ్రులతో కలిసి కళాశాలలో ఉపాధ్యాయుల (ఫ్యాకేల్టీ)లను భయభ్రాంతులను చేస్తూ వెంబడించి దాడికి ప్రయత్నించడం సరైన తీరు కాదని తెలంగాణ ఇంజనీరింగ్ కళాశాలల ఉపాధ్యాయుల అసోసియేషన్ అధ్యక్షుడు కేతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. అయన మాట్లాడుచు నాయకులు బాధితుల సమస్యలు పరిస్కారం కోసం వచ్చిన వారు సంయమనంతో సమస్య జటిలం కాకుండ సమన్వయ కర్తలుగా పరిస్కారం కనుగొనెలా వ్యవహరించాలని, విద్యార్థుల వారి తల్లిదండ్రుల ముందే అసహనంతో వ్యవహరించి చదువుకోసం వస్తున్న విద్యార్థులకూ ఏ మార్గదర్శకాలు సూచిస్తున్నట్లని తెలిపారు. ఇక సీట్ల విషయానికి వస్తే ముఖ్యంగా ప్రతి సంవత్సరం అల్ ఇండియా కాలేజీ టెక్నికల్ ఎడ్యుకేషన్ అనుమతులు వచ్చిన తరువాత దాని ఆధారంగా జేఎన్‌టీయూ లేదా యూనివర్సిటీ (ఎఫ్ఎఫ్‌సీ)ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ కళాశాలలో పరిశీలన చేసి నివేదిక సమర్పించిన తరువాత ఆపిలేట్ కమిటీ కాలేజీ రిపోర్ట్ బేస్ చేసుకొని ఇచ్చిన సీట్లు యధావిధిగా మేనేజ్మెంట్, కన్వీనర్ కోట ప్రకారం ప్రతి సంవత్సరం నిర్ణయిస్తారని కొన్ని సందర్భంలొ ప్రభుత్వం ఎన్‌ఓసీ ఇవ్వలేదు. అలానే మెట్జర్ సీట్లు ఈ సం ప్రభుత్వం మేనేజ్మెంట్ సీట్లు కొన్ని కాలేజీ లకు మాత్రమే ఇచ్చిందని కొన్నిటికి ఇవ్వలేదు యాజమాన్యం ప్రతి సంవత్సరం మేనేజ్‌మెంట్ సీటు ఇస్తుంది. అనుమతులు దానంతటా వస్తుంటాయని, కాబట్టి వారు దానికి సంబందించిన మెనేజ్‌మెంట్ కోటను భర్తీచేయడం జరుగుతుందన్నారు..



ప్రభుత్వం మెనేజ్‌మెంట్ కు అనుమతులు ఇవ్వక పోవడం వలన ఇబ్బందులు తలెత్తాయి...

ఈ సమస్య కారణంగా విద్యార్థులు తన కోరిక మేరకు అడ్మిసిషన్ కోల్పోవడం. అడ్మిషన్లు అంతటా అయిపోతున్న సమయంలో విద్యార్థులకు సరిఅయిన కాలేజీలో అడ్మిషన్ దొరుకుతుందన్న నమ్మకం లేకపోవడం.. కన్వీనర్ సీట్ల విషయంలో చాలా వేల సంఖ్యలో పేద విద్యార్థులు సీట్లు కోల్పోతారని, విద్యార్థులు భవిష్యత్‌లో స్టడీ హయ్యర్ ఎడ్యుకేషన్ చేయలేక పోతారని తెలిపారు. అంతే కాకుండ సీట్లు తగ్గి అధ్యాపకులు ఉద్యోగాలు కోల్పోవడం సైతం జరుగుతుందన్నారు.. ఎన్నో విషయాలు విద్యార్థు ల భవిష్యత్ భవితవ్యం ముడి పడినాయని, ప్రభుత్వం కొన్ని కాలేజీలకే కాకుండ అన్ని కళాశాలలకు సీట్లు ఇచ్చిన ట్లయితే సమస్య ఉండేది కాదని, విద్యార్థుల సమస్యలు జరిగే నష్టాన్ని గుర్తించి మొదట విద్యార్థుల సంఘ నాయకులు పరిష్కరించక పొగా వ్యక్తిగత దాడులు, ఇతరుల మనో భావా లను గాయపరిచే విధంగా చూడవలసిన భాద్యత విద్యార్థి నాయకులదేనని తెలిపారు.

ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అండగా నిలబడాలి



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ జేఎన్‌టీయూ సీఐటీయూసీ ఆటో స్టాండ్ ఎన్నికలు నిర్వహించటం జరిగింది. ఎన్నికల్లో సయ్యద్ జమీల్ అధ్యక్షులు, కే బాబు నాయక్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అనంతరం జరిగిన సమావేశంలో తెలంగాణ ఆటో డ్రైవర్స్ సీఐటీయూసీ యూనియన్ గౌరవాధ్యక్షులుగా నాలుగో డివిజన్ కార్పొరేటర్ బి.వెంకట రామయ్యని నియమించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం అందించటం హర్షణీయమని అన్నారు. అదే సందర్భంలో అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవలను అందిస్తూ అంతంత మాత్రమే జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్ల జీవన పరిస్థితులు సన్నగిల్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రమాదకరమైన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు చేయూతని ఇచ్చే విధంగా ఆర్థిక సహకారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరూ ఐకమత్యంగా క్రమశిక్షణతో నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూసీ జిల్లా నాయకులు ఎం శంకర్ కే. కృష్ణ నాయక్, యూనియన్ పూర్వ అధ్యక్ష కార్యదర్శులు ఏ.మహేష్ రెడ్డి ఏం వెంకటేష్ నాయకులు ప్రభుదాస్ నరసింహ సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సీఐటీయూసీ మండల నాయకులు ఎన్నికల నిర్వహణలో సహకరించిన ప్రజాసంఘాల నాయకులు శంకర్ రావు కృష్ణయ్య బాల వెంకటేశ్వరావుకి సిఐటియు యూనియన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

బిజినెస్

భారత ఎగుమతులు బలహీనం

- దిగుమతుల్లో 7.5 శాతం వృద్ధి
- పెరిగిన వాణిజ్య లోటు



న్యూఢిల్లీ : ప్రపంచ మార్కెట్‌లో భారత ఉత్పత్తులకు డిమాండ్ తగ్గింది. ప్రస్తుత ఏడాది జులైలో దేశీయ సరుకుల ఎగుమతులు 1.4 శాతం తగ్గి 33.98 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇదే సమయంలో దిగుమతులు 7.5 శాతం పెరిగి 57.48 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఎగుమతులు తగ్గి.. దిగుమతులు పెరగడంతో భారత వాణిజ్య లోటు 23.5 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇంతక్రితం జూన్ మాసంలో ఈ లోటు 20.98 బిలియన్లుగా నమోదయ్యింది. గతేడాది ఇదే జులై మాసంలో భారత ఎగుమతులు, దిగుమతులు వరుసగా 34.39 బిలియన్లు, 53.49 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. 2024 జులైలో భారత వాణిజ్య లోటు 21.35 బిలియన్లుగా ఉండొచ్చని ఆర్థిక నిపుణులు వేసిన అంచనాల కంటే ఎక్కువగా చోటు చేసుకోవడం గమనార్హం.

"ప్రపంచవ్యాప్తంగా పలు సవాళ్లు నెలకొన్నప్పటికీ భారత ఎగుమతులు కొనసాగుతున్నాయి. ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో మంచి పెరుగుదల ప్రతిబింబిస్తుంది. ముడి చమురు ధరల వల్ల ఎగుమతుల్లో నెలవారీ హెచ్చు తగ్గులు ఎక్కువగా ప్రభావితమవుతాయి" అని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ అన్నారు. గడిచిన జులైలో సేవల రంగం ఎక్స్‌పోర్ట్స్ 28.43 బిలియన్లుగా, దిగుమతులు 14.55 బిలియన్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం జూన్‌లో ఈ ఎగుమతులు 28.82 బిలియన్లుగా, దిగుమతులు 15.02 బిలియన్లుగా చోటుచేసుకున్నాయి. అంతర్జాతీయంగా అనేక సవాళు నెలకొన్నప్పటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 800 బిలియన్ డాలర్ల ఎగమతులను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ఇటీవల పేర్కొన్నారు.

అదరగొట్టిన హిందుస్తాన్ ఏరోనాటిక్స్

- రూ.1,437 కోట్ల నికర లాభాలు



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని ఏరోక్రాఫ్ట్ తయారీ సంస్థ హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 77 శాతం వృద్ధితో రూ.1,437 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.814 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.3,915 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ1లో 11 శాతం పెరిగి రూ.4,348 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం 18 శాతం ఎగిసి రూ.5,083 కోట్లుగా నమోదయ్యింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.4,325 కోట్ల ఆదాయం ప్రకటించింది.

కాఫీ డేకు కోర్టులో ఉపశమనం

చెన్నయ్ : కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్‌కు చెన్నయ్ నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యూనల్ (ఎన్‌సీఎల్‌టీ) ఉపశమనం కల్పించింది. దివాలా ప్రక్రియకు సంబంధించి ఎన్‌సీఎల్‌టీ ఇటీవల ఇచ్చిన ఆదేశాలపై బుధవారం స్టే విధించింది. రూ.228.45 కోట్ల ఎగవేత ఆరోపణలపై దివాలా ప్రక్రియ చేపట్టాలంటూ ఐడీబీఐ ట్రస్టీషిప్ సర్వీసెస్ దాఖలు చేసిన విజ్ఞప్తిని ఆగస్టు 8న ఎన్‌సీఎల్‌టీ బెంగళూరు బెంచ్ ఆమోదించిన విషయం తెలిసిందే. దీనిపై కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ మాళవిక హెగ్డే దాఖలు చేసిన పిటిషన్‌పై చెన్నయ్ బెంచ్ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి విచారణ జరిగే వరకు ఈ స్టే అమల్లో ఉంటుందని తెలిపింది.

ఓలా ఎలక్ట్రిక్‌కు రూ.346 కోట్ల నష్టాలు

బెంగళూరు : ప్రముఖ ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ నికర నష్టాలు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 346 కోట్ల నష్టాలు చవిచూసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.288 కోట్ల నష్టాలు నమోదు చేసింది. గడిచిన క్యూ1లో కంపెనీ రెవెన్యూ 32.26 శాతం పెరిగి రూ.1,644 కోట్లుగా చోటు చేసుకుంది.

ఎంజి విండ్సర్ నుంచి ఏరో-లౌంజ్ సీట్స్ ఫీచర్ ఓవర్ యుటిలిటి వెహికిల్ విడుదల

నవతెలంగాణ - హైదరాబాద్

ఎంతగానో అంచనా వేయబడిన క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ - ఎంజి విండ్సర్ తమ విభాగంలోనే తొలిసారి ఏరో-లౌంజ్ సీట్స్ తో విలాసం మరియు సౌకర్యాలతో నిరంతరంగా కలిసిపోయింది. ఎంజి విండ్సర్ యొక్క ప్రత్యేకమైన ఫీచర్లలో ఒకటి దాని 135ీ వాలుతో, ఏరో-లౌంజ్ సీట్స్ సాటిలేని విలాసం మరియు విశ్రాంతిలను అందించడానికి రూపొందించబడ్డాయి. నైపుణ్యవంతంగా రూపొందించబడిన రిక్లైన్ కోణం దూర ప్రయాణాల్లో అయినా లేదా సిటీలో డ్రైవ్ కోసం అయినా ప్రయాణికులు స్టైల్ గా విశ్రాంతి చెందడాన్ని నిర్ధారిస్తుంది. విండ్సర్ కాజల్ యొక్క వైభవంతో తెలివైన సీయూవీలో ప్రేరేపించబడిన, విశాలమైన కేబిన్ అందం, అనుకూలతల ప్రాధాన్యతలతో రూపొందించబడి ప్రశాంతత మరియు సమృద్ధిల భావనను పెంచాయి.

అమెజాన్ రక్షా బంధను స్టోర్ నుంచి తోబుట్టువులకు బహుమతులు

నవతెలంగాణ - హైదరాబాద్

ఈ రక్షా బంధన్‌కు, అమెజాన్.ఇన్, కాడ్బరీచే సశక్తమైన తమ ప్రత్యేకమైన రక్షా బంధన్ స్టోర్ తో, ఆగస్ట్ 20 వరకు లైవ్ చేసేందుకు, తోబుట్టువుల పండుగ సంబరాలను మరింత ప్రత్యేకంగా తయారు చేయటానికి సిద్ధంగా ఉన్నది. ఫ్యాషన్ గా ఉండేవారు కావచ్చు, అభిమానులు లేదా భక్తి కలిగినవారు కావచ్చు, రకరకాలుగా ఉండే తమ తోబుట్టువులకు ఇచ్చేందుకు, ఆలోచించి రూపొందించిన బహుమతుల గనుల నుండి కస్టమర్లు వెదకి, లింఢ్, ఇన్నావామాక్స్, టైటన్, గీవా, నాయిస్, కిమిరికా, ఇంకా రకరకాల ప్రీమియం బ్రాండ్ల పై ఉత్కంఠభరితమైన డీల్సును పొందవచ్చు. అమెజాన్.ఇన్ వారి ప్రత్యేకంగా రూపొందించిన సెలక్షన్లలో పర్సనలైజ్ చేసిన హ్యాంపర్లు మరియు కాంబో సెట్లు, డిజైనర్ రాఖీలు, అగ్రశ్రేణి గ్రూమింగ్ ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, స్మార్ట్‌ఫోన్లు, దుస్తులు, చర్మ సంరక్షణ ఉత్పత్తులు, భోజన సంబంధిత గ్రోసరీలు, ఇంకా మరెన్నో లభిస్తాయి.

కెనరా విద్యా జ్యోతి స్కాలర్‌షిప్‌లు పంపిణీ



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్ బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కెనరా విద్యా జ్యోతి స్కాలర్‌షిప్ కార్యక్రమాన్ని చేపట్టింది. హైదరాబాద్‌లోని కెనరా బ్యాంక్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కాస్ట్స్ నేషనల్ కమిషన్ డైరెక్టర్ జి సునీల్ కుమార్ బాబు, తెలంగాణ ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, కెనరా బ్యాంక్ సర్కిల్ హెడ్ బి చంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ కార్పొరేట్ సామాజిక సేవ (సిఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా తెలంగాణలోని 1236 మంది ఎస్‌సి, ఎస్‌టి మెరిట్ విద్యార్థినీలకు రూ.49.44 లక్షలు స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేయనున్నట్లు ఆ బ్యాంక్ వెల్లడించింది.

నిధుల సమీకరణలో శ్రేస్తాఫిన్‌వెస్ట్ దృష్టి

హైదరాబాద్ : ఫైనాన్సియల్ సొల్యూషన్స్ సంస్థ శ్రేస్తాఫిన్‌వెస్ట్ బోర్డు ఆగస్టు 19న భేటీ కానున్నట్లు ప్రకటించింది. ఆ సమయంలో నిధుల సమీకరణ ప్రతిపాదనలపై చర్చించనున్నట్లు పేర్కొంది. ఈక్విటీ షేర్లు లేదా కన్వర్టేబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ లేదా ఇతర సెక్యూరిటీలను జారీ చేయడం ద్వారా నిధులు పొందే యోచనలో ఉన్నట్లు వెల్లడించింది. ఇందుకోసం మర్చంట్ బ్యాంకర్లు, ఆర్థిక నిపుణులు, లీగల్ అడ్వైజర్లను నియమించుకోవాల్సి వస్తుందని పేర్కొంది. దీనికి పలు రెగ్యూలేటరీ అనుమతులు పొందాల్సి ఉంటుంది.

ఇజ్రాయిల్‌కు మరో విడత అమెరికా ఆయుధాలు !

- 2వేల కోట్ల డాలర్ల విలువైన ఆయుధ సరఫరాకు పచ్చజెండా
- గాజాలో 40వేలు దాటిన మృతులు



గాజా, వాషింగ్టన్ : ప్రపంచ దేశాలు, అంతర్జాతీయ సంస్థలు ఎంత మొత్తుకుంటున్నా పెడచెవిన పెట్టి మూర్ఖంగా, నిరంకుశంగా గాజాపై ఇజ్రాయిల్ దాడులు కొనసాగిస్తుంటే, దానికి మద్దతుగా అమెరికా తన వంతు సాయాన్ని అందిస్తూ దాడులకు ఆజ్యం పోస్తోంది. తాజాగా ఇజ్రాయిల్‌కు 2వేల కోట్ల డాలర్ల విలువ చేసే ఆయుధాల అమ్మకాలకు అమెరికా పచ్చజెండా ఊపింది. హమాస్ చీఫ్ హనియె హత్యకు ప్రతీకారంగా తాము ఇజ్రాయిల్ దాడులు చేసి తీరుతామని ఇప్పటికే ఇరాన్, మరోవైపు హిజ్బుల్లా ప్రకటించిన నేపథ్యంలో ఆ దాడులకు సమాయత్తమయ్యేలా ఆయుధాలను అమెరికా అందచేస్తోంది. గాజాలో, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో అంతర్జాతీయ చట్టాలను ఇజ్రాయిల్ బలగాలు పదే పదే ఉల్లంఘిస్తున్నాయని సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నా అమెరికాకు చీమ కుట్టినట్లు కూడా అనిపించడం లేదు. ఇజ్రాయిల్‌కు వత్తాసు పలుకుతునే వుంది. తాజాగా ఆమోదించి ఆయుధాల అమ్మకాల్లో యుద్ధ విమానాలు, క్షిపణులు వున్నాయని అమెరికా విదేశాంగ శాఖ మంగళవారం ప్రకటించింది.ఇజ్రాయిల్ ఆత్మరక్షణ సామర్ధ్యాన్ని సముపార్జించుకోవడం అమెరికా జాతీయ ప్రయోజనాలకు కీలకమని అందువల్లే ఇజ్రాయిల్‌కు భద్రతకు అమెరికా కట్టుబడి వుందని విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ప్రకటించారు. బోయింగ్ ఎఫ్-15 యుద్ధ విమానాలు, గాల్లో నుండి గాల్లోకి ప్రయోగించగల అడ్వాన్స్‌డ్ మీడియం రేంజ్ క్షిపణులు, 120ఎంఎం ట్యాంక్ మందుగుండు, శక్తివంతమైన మోర్టార్లు, వ్యూహాత్మకమైన వాహనాలు ఇలా పలు రకాలు ఇజ్రాయిల్‌కు అందించే వాటిలో వున్నాయి. 50కి పైగా యుద్ధ విమానాలతో సహా కొన్ని ఆయుధాలను అందచేయడానికి సంవత్సరాలు కూడా పట్టవచ్చని భావిస్తున్నారు. 50వేల మోర్టార్ కాట్రిడ్జ్‌లు, 33వేల ట్యాంక్ షెల్స్‌తో సహా పలు పరికరాలు త్వరలో ఇజ్రాయిల్ చేరనున్నాయి. ప్రస్తుత, భవిష్యత్ శత్రు భయాలను ఎదుర్కొనడానికి ఈ ట్యాంక్ షెల్స్ బాగా ఉపయోగపడతాయని అమెరికా వ్యాఖ్యానించింది.

గాజాలో 56మంది మృతి

గత 24గంటల్లో గాజాలో 36మంది మరణించగా, బుధవారం ఉదయం సెంట్రల్, దక్షిణ గాజాల్లో జరిగిన దాడుల్లో మరో 20మంది మరణించారు. తాజా దాడులతో గాజాలో మృతుల సంఖ్య 40వేలు దాటింది. ఆక్రమిత్ వెస్ట్ బ్యాంక్‌లోని తమున్ పట్టణంపై ఇజ్రాయిల్ భద్రతా బలగాలు బుధవారం ఉదయం జరిపిన డ్రోన్ దాడిలో ఐదుగురు చనిపోయారు. గాజాలో ఇటీవల స్కూలుపై జరిగిన దాడి ఇజ్రాయిల్ ఉద్దేశ్యపూర్వకంగా చేసిందేనని ఐక్యరాజ్య సమితి మానవతా వ్యవహారాల సంస్థ భద్రతా మండలికి తెలియచేసింది. ఇటీవల పాఠశాలలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడాన్ని ఇజ్రాయిల్ ముమ్మరం చేసిందని పేర్కొంది. ఖాన్ యూనిస్‌పై ముమ్మరంగా దాడులు జరుపుతామని తక్షణమే ప్రజలు వెళ్లిపోవాలని ఇజ్రాయిల్ ఆర్మీ మళ్ళీ ఆదేశాలు జారీ చేసింది. ఖాన్‌యూనిస్ పట్టణంపై జరిపిన తాజా దాడిలో ముగ్గురు పిల్లలతో సహా ఐదుగురు మరణించారు.

పట్టణ సంస్థలకు అధికారాలు..వనరులు లేవు

- యూపీలో పరిస్థితులపై కాగ్ నివేదిక



న్యూఢిల్లీ : యూపీలోని పట్టణ స్థానిక సంస్థల(యూఎల్‌బీలు)కు అధికారాలు, వనరులు కరువయ్యాయి. వాటి మొత్తం నిధులలో 68.72 శాతం ప్రభుత్వ గ్రాంట్ల నుంచి, 16.16 శాతం మాత్రమే వాటి స్వంత రాబడి నుంచి సమకూరుతున్నాయి. ఈ విషయాన్ని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) గుర్తించింది. 74వ రాజ్యాంగ సవరణ అమలుపై పనితీరు ఆడిట్ నివేదిక.. చట్టం ప్రకారం మొత్తం 18 విధులను యూఎల్‌బీలకు అప్పగించటంలో యూపీ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నది. దీనిని ఆగస్టు 8న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఏప్రిల్ 2015 నుంచి మార్చి 2020 మధ్య కాలాన్ని కవర్ చేసే ఆడిట్ నివేదిక.. యూఎల్‌బీల సంస్థాగత యంత్రాంగం కేటాయింపు, పనితీరులో లోపాలను గుర్తించింది.

మొత్తం 707 యూఎల్‌బీలలో.. 2017లో కేవలం 652 యూఎల్‌బీలకు మాత్రమే ఎన్నికలు జరిగాయి. దీంతో, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన సంస్థతో యూఎల్‌బీలకు అధికారం ఇవ్వటానికి 74వ రాజ్యాంగ సవరణ చట్టం ఆదేశం ప్రాథమిక స్థాయిలో నెరవేరడం లేదని నివేదిక పేర్కొన్నది. శ్మశాన వాటికల నిర్మాణం, నిర్వహణ, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రణాళికలు ఇంకా యూఎల్‌బీలకు అప్పగించని విధులు అని నివేదిక పేర్కొంది. 2017లో 653 యూఎల్‌బీలకు ఎన్నికలు జరగటానికి ఐదు నెలల పాటు డిలిమిటేషన్, రిజర్వేషన్లలో జాప్యానికి గల కారణాలపై పట్టణాభివృద్ధి శాఖ సమాధానం మౌనంగా ఉందని నివేదిక వివరించింది.

యూఎల్‌బీలు కూడా కనిష్ట ఆదాయాన్ని కలిగి ఉన్నాయని గుర్తించింది. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్లపై ఆధారపడవలసి వచ్చిందని వివరించింది. "2015 నుండి 2020 వరకు రూ. 57,108.47 కోట్ల మొత్తం రాబడిలో.. యూఎల్‌బీల స్వంత ఆదాయం రూ. 9,230.84 కోట్లు. జీఎస్టీ కింద ఉపసంహరించబడిన పన్నుల కారణంగా యూఎల్‌బీలకు ఎటువంటి పరిహారం అందించబడలేదు" అని నివేదిక వివరించింది. మునిసిపాలిటీల అధికారాలు, విధులకు సంబంధించిన రాజ్యాంగంలోని 12వ షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధులు, బాధ్యతలను యూఎల్‌బీలకు అప్పగించాలని కాగ్ సిఫారసు చేసింది. సిబ్బంది నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం యూఎల్‌బీలకు తగిన అధికారాలు ఇవ్వాలని కూడా సూచించింది.

మంజీరా అభయారణ్యానికి

'రాంసర్'గుర్తింపు కోసం ప్రతిపాదనలు



దీవుల్లో ఎన్నో రకాల జీవ వైరుధ్యాల జీవులు

అభయారణ్యాన్ని సందర్శించిన కేంద్ర బృందం

నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా మంజీరా బ్యారేజీ సమీపంలో ఉన్న మంజీరా అభయారణ్యానికి 'రాంసర్' గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపినట్టు స్టేట్ వెట్లాండ్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రశాంతి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'సౌభాగ్యత మిషన్' కార్యక్రమంలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రెండు రోజుల వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు. అందులో భాగంగా ఐఏఎస్ అధికారుల కేంద్ర బృందం సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రశాంతి ఆధ్వర్యంలో బుధవారం మంజీరా అభయారణ్యాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూ.. బయోడైవర్సిటీ కార్యక్రమాల్లో భాగంగా మంజీరా అభయారణ్యాన్ని రాంసర్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపామని తెలిపారు. మంజీరా నుంచి సింగూరు బ్యారేజీ వరకు మంజీరా నదిలో 20 చదరపు కిలో మీటర్ల విస్తీరణముందన్నారు. మంజీరా నదిలో తొమ్మిది దీవులున్నాయని, వీటిల్లో ఎన్నో రకాల జీవ వైరుద్యాల జీవులు నివశిస్తున్నాయని తెలిపారు. 300 రకాల పక్షులు, 160 రకాల ఇతర జీవులు ఈ దీవుల్లో ఉన్నాయని అధికారులు గుర్తించినట్టు చెప్పారు. ఎన్నో అరుదైన జాతుల పక్షులు సైతం మంజీరా అభయారణ్యం వైల్డ్ లైఫ్ శాంక్చురిలో ఉన్నట్టు తెలిపారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. ప్రతేడాది వర్షాకాలం, శీతాకాలం, వేసవికాలంలో ఆయా సీజన్లకు అనుగుణంగా వివిధ రకాల వలస పక్షులు మంజీరా నది మధ్యలో ఉన్న ఈ తొమ్మిది దీవులకు వలస వస్తున్నట్టు తెలిపారు. రాంసర్ గుర్తింపు వల్ల మంజీరా అభయారణ్యానికి ప్రపంచ స్థాయి గుర్తింపు లభిస్తుందన్నారు. ఇందుకోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.

ఈ సందర్భంగా బోటుపై ఐఏఎస్ అధికారుల బృందం మంజీరా అభయారణ్యంలోని తొమ్మిది దీవుల సముదాయంలో విస్తరించి ఉన్న వైల్డ్ లైఫ్ శాంక్చురిని సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను సభ్యులు తిలకించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు కీర్తి మాన వస్తీ, కల్వేరసన్, డాక్టర్ జాన్సె మాత్యు, వికాస్ చంద్రగుప్త, శ్రీకాంత్, డాక్టర్ మనోజ్, చంద్రం సింగ్, రాంబాబు, సంబంధిత బృంద సభ్యులు, సంగారెడ్డి జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీధర్ పాల్గొన్నారు.

'స్మార్ట్' అదానీకే!

- మీటర్ల బిగింపులో గత సర్కారు బాటలోనే టీడిపి కూటమి ప్రభుత్వం
- ఎపిఇపిడిసిఎల్ పరిధిలో రూ.900 కోట్ల కాంట్రాక్టు

విశాఖ : ప్రభుత్వం ఏదైనా సరే అదానీ పట్టు కొనసాగుతోంది. గత జగన్ ప్రభుత్వ హయాంలో రూ.900 కోట్లతో ఎపిఇపిడిసిఎల్ పరిధిలోగల 11 జిల్లాల పరిధిలో సుమారు 10 లక్షల విద్యుత్తు కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లను బిగించాలన్న ఒప్పందాన్ని టిడిపి కూటమి ప్రభుత్వమూ కొనసాగించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలోని ఇపిడిసిఎల్‌లో భాగమైన శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. విశాఖపట్నం కేంద్రంగా గల ఎపిఇపిడిసిఎల్ పరిధిలో విద్యుత్తు శాఖ ఉన్నతాధికారులు అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ పనులు చకచకా సాగేందుకు ఐటి సెంటర్ వింగ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ డేటాతో ముందుకు సాగుతున్నారు. ఈ నెల 9న విశాఖ నగరంలోని పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో తొలి స్మార్ట్ మీటర్‌ను ఏర్పాటు చేశారు. ఇపిడిసిఎల్ పరిధిలోని 11 జిల్లాల్లో సుమారు 80 లక్షలు కనెక్షన్‌లుండగా వీటిలో ప్రభుత్వ కార్యాలయాలను గుర్తించి స్మార్ట్ మీటర్లు అమర్చనున్నారు. వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించి ఇప్పటికే అనకాపల్లి, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల్లో కొన్నిచోట్ల స్మార్ట్ మీటర్లు బిగించినట్టు ఓ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయ పంపుసెట్ల కనెక్షన్లు సుమారు 10 లక్షల వరకూ ఉన్నాయి. 2023 ఆగస్టులో అదానీ ఎనర్జీ కంపెనీతో జరిగిన ఈ ఒప్పందం ప్రకారం 2025 ఆగస్టులోగా 10 లక్షల కనెక్షన్లకూ స్మార్ట్ మీటర్లు బిగించాల్సి ఉండగా పనులు ఇప్పటికే నత్తనడకన సాగుతున్నాయని మరో ఇంజనీరు వెల్లడించారు. నెమ్మదిగా డొమెస్టిక్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు అలవాటు చేస్తారన్న అనుమానాలు ప్రజల్లో నెలకొన్నాయి.

యుజిసి పనుల పురోగతి అంతంతే..

విశాఖలో భూగర్భ విద్యుత్ కేబుల్ (అండర్ గ్రౌండ్ కేబుల్) వర్క్స్ పనుల కాంట్రాక్టును 2022లో గత ప్రభుత్వం సుమారు రూ.1130 కోట్లతో అమలు చేయాలని ప్రణాళిక వేసింది. కేంద్ర ప్రభుత్వం రివేంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్‌డిఎస్ఎస్) కింద విశాఖపట్నంలో ఈ భూగర్భ పనులను తగరపువలస నుంచి ఆగనంపూడి వరకూ చేపట్టాలని ప్లాన్ చేసినా ఇంతవరకూ విశాఖ బీచ్‌రోడ్డు, పెదవాల్తేరులో మినహా అనుకున్నంతగా ఎక్కడా ఈ పనులు ముందుకు సాగలేదు. తెలంగాణకు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఈ కాంట్రాక్టును దక్కించుకోగా గడచిన కొద్ది నెలలుగా కాంట్రాక్టరు పత్తాలేకుండా పోయారని ఎపిఇపిడిసిఎల్ అధికారులు వాపోతున్నారు.

వర్షాకాలం, ఇతర తుపాన్ల వంటి విపత్తుల కాలంలో విద్యుత్తు వ్యవస్థకు నష్టాలు, సరఫరాలో ఇంటరప్షన్స్ వస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది రాకుండా అండర్ గ్రౌండ్ కేబుల్ వర్క్స్‌కు శ్రీకారం చుట్టినా జోన్ - 1 పరిధిలోని బీచ్‌రోడ్డుకే ఈ పనులు పరిమితం అయ్యాయి. మిగతా నగరం అంతా అవుతాయా ? లేదా ? అన్న మీమాంస కొనసాగుతోంది.



తెలంగాణకు 29, ఏపీకి 26 మెడల్స్

- దేశవ్యాప్తంగా 1,037 పతకాలు
- తెలంగాణకు చెందిన చదువు యాదయ్యకు రాష్ట్రపతి శౌర్య పతకం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు, ఫైర్ సర్వీస్, హెూంగార్డ్, సివిల్ డిఫెన్స్ అధికారులకు వివిధ పోలీసు పతకాలను కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. దేశవ్యాప్తంగా 1,037 మందికి గ్యాలంట్రీ/సర్వీసు పతకాలను అందజేయనుంది. ఈ మేరకు అవార్డుల జాబితాను విడుదల చేసింది. 213 మందికి గ్యాలంట్రీ (శౌర్య) మెడల్స్ (జిఎం), ఒకరికి రాష్ట్రపతి శౌర్య పతకం (పిఎంజి), 94 మందికి విశిష్ట సేవ రాష్ట్రపతి మెడల్ (పిఎస్ఎం) మెడల్స్, 729 మందికి మెరిటోరియస్ సర్వీస్ మెడల్ (ఎంఎస్ఎం) ప్రకటించింది.

దేశవ్యాప్తంగా ఒకే రాష్ట్రపతి శౌర్య పతకం (పిఎంజీ) ప్రకటించగా అది, తెలంగాణకు చెందిన చదువు యాదయ్యకు దక్కింది. ఇక గ్యాలంట్రీ (శౌర్య) మెడల్స్ (జిఎం)లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు మెడల్స్, తెలంగాణకు ఏడు మెడల్స్ దక్కాయి. పిఎస్ఎంలో ఏపికి రెండు, తెలంగాణకు మూడు మెడల్స్ దక్కాయి. ఎంఎస్ఎంలో ఏపికి 20, తెలంగాణకు 18 మెడల్స్ వచ్చాయి. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని కేంద్ర హెూం శాఖ ఏటా రెండు సార్లు ఈ పోలీసు పతకాలను ప్రకటిస్తోంది.

తెలంగాణకు 29 మెడల్స్

రాష్ట్రపతి శౌర్య పతకం(పిఎంజి) తెలంగాణ పోలీసు శాఖకు చెందిన హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్యకు లభించింది.

గ్యాలంట్రీ (శౌర్య) మెడల్స్ (జిఎం) సునీల్ దత్ (ఎస్‌పి), మోరా కుమార్ (డిప్యూటీ అసాల్ట్ కమాండర్ / రిజర్వ్ ఇన్స్పెక్టర్), శనిగరపు సంతోష్ (అసిస్టెంట్ అసాల్ట్ కమాండర్ / రిజర్వ్ సబ్-ఇన్‌స్పెక్టర్), అమిలి సురేష్ (జూనియర్ కమాండో / పోలీస్ కానిస్టేబుల్), వెల్పుల వంశీ (జూనియర్ కమాండో /పోలీస్ కానిస్టేబుల్), కంపాటి ఉపేందర్ (జూనియర్ కమాండో / పోలీస్ కానిస్టేబుల్), పాయం రమేష్ (జూనియర్ కమాండో / పోలీస్ కానిస్టేబుల్)కు దక్కాయి.

విశిష్ట సేవ కోసం రాష్ట్రపతి మెడల్స్ (పిఎస్ఎం) సంజయ్ కుమార్ జైన్ (ఎడిజి), కటకం మురళీధర్ (డిసిపి), ఫైర్ సర్వీస్ విభాగంలో వెంకటేశ్వర్లు కందిమల్ల (డ్రైవర్ ఆపరేటర్)కు దక్కాయి.

మెరిటోరియస్ సర్వీస్ మెడల్ (ఎంఎస్ఎం) అవినాష్ మొహంతి (పోలీస్ కమీషనర్), సయ్యద్ జమీల్ బాషా (కమాండెంట్), పి. కృష్ణమూర్తి (ఎఎస్‌పి), కొమరబత్తిని రాము (ఎస్ఐ), అబ్దుల్ రఫీక్ (ఎస్ఐ), ఇక్రమ్ అలీ ఖాన్ (ఎస్ఐ), శ్రీనివాస మిశ్రా (ఎస్ఐ), కుంచాల బాలకాశయ్య (ఎస్ఐ), లక్ష్మయ్య (ఎఎస్ఐ), గుంటి వెంకటేశ్వర్లు (ఎఎస్ఐ), నూతలపాటి జ్ఞాన సుందరి (ఇన్‌స్పెక్టర్), ఫైర్ సర్వీస్ విభాగంలో మాధవరావు తెలుగు (లీడింగ్ ఫైర్‌మెన్), వాహెదుద్దీన్ మహ్మద్ (లీడింగ్ ఫైర్‌మెన్), హెూంగార్డ్ విభాగంలో లక్ష్మి బందోళ్ల (ఉమెన్ హెూం గార్డ్), మల్లేష్ మేడిపల్లి (హెూం గార్డ్), కవిత ఇంటూరి (ఉమెన్ హెూం గార్డ్), గాలయ్యా నమల (హెూం గార్డ్), సుమలత ఎనుముల (ఉమెన్ హెూం గార్డ్) దక్కాయి.

విద్యార్థినుల పట్ల

బస్ కండక్టర్ అసభ్య పదజాలం

నవతెలంగాణ-షాద్‌నగర్

చదువుల కోసం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న విద్యార్థినుల పట్ల కండక్టర్ పరుషంగా ప్రవర్తిస్తున్న తీరును నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ బస్ డిపో ఎదుట విద్యార్థినులు వారి తల్లిదండ్రులతో కలిసి ధర్నా చేపట్టారు. షాద్‌నగర్ నుంచి కేశంపేట మండలంలోని సంగెం గ్రామానికి ప్రతిరోజూ ఉదయం సాయంత్రం వేళల్లో ఆర్టీసీ బస్సు నడుస్తుంది. ఇదే బస్సులో ఆయా గ్రామాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు చదువుల కోసం షాద్‌నగర్‌కు వస్తుంటారు. ఈ బస్‌కండక్టర్ రాములు తమ పట్ల పరుషంగా మాట్లాడుతూ బూతులు తిడుతున్నాడని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ అప్ డేట్ లేకపోయినా, బ్యాగ్‌లో నుంచి ఆధార్ బయటకు తీయడంలో ఆలస్యమైనా బండబూతులు తిట్టి మధ్యలోనే బస్ ఆపి దింపేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బుధవారం సంగెం గ్రామానికి వచ్చిన బస్‌లోనే షాద్‌నగర్ బస్ డిపో వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. విద్యార్థినుల పట్ల అసభ్య పదజాలాన్ని ఉపయోగించి ఇబ్బందులకు గురిచేసిన బస్ కండక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు.

భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ [CUV] - MG విండ్సర్

నవతెలంగాణ - హైదరాబాద్ : జేఎస్డబ్ల్యూ MG మోటార్ ఇండియా తమ రాబోయే వాహనం మరియు భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ [CUV] - MG విండ్సర్ యొక్క కొత్త టీజర్ ను విడుదల చేసింది. వాహనం నీటిని చీల్చుకుంటూ ప్రయాణించగలిగే సామర్థ్యాలను ఇది చూపించింది. ఈ సరికొత్త టీజర్ MG విండ్సర్ ఇంజనీరింగ్ శ్రేష్టత మరియు భారతదేశపు రోడ్ల పరిస్థితులకు అనుకూలత, విభిన్నమైన భూ ప్రాంతాల కోసం ఇంటిలిజెంట్ CUVగా దాని స్థానాన్ని సూచించింది. వర్షాకాలంలో భారతదేశంలో కారు డ్రైవర్లు ఎదుర్కొనే సాధారణ సమస్య వంటి సమస్యాత్మకమైన భూభాగాల్లో టీజర్ MG విండ్సర్ ఆత్మవిశ్వాసంతో ప్రయాణిస్తుంది. ఎంతో సూక్ష్మంగా రూపొందించబడిన డిజైన్ తో, విండ్సర్ సులభంగా నీటి లోతులను నిర్వహిస్తుంది. ఈ సామర్థ్యం వాహనం యొక్క పెరిగిన గ్రౌండ్ క్లియరెన్స్ తో మరియు CUV భంగిమతో సాధ్యమవుతుంది, అత్యంత సవాలుతో కూడిన భూభాగాల్లో కూడా సాఫీ మరియు సురక్షితమైన డ్రైవ్ ను నిర్ధారిస్తుంది.

బాదం యొక్క మంచితనంతో తోబుట్టువుల బంధాన్ని వేడుక జరుపుకోండి

నవతెలంగాణ - హైదరాబాద్ : పండుగ సీజన్ ప్రారంభాన్ని రక్షా బంధన్ సూచిస్తుంది, తమ సోదరుల ఆరోగ్యం మరియు దీర్ఘాయువు కోసం తోబుట్టువులు ప్రార్థిస్తే , తమ సోదరీమణులను ఆదుకుంటామని మరియు వారికి రక్షణ కల్పిస్తామని , వారి ఆరోగ్యం మరియు ఆనందం కాపాడతామని సోదరులు ప్రతిజ్ఞ చేస్తారు. ఈ హృదయపూర్వక నిబద్ధతను గౌరవించడానికి, మీ రోజువారీ ఆహారంలో బాదం వంటి పోషకమైన ఆహారాలను చేర్చడం ద్వారా ఈ రక్షా బంధన్‌ను మరింత అర్థవంతం చేసుకోండి. మీరు మీ కుటుంబం కోసం పండుగ రుచులు మరియు ప్రత్యేక వంటకాలను సిద్ధం చేస్తున్నప్పుడు, బాదం వంటి ఆరోగ్యకరమైన ఎంపికలను చేర్చాలని నిర్ధారించుకోండి. పోషకాల గని బాదం. రక్తంలో చక్కెర స్థాయిలను , తక్కువ LDL మరియు మొత్తం కొలెస్ట్రాల్‌ను నిర్వహించడంలో సహాయపడుతుంది.